# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 12, | సంచిక 312, | పేజీలు -12 | మంగళవారం - 16 - సెప్టెంబర్ - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


## కుండపోత, మరో రెండు రోజులు - ఈ జిల్లాలకు బిగ్ అలర్ట్..!!



తెలుగు రాష్ట్రాల పై వరుణుడి ప్రతాపం కొనసాగు తోంది. పలు ప్రాంతాల్లో కుండపోత వానలు కొన సాగుతున్నాయి. గుం టూరు లో రికార్డు స్థాయిలో వర్ష పాతం నమో దైంది. హైదరా బాద్ నగరం తడిసి ముద్దయింది. ఏడాది అంచ నాలకు మించి వర్షాన్ని ఇచ్చిన నైరుతి రుతు పవనాలు ఆది వారం పశ్చిమ రాజస్థాన్ లోని పలు ప్రాంతాల నుంచి నిష్క్రమించాయి.

## మిస్ ఇండియాగా మెరిసి..

## ఆర్మీ ఆఫీసర్‌గా దేశ సేవకు సిద్ధమైన బ్యూటీ క్వీన్



మాజీ మిస్ ఇంటర్నేషనల్ ఇండియా కాషిశ్ మెత్వానీ

భారత సైన్యంలో లెఫ్టినెంట్‌గా బాధ్యతల స్వీకరణ

గ్లామర్ ప్రపంచాన్ని వీడి దేశ సేవకే ప్రాధాన్యత

సీడీఎస్ పరీక్షలో ఆల్ ఇండియా రెండో ర్యాంకు

కిరీటం గుర్తింపునిస్తే, యూనిఫాం లక్ష్యాన్నిచ్చిందని వెల్లడి

## అమెరికా వార్నింగ్‌లు బేఖాతరు..

## భారత్‌పై రష్యా కీలక వ్యాఖ్యలు



భారత వస్తువులపై అమెరికా భారీ సుంకాలు

రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై ఆగ్రహం

భారత్‌కు అండగా నిలిచిన రష్యా

తమ మైత్రిని ఎవరూ విడదీయలేరన్న మాస్కో

అమెరికా ఒత్తిళ్లను పట్టించుకోని భారత్

## 15 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనం..

### రేవంత్ సర్కార్‌పై బండి సంజయ్ ఫైర్



ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించక పోవడంతో యాజమాన్యాలు కాలేజీలకు సెలవులు

కాంగ్రెస్ నిర్వాకం వల్ల రాష్ట్రంలో 15 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతోంది

తెలంగాణ వ్యాప్తంగా ఇంజినీరింగ్, ఫార్మసీ కాలేజీల యాజమాన్యాలు నేటి నుంచి బంద్‌కు పిలుపునిచ్చాయి.

# రాష్ట్రంలో వీధిదీపాల నిర్వహణకు కొత్త దిశ..

సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ...

- రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు, నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుండి టెండర్లను పిలవా
- అలాగే, వీధిదీపాల కోసం సౌరశక్తి వినియోగం సాధ్యాసాధ్యాలను లోతుగా పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు
- వీధిదీపాల నిర్వహణలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించాలని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.
- రాష్ట్రంలో ఉన్న ప్రతి వీధిదీపం, ప్రతి పోల్‌పై సర్వే చేయాలని సీఎం ఆదేశించారు.
- ఈ చర్యలు రాబోయే రోజుల్లో రాష్ట్రానికి ఒక మోడల్‌గా నిలుస్తాయని సీఎం రేవంత్



మున్సిపల్, పంచాయతీ రాజ్, జీహెచ్ఎంసీ అధికారులతో ఆయన సోమవారం సమీక్షా సమావేశం

: రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు, నిర్వహణలో సమూల మార్పులు తీసుకురావాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు ఐసీసీసీ (ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్)లో మున్సిపల్, పంచాయతీ రాజ్, జీహెచ్ఎంసీ అధికారులతో ఆయన సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.

## మంచిర్యాలలో "వందే భారత్" రైలును ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



- భారతీయ రైల్వే చరిత్రలో "వందే భారత్" చరిత్ర సృష్టిస్తాం
- జై బీజేపీ, జై బండి సంజయ్ నినాదాలతో మంచిర్యాల రైల్వే స్టేషన్ మారుమోగింది.
- తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం ప్రత్యేక దృష్టి సారించింది
- ఒక్క తెలంగాణలోనే మొత్తం 40 రైల్వే ప్రాజెక్టుల నిర్మాణం వివిధ దశల్లో ఉన్నా
- నేడు దేశవ్యాప్తంగా 150 వందే భారత్ రైళ్లు నడుస్తున్నయని గుర్తు చేశారు.

: మంచిర్యాల నుండి "వందే భారత్" హాల్టింగ్ సౌకర్యం అందుబాటులోకి వచ్చిన సందర్భంగా మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా వచ్చారు.

## వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై సుప్రీంకోర్టు మధ్యంతర తీర్పు

రాష్ట్ర స్థాయిలో ముగ్గురి కంటే ఎక్కువ ఉండరాదు.

వక్ఫ్ బోర్డు ఎక్స్-ఆఫీసియో అధికారి ముస్లిం సమాజానికి చెందినవారై ఉండాలి

మొత్తానికి వక్ఫ్ సవరణ చట్టం 2025 మొత్తం చెల్లుబాటు అవుతుంది

చట్టం రాజ్యాంగబద్ధమనే అనుమానాన్ని ఎల్లప్పుడూ ముందు ఉంచుతాం




వక్ఫ్ చట్ట సవరణ 2025 ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చకు దారితీస్తోంది. మతపరమైన ఆస్తుల పరిరక్షణ పేరుతో చేసిన ఈ సవరణలు ఇప్పుడు రాజ్యాంగబద్ధతపైనే సందేహాలు రేపుతున్నాయి.తాజాగా, ఈ చట్టంలోని కొన్ని కీలక సెక్షన్లపై సుప్రీంకోర్టు మిగతా.. 2లో

## నాలాపై ఉన్న 145 ఇళ్లు..

# అడ్డుగా ఉన్న ఇళ్లు తొలగిస్తాం..!

**భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా తక్షణ చర్యలు**

**వరద నీటికి ఇద్దరు కొట్టుకుపోవడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.**

**మాంగర్‌బస్తీ ప్రాంతాన్ని ప్రత్యక్షంగా సందర్శించి, అక్కడి పరిస్థితిని సమీక్షించారు.**

**వచ్చే వారాల్లో స్పష్టమైన చర్యలు అమలులోకి వస్తాయని, ప్రజలు నమ్మకంగా ఉండాలి**



: హైదరాబాద్ ఆదివారం రాత్రి భారీ వర్షాలతో వణికిపోయింది. అకస్మాత్తుగా కురిసిన కుండపోత వాన కారణంగా నగరంలోని అనేక ప్రాంతాలు మునిగిపోయాయి. ఫ్లాష్‌ఫ్లడ్స్ కారణంగా రోడ్లు, కాలనీలు వరద నీటితో నిండిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## యూరియా వాడకంతో క్యాన్సర్ ముప్పు: సీఎం చంద్రబాబు హెచ్చరిక




- యూరియా అతివాడకంతో క్యాన్సర్ వచ్చే అవకాశాలున్నాయన్న సీఎం చంద్రబాబు
- ఏపీలో టాప్-5 వ్యాధుల్లో క్యాన్సర్ ఒకటిగా ఉందని వెల్లడి
- ఇదే పరిస్థితి కొనసాగితే క్యాన్సర్‌లో నంబర్-1 అవుతామని ఆందోళన
- వచ్చే ఏడాది నుంచి అవసరమైన మేరకే యూరియా వినియోగం
- రైతులకు మైక్రో న్యూట్రియంట్స్‌ను సప్లిమెంట్లుగా ఇవ్వాలని సూచన
- యూరియా దుష్ప్రభావాలపై పంజాబ్‌ను కేస్ స్టడీగా తీసుకోవాలన్న సీఎం

# పనితీరు బాగుంటేనే కొనసాగింపు..

# కలెక్టర్లకు సీఎం చంద్రబాబు స్ట్రాంగ్ మెసేజ్

### "ఒక జిల్లా రూపురేఖలను మార్చే ప్రధాన బాధ్యత కలెక్టర్లదే...

- కాగితాలపై కాకుండా క్షేత్రస్థాయిలో వాస్తవాలు గ్రహించాలని కలెక్టర్లకు సీఎం సూచన
- సమర్థంగా పనిచేసే అధికారులకు పూర్తి మద్దతు ఉంటుందని భరోసా
- పనితీరులో విఫలమైతే మాత్రం కఠిన నిర్ణయాలు తప్పవని స్పష్టం చేసిన సీఎం
- డబుల్ ఇంజిన్ సర్కార్‌తో డబుల్ డిజిట్ వృద్ధి సాధించడమే లక్ష్యమన్న చంద్రబాబు
- స్వర్ణాంధ్ర విజన్ 2047 పత్రమే అధికారులకు భగవద్గీత, బైబిల్, ఖురాన్ కావాలి
- సూపర్ సిక్స్ పథకాల విజయవంతం, సంక్షేమం-అభివృద్ధిపై సమీక్ష



"కార్యాలయాల్లో కూర్చుని కాగితాలు చూస్తే అంతా సవ్యంగానే కనిపిస్తుంది. కానీ క్షేత్రస్థాయి వాస్తవాలు వేరుగా ఉంటాయి. అధికారులు మానవతా దృక్పథంతో ఆలోచించి, క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను గ్రహించాలి," అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరాలంటే క్షేత్రస్థాయి అనుభవమే కీలకమని ఆయన నొక్కి చెప్పారు. సచివాలయంలోని మిగతా.. 2లో

## ఈ విజయం బాధ్యత, సేవతో కూడిన ఉపాధ్యాయ వృత్తికి ఆరంభం: మంత్రి నారా లోకేశ్



మెగా డీఎస్సీ-2025 తుది ఎంపిక జాబితా విడుదల

ఎక్స్ ఖాతా ద్వారా ప్రకటించిన మంత్రి నారా లోకేశ్

150 రోజుల రికార్డు సమయంలో నియామక ప్రక్రియ పూర్తి

ఇచ్చిన మాట ప్రకారం ఇకపై ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని హామీ

సీఎం చంద్రబాబు తొలి సంతకంతో నెరవేరిన హామీ

అధికారిక వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్న ఫలితాలు

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

మంగళవారం - 16 - సెప్టెంబర్- 2025

## కుండపోత, మరో రెండు రోజులు - ఈ జిల్లాలకు బిగ్ అలర్ట్..!!

మొదటి పేజి తరువాయి

అటు బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడుతోంది. ఫలితంగా రానున్న నాలుగు రోజులు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. మూడు రోజులు ముందుగానే ఈసారి రుతుపవనాల ఉపసంహరణ ప్రారంభమైంది. మరోవైపు ఆదివారం ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. కాగా, కుండపోత వాన గుంటూరు నగరాన్ని వణికించింది. నగరంలో రెండు గంటల పాటు కుంభవృష్టి వర్షం కురిసింది. భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ప్రధాన రహదారులన్నీ చెరువులను తలపించాయి. అదే విధంగా హైదరాబాద్ తడిసి ముద్దైంది. రెండు రాష్ట్రాల్లోనూ అక్కడక్కడా భారీవర్షాలు ముంచెత్తాయి. గుంటూరు జిల్లా వ్యాప్తంగా 50 నుంచి 80 మిమీ వర్షపాతం నమోదైంది. ఇటు సాయంత్రం హైదరాబాద్‌లోనూ భారీ వర్షం కురిసింది. %+ఎవీజ% పరిధిలో మొత్తం 20 నుంచి 40 మిమీ వర్షపాతం నమోదైంది, ముఖ్యంగా జూబ్లీహిల్స్, మాదాపూర్, రాజేంద్ర నగర్, సికింద్రాబాద్, అమీర్‌పేట్‌లో 30 నుంచి 35 మిమీ వర్షం కురిసింది. నాలుగు రోజులపాటు విస్తారంగా వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. పిడుగులు కూడా పడతాయని.. జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు అధికారులు. ముఖ్యంగా అల్లూరి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో జోరువానతోపాటు పిడుగులు పడతాయని వెల్లడించింది. తెలంగాణ విషయానికొస్తే.. ఇవాళ రాష్ట్రం మొత్తానికి ఎల్లో అలర్ట్ ఇచ్చింది వాతావరణశాఖ. రాష్ట్రం అంతటా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని చెప్పింది. రుతుపవన ద్రోణి, అల్పపీడన ప్రభావంతో జోరువాన కురవడంతోపాటు గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని హెచ్చరించింది. ముఖ్యంగా ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

## మిస్ ఇండియాగా మెరిసి..
## ఆర్మీ ఆఫీసర్‌గా దేశ సేవకు సిద్ధమైన బ్యూటీ క్వీన్

గ్లామర్ ప్రపంచంలోని వెలుగుల నుంచి దేశ రక్షణ కోసం కఠినమైన సైనిక శిక్షణ వరకు.. మహారాష్ట్రకు చెందిన కాషిశ్ మెత్వానీ రెండు విభిన్నమైన కలలను నిజం చేసుకున్నారు. ఒకప్పుడు అందాల పోటీల్లో కిరీటాన్ని గెలుచుకున్న ఆమె, ఇప్పుడు భారత సైన్యంలో లెఫ్టినెంట్‌గా బాధ్యతలు స్వీకరించి ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నారు. సెప్టెంబర్ 6న జరిగిన పాసింగ్-అవుట్ పరేడ్‌తో ఆమె అధికారికంగా సైన్యంలో చేరారు. పూణెకు చెందిన 24 ఏళ్ల కాషిశ్ మెత్వానీ, ఆర్మీ స్కూల్‌లో చదువుకున్నారు. చదువుతో పాటు సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాల్లోనూ ముందుండేవారు. సైనిక దుస్తులపై ఉన్న ప్రేమతో కాలేజీలో నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సీసీ)లో చేరారు. అక్కడ తన ప్రతిభతో అనతికాలంలోనే గుర్తింపు తెచ్చుకుని, న్యూఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ డే క్యాంప్‌లో 'బెస్ట్ క్యాడెట్' అవార్డును గెలుచుకున్నారు. "ఆ రోజు ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా సత్కారం అందుకోవడం నా జీవితంలో మరిచిపోలేనిది. సైన్యంలో చేరాలనే నా లక్ష్యంపై అప్పుడే నాకు పూర్తి స్పష్టత వచ్చింది" అని కాషిశ్ గుర్తుచేసుకున్నారు. అయితే, ఫ్యాషన్ రంగంపై ఉన్న ఆసక్తితో ఆ వైపుగా కూడా అడుగులు వేశారు. 2023లో 'మిస్ ఇంటర్నేషనల్ ఇండియా' కిరీటాన్ని గెలుచుకున్నారు. ఈ విజయంతో ఆమెకు సినిమా, మోడలింగ్ రంగాల నుంచి ఎన్నో అవకాశాలు వచ్చాయి. కానీ, వాటన్నింటినీ సున్నితంగా తిరస్కరించారు. "నా భవిష్యత్తు సైన్యంలోనే ఉందని నాకు తెలుసు. యూనిఫామ్ ధరించి దేశాన్ని రక్షించాలన్నదే నా అంతిమ లక్ష్యం" అని ఆమె స్పష్టం చేశారు. తన లక్ష్యాన్ని చేరుకునేందుకు 2024లో కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ (సీడీఎస్) పరీక్ష రాసి, ఆల్ ఇండియా స్థాయిలో రెండో ర్యాంకు సాధించారు. అనంతరం చెన్నైలోని ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీలో కఠినమైన శిక్షణ పూర్తి చేసుకుని, ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ కార్ప్స్‌లో లెఫ్టినెంట్‌గా నియమితులయ్యారు. "సైనిక శిక్షణ చాలా కఠినంగా ఉన్నప్పటికీ, చిన్నప్పటి నుంచి అలవడిన క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం నన్ను నిలబెట్టాయి. కిరీటం నాకు గుర్తింపునిచ్చింది. కానీ, ఈ యూనిఫాం నా జీవితానికి ఒక లక్ష్యాన్ని ఇచ్చింది. దేశానికి సేవ చేయడమే నేను పొందిన అతిపెద్ద గౌరవం" అని కాషిశ్ మెత్వానీ తన ఆనందాన్ని పంచుకున్నారు.

## అమెరికా వార్నింగ్‌లు బేఖాతరు..
## భారత్‌పై రష్యా కీలక వ్యాఖ్యలు

భారత వస్తువులపై అమెరికా భారీగా సుంకాలు విధిస్తూ ఒత్తిడి పెంచుతున్న కీలక తరుణంలో, రష్యా తన మిత్రదేశమైన భారత్‌కు అండగా నిలిచింది. ఇరు దేశాల మధ్య ఉన్న బంధం అత్యంత దృఢమైనదని, దానిని బలహీనపరిచే ఏ ప్రయత్నమైనా విఫలమవుతుందని మాస్కో స్పష్టం చేసింది. బయటి శక్తుల ఒత్తిళ్లకు, హెచ్చరికలకు భారత్ తలొగ్గకుండా సహకారాన్ని కొనసాగించడంపై రష్యా విదేశాంగ శాఖ ప్రశంసలు కురిపించింది. ఓ రష్యన్ అధికారి 'ఆర్టీ' వార్తా సంస్థతో మాట్లాడుతూ, మాస్కోతో సంబంధాల విషయంలో భారత్ ఎటువంటి సంకోచం లేకుండా నిబద్ధతతో ముందుకు సాగుతోందని కొనియాడారు. ఇరు దేశాల భాగస్వామ్యం స్థిరత్వం, విశ్వాసం పునాదులపై నిర్మితమైందని, స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగుతోందని ఆయన తెలిపారు. భారత ఉత్పత్తులపై అమెరికాలోని డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం 25 శాతం సుంకాలు విధించింది. దీనికి అదనంగా, రష్యా నుంచి ముడి చమురు కొనుగోళ్లకు సంబంధించిన దిగుమతులపై మరో 25 శాతం పన్ను వేసింది. దీంతో అమెరికా మార్కెట్లోకి ప్రవేశించే భారత ఎగుమతులపై మొత్తం 50 శాతం సుంకం పడుతోంది. ఇది ప్రపంచంలోనే అత్యధికం కావడం గమనార్హం. రష్యా నుంచి చమురు కొనడం ద్వారా ఉక్రెయిన్ విషయంలో మాస్కో చర్యలకు భారత్ సహకరిస్తోందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆరోపిస్తున్నారు. అమెరికా చర్యలను భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఇవి అన్యాయమైనవని పేర్కొంది. అమెరికా, యూరప్ దేశాలు కూడా రష్యా నుంచి పెద్ద మొత్తంలో ఇంధనాన్ని కొనుగోలు చేస్తున్నాయని న్యూఢిల్లీ గుర్తు చేసింది. ఈ ఒత్తిళ్లు పెరుగుతున్నప్పటికీ, ప్రధాని నరేంద్ర మోదీ చైనాలోని టియాంజిన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సదస్సుకు హాజరయ్యారు. చైనా, రష్యా నేతలతో కలిసి ఆయన ఈ వేదికపై కనిపించడం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. రక్షణ ఉత్పత్తులు, అంతరిక్ష పరిశోధన, అణు ఇంధనం, సంయుక్త ఆయిల్ ప్రాజెక్టులు వంటి కీలక రంగాల్లో ఇరు దేశాల మధ్య బలమైన సహకారం ఉందని రష్యా నొక్కి చెప్పింది. ఈ బంధం జాతీయ ప్రయోజనాల ఆధారంగా రూపుదిద్దుకుందని, బయటి శక్తుల ఆదేశాలతో కాదని స్పష్టం చేసింది. మరోవైపు, భారత్‌తో వాణిజ్య చర్చల్లో పురోగతిని ఆశిస్తున్నట్లు ట్రంప్ పేర్కొనడం గమనార్హం.

## యూరియా వాడకంతో
## క్యాన్సర్ ముప్పు: సీఎం చంద్రబాబు హెచ్చరిక

వ్యవసాయంలో యూరియాను విచ్చలవిడిగా వాడటం వల్ల ప్రాణాంతక క్యాన్సర్ మహమ్మారి బారిన పడే ప్రమాదం ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే క్యాన్సర్ కేసులు ఆందోళనకర స్థాయిలో ఉన్నాయని, యూరియా వాడకాన్ని నియంత్రించకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు తప్పవని ఆయన హెచ్చరించారు.కలెక్టర్ల సదస్సులో వ్యవసాయ రంగంపై జరిగిన సమీక్షలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం క్యాన్సర్ అత్యంత ప్రమాదకరమైన టాప్-5 వ్యాధుల్లో ఒకటిగా ఉందని ఆయన గుర్తుచేశారు. రైతులు అధిక దిగుబడి వస్తుందనే అపోహతో యూరియాను పరిమితికి మించి వాడుతున్నారని, ఈ ధోరణి ఇలాగే కొనసాగితే క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల సంఖ్యలో రాష్ట్రం దేశంలోనే నంబర్-1 స్థానానికి చేరుకునే ప్రమాదం ఉందని అన్నారు. ఈ ప్రమాదాన్ని నివారించేందుకు యూరియా వాడకంపై రైతుల్లో విస్తృత చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందని అధికారులకు సూచించారు. వచ్చే ఏడాది నుంచి పంటలకు ఎంత అవసరమో అంతే పరిమాణంలో యూరియాను వినియోగించేలా చూడాలన్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా సూక్ష్మ పోషకాలను (మైక్రో న్యూట్రియంట్స్) రైతులకు సప్లిమెంట్ల రూపంలో అందించాలని స్పష్టం చేశారు. యూరియా ఎక్కువగా వాడితే అధిక పంట దిగుబడి వస్తుందనుకోవడం కేవలం అపోహ మాత్రమేనని చంద్రబాబు అన్నారు. యూరియా అతివాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలను అర్థం చేసుకోవడానికి పంజాబ్ రాష్ట్రాన్ని ఒక కేస్ స్టడీగా తీసుకోవాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## 15 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనం..
## రేవంత్ సర్కార్‌పై బండి సంజయ్ ఫైర్



: తెలంగాణ వ్యాప్తంగా కాలేజీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో యాజమాన్యాలు కాలేజీలకు సెలవులు ప్రకటించిన విషయం తెలిసిందే.తాజాగా ఈ అంశంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలన సేమ్.. ఇద్దరి పాలనతో ప్రజలకు, విద్యార్థులకు, రైతులకు, తెలంగాణ ప్రజలకు ఒరిగిందేమీ లేదని అన్నారు. మూసీ సుందరీకరణ, ఫోర్త్ సిటీ, మిస్ వరల్డ్ పోటీలకు వేల కోట్లు ఖర్చు పెట్టిన రాష్ట్ర ప్రభుత్వం.. పేద విద్యార్థుల కోసం కనీసం రూ.8 వేల కోట్లు ఖర్చు చేయలేదా? అని నిలదీశారు. కాంగ్రెస్ నిర్వాకం వల్ల రాష్ట్రంలో 15 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతోందని మండిపడ్డారు. కాగా, ప్రభుత్వం ఫీజు రియంబర్స్‌మెంట్ నగదు చెల్లించకపోవడంతో.. తెలంగాణ వ్యాప్తంగా ఇంజినీరింగ్, ఫార్మసీ కాలేజీల యాజమాన్యాలు నేటి నుంచి బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతోపాటు ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## పనితీరు బాగుంటేనే కొనసాగింపు.. కలెక్టర్లకు సీఎం చంద్రబాబు స్ట్రాంగ్ మెసేజ్

మొదటి పేజి తరువాయి



ఐదో బ్లాకులో సోమవారం ప్రారంభమైన రెండు రోజుల కలెక్టర్ల సదస్సు తొలి రోజు సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్తగా నియమితులైన కలెక్టర్లకు రాష్ట్ర ప్రజలు, మంత్రివర్గం తరఫున శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పాలనలో ప్రధాని, ముఖ్యమంత్రి తర్వాత జిల్లా స్థాయిలో కలెక్టర్లే అత్యంత కీలకమైన వ్యక్తులని చంద్రబాబు అభివర్ణించారు. "ఒక జిల్లా రూపురేఖలను మార్చే ప్రధాన బాధ్యత కలెక్టర్లదే. ప్రభుత్వం రూపొందించిన విధానాలను క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేయాల్సింది మీరే. అందుకే సరైన వ్యక్తి సరైన చోట ఉండాలనే లక్ష్యంతోనే సీఎస్, డీజీపీల నుంచి క్షేత్రస్థాయి అధికారుల వరకు నియామకాలు చేపట్టాం. ఎమ్మెల్యేల ఎంపిక, మంత్రివర్గ కూర్పులో ఎలాంటి నిశిత పరిశీలన చేశామో, అదే తరహాలో సమర్థులైన వారిని కలెక్టర్లుగా నియమించాం. మీరంతా ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా పనిచేయాలి," అని ఆయన ఆకాంక్షించారు.

పనితీరే కొలమానం.. విఫలమైతే చర్యలు తప్పవు

అధికారులకు తన సంపూర్ణ మద్దతు ఎప్పుడూ ఉంటుందని భరోసా ఇస్తూనే, పనితీరు విషయంలో కఠినంగా వ్యవహరిస్తానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. "పనితీరు చక్కగా ఉన్న అధికారులను నేను ఎప్పుడూ మార్చలేదు. గతంలో ఇక్కడ పనిచేసిన అధికారులు రిజర్వ్ బ్యాంక్ వంటి ఉన్నత సంస్థలకు వెళ్లారు. మీకు నా పూర్తి మద్దతు ఉంటుంది. కానీ, నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమైతే మాత్రం కఠిన నిర్ణయాలు తీసుకోవడానికి వెనుకాడను. ప్రభుత్వం అందించే ప్రతి సేవలోనూ ప్రజల సంతృప్తే మనకు కొలమానం కావాలి. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలి," అని ఆయన హెచ్చరించారు. ఈ కలెక్టర్ల సదస్సు రాష్ట్ర పాలనలో ఒక కొత్త ఒరవడిని సృష్టించాలని ఆయన ఆకాంక్షించారు.

'సూపర్ సిక్స్'తో సంక్షేమంలో నూతన అధ్యాయం

ఎన్డీఏ కూటమిపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, అధికారులపై ఉందని చంద్రబాబు గుర్తుచేశారు. "సంపద సృష్టించి, ఆదాయం పెంచి, ఆ ఫలాలను సంక్షేమం ద్వారా ప్రజలకు పంచుతామని చెప్పాం. ఆ మాటను ప్రజలు విశ్వసించే మాకు 94 శాతం స్ట్రైక్ రేట్‌తో అఖండ విజయాన్ని అందించారు. చెప్పినట్టుగానే సూపర్ సిక్స్‌ను విజయవంతంగా అమలు చేస్తున్నాం" అని తెలిపారు. దేశంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమమైన పెన్షన్ల పథకం ద్వారా 64 లక్షల మందికి లబ్ధి చేకూరుస్తున్నామని, 'తల్లికి వందనం'తో ప్రతి విద్యార్థికీ ఆర్థిక చేయూత అందిస్తున్నామని వివరించారు. 'స్త్రీశక్తి' పథకం కింద ఉచిత బస్సు ప్రయాణాన్ని విమర్శించిన వారికి దాని విజయమే సమాధానం చెప్పిందన్నారు. ఈ పథకం వల్ల ఆర్టీసీలో ఆక్యుపెన్సీ 90 శాతానికి పెరిగిందని, ఇందుకు కృషి చేసిన ఆర్టీసీ సిబ్బందిని అభినందించారు. దీపం-2 ద్వారా ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు, అన్నదాత సుఖీభవ కింద తొలి విడతగా రూ.7 వేలు అందించామని, అక్టోబర్ 1న ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు అందజేస్తామని ప్రకటించారు.

డబుల్ ఇంజిన్ సర్కార్‌తో డబుల్ డిజిట్ గ్రోత్

"డబుల్ ఇంజిన్ సర్కార్‌తో డబుల్ డిజిట్ గ్రోత్ సాధించాలన్నదే మా లక్ష్యం," అని చంద్రబాబు స్పష్టం చేశారు. 2047 నాటికి 15 శాతం వృద్ధి రేటు సాధించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ ఏడాది రాష్ట్ర తలసరి ఆదాయాన్ని రూ.3.47 లక్షలకు, 2029 నాటికి జీఎస్‌డీపీని రూ.29 లక్షల కోట్లకు, తలసరి ఆదాయాన్ని రూ.4.67 లక్షలకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా నిలవాలని ఆకాంక్షించారు. కేంద్రం రూపొందించిన 'వికసిత్ భారత్ 2047'కు అనుగుణంగా రాష్ట్రం 'స్వర్ణాంధ్ర విజన్ 2047'ను రూపొందించిందని, ఈ విజన్ డాక్యుమెంటే అధికారులందరికీ భగవద్గీత, బైబిల్, ఖురాన్ కావాలని ఆయన పిలుపునిచ్చారు.

పాలనాపరమైన కీలక ఆదేశాలు

గత ప్రభుత్వ హయాంలో రెవెన్యూ వ్యవస్థను చిన్నాభిన్నం చేశారని, వారసత్వ ఆస్తులను సైతం కబ్జా చేసే దుస్థితి తలెత్తిందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. భూ వివాదాలకు ఆస్కారం లేకుండా, రిజిస్ట్రేషన్ పత్రాలను ట్యాంపర్ చేయకుండా పటిష్ఠమైన వ్యవస్థను రూపొందించాలని ఆదేశించారు. జీఎస్టీ రెండో దశ సంస్కరణల ఫలాలు ప్రజలందరికీ చేరేలా నెల రోజుల పాటు ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. జాతీయ, రాష్ట్ర రహదారులపై గుంతలు లేకుండా చూడాలని, లాజిస్టిక్స్ వ్యయాన్ని తగ్గించాలని, మానవ వనరుల నైపుణ్యం పెంచాలని ఆదేశించారు. స్వచ్ఛాంధ్ర, సర్క్యులర్ ఎకానమీ, కాలుష్యరహిత పర్యావరణం, ఐటీ సేవల అభివృద్ధి వంటి అంశాలపై దృష్టి సారించాలని కోరారు. ఈ సమావేశంలో మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మంచిర్యాలలో "వందే భారత్"
## రైలును ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

మొదటి పేజి తరువాయి

ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు రాష్ట్ర మంత్రి జి.వివేక్, స్థానిక ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్సీ అంజిరెడ్డి పాల్గొని.. జెండా ఊపి వందే భారత్ రైలును ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు తరలివచ్చారు. జై బీజేపీ, జై బండి సంజయ్ నినాదాలతో మంచిర్యాల రైల్వే స్టేషన్ మారుమోగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ బండి సంజయ్ సహకారంతోనే మంచిర్యాలలో వందే భారత్ రైలు హాల్టింగ్ వచ్చిందని చెప్పారు. ప్రస్తుతం మంచిర్యాలలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి లేక ప్రజలు అల్లాడుతున్నారని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ఫుట్ ఓవర్ బ్రిడ్జిని మంజూరు చేయాలని కేంద్ర, రాష్ట్ర మంత్రులను కోరారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ.. భారతీయ రైల్వే చరిత్రలో "వందే భారత్" చరిత్ర సృష్టిస్తోందన్నారు.2019 ఫిబ్రవరిలో మొదటి "వందే భారత్" రైలు ప్రారంభమవ్వగా.. నేడు దేశవ్యాప్తంగా 150 వందే భారత్ రైళ్లు నడుస్తున్నయని గుర్తు చేశారు. ఒక్కో వందే భారత్ రైలు తయారీకి 130 కోట్లు ఖర్చవుతుంది. మన రాష్ట్రంలో 5 వందే భారత్ రైళ్లు (సికింద్రాబాద్ – విశాఖపట్నం (2 రైళ్లు), సికింద్రాబాద్ – తిరుపతి (1 రైలు), కాచిగూడ – యశవంత్‌పూర్ (1 రైలు), సికింద్రాబాద్ – నాగపూర్ (1 రైలు)) నడుస్తున్నాయి. నేడు మన ప్రాంత ప్రజలకు సైతం నేటి నుంచి వందే భారత్ రైలు అందుబాటులోకి రావడం, నా చేతుల మీదుగా జెండా ఊపి ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా బండి సంజయ్ సంతోషం వ్యక్తం చేశారు.తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం ప్రత్యేక దృష్టి సారించింది. 2014 బడ్జెట్‌లో యూపీఏ ప్రభుత్వం తెలంగాణకు కేటాయించిన రైల్వే బడ్జెట్ ఎంతో తెలుసా? 258 కోట్లు మాత్రమే. మరి నేడు ఈ ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే రూ. 5,336 కోట్లు తెలంగాణలో రైల్వేలకు కేంద్రం కేటాయించిందని చెప్పుకొచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో దేశంలోని రైల్వే స్టేషన్ల, రైల్వేల రూపురేఖలే మారిపోయినయని. ఒక్క తెలంగాణలోనే మొత్తం 40 రైల్వే ప్రాజెక్టుల నిర్మాణం వివిధ దశల్లో ఉన్నాయని. సుమారు 4,353.26 కి.మీ. మేరకు పనులు వేగంగా కొనసాగనున్నాయని, వీటి నిర్మాణం కోసం దాదాపు 80 వేల కోట్ల రూపాయలకు పైగా కేంద్రం ఖర్చు చేసేందుకు ప్రణాళికలు రూపొందించిందని అన్నారు. ఇప్పటికే గత పదేళ్లలో కేంద్రం 42 వేల కోట్ల రూపాయలకు పైగా తెలంగాణలోని రైల్వేల అభివృద్ధికి మోదీ ప్రభుత్వం ఖర్చు చేసిందని గుర్తు చేశారు.2014 ముందు వరకు భారతీయ రైల్వేలు, రైల్వే స్టేషన్ అంటే కంపు కొట్టే టాయిలెట్లు, అశుద్ధంతో నిండిపోయిన రైల్వే ట్రాక్‌లు, కనీస సౌకర్యాల్లేక ఇబ్బంది పడుతున్న జనం, ఎప్పుడు ట్రైన్ వస్తుందో తెలియక టెన్షన్ పడుతున్న ప్రయాణీకులే కనిపించే వాళ్ళు. కానీ మోదీ పాలనలో రైల్వే స్టేషన్ ల రూపురేఖలు మారుతున్నాయి. మొన్నా మధ్య చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభానికి పోతే షాక్ అయ్యా. అద్భుతంగా నిర్మించారు. ఎయిర్ పోర్ట్‌లా కన్పిస్తోంది. "అమృత్ భారత్" పథకం కింద రాష్ట్రంలోని 40 రైల్వే రైల్వే స్టేషన్లను దాదాపు రూ. 2,751 కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.ఏ దేశంలోనైనా రైల్వే, రోడ్లు, ఏవియేషన్ వ్యవస్థ బాగుపడితే ఆ దేశంలో ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడుతుంది. ఈ విషయాన్ని గుర్తించిన మోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఈ రంగాలకు ఏటా లక్షలాది కోట్ల రూపాయలను ఖర్చు చేస్తోంది. తెలంగాణలో జాతీయ రహదారుల అభివృద్ధి కోసం గత 11 ఏళ్లలో లక్షన్నర కోట్ల రూపాయలు ఖర్చు చేసినం. అలాగే గత 11 ఏళ్లలో తెలంగాణలో రైల్వే అభివృద్ధి కోసం 30 వేల కోట్లకు పైగా ఖర్చు చేసినాము. ఇవన్నీ చేయడంవల్లే 11వ స్థానం నుండి 4వ స్థానానికి చేరిందంటే అందుకు కారణం మోదీ ప్రభుత్వ దూరదృష్టి, సమర్ధ నాయకత్వంవల్లే రైల్వే శాఖ లాభాల బాటలో నడుస్తుంది.అతి త్వరలో రూ.3.5 కోట్ల వ్యయంతో మంచిర్యాలలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిని మంజూరు చేస్తానని ప్రజలకు బండి సంజయ్ శుభవార్తను అందించారు. మంచిర్యాల స్టేషన్‌కు అమృత్ భారత్ పథకం కింద రూ.26 కోట్లు ఖర్చు చేస్తున్నామని, అతి త్వరలో మంచిర్యాలను ఎయిర్ పోర్టులో మారుస్తామని, మంచిర్యాలతో తనకు మంచి అనుబంధం ఉందని అన్నారు. రాజకీయాలను పక్కనపెట్టి కేంద్ర, రాష్ట్రాలు సమన్వయంతో అభివృద్ధి కోసం మంత్రి వివేక్‌ను కోరుతున్నానని, దయచేసి కేంద్రాన్ని తిట్టడం ఆపాలని కాంగ్రెస్ మంత్రులకు చెప్పాలని.. రాష్ట్రానికి సహకరిస్తున్న ప్రధానమంత్రి మోడీ, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ లకు ధన్యవాదాలు చెప్పాలని ఈ సందర్భంగా బండి సంజయ్ చెప్పుకొచ్చారు.ద

## నాలాపై ఉన్న 145 ఇళ్లు..
## అడ్డుగా ఉన్న ఇళ్లు తొలగిస్తాం..!

మొదటి పేజి తరువాయి

ఈ క్రమంలో ఆసిఫ్‌నగర్‌లోని మాంగర్‌బస్తీ ప్రాంతం అతలాకుతలమైంది. వరద నీటికి ఇద్దరు కొట్టుకుపోవడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఆ ఘటనతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లా కలెక్టర్ హరిచందన, హైడ్రా కమిషనర్ రంగనాథ్ తక్షణమే రంగంలోకి దిగారు. మాంగర్‌బస్తీ ప్రాంతాన్ని ప్రత్యక్షంగా సందర్శించి, అక్కడి పరిస్థితిని సమీక్షించారు. ప్రజలకు జరిగిన ఇబ్బందులను తెలుసుకొని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. దీనికి సంబంధించి స్పష్టమైన యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేస్తున్నట్టు వెల్లడించారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మాంగర్‌బస్తీ మాత్రమే కాదు, హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల్లో నాలాలు కబ్జాకు గురయ్యాయని ఆయన పేర్కొన్నారు. అలాంటి కబ్జాలు ఉండటం వల్లే ఫ్లాష్‌ఫ్లడ్స్ రూపంలో విపత్తులు సంభవిస్తున్నాయని గుర్తుచేశారు. మాంగర్‌బస్తీ ఘటన మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడమే హైడ్రా ప్రధాన లక్ష్యమని అన్నారు. హైదరాబాద్‌లో హైడ్రా వ్యవస్థ ప్రాధాన్యత ప్రజలకు ఇప్పుడు బాగా అర్థమవుతోందని రంగనాథ్ వివరించారు. అంతేకాదు, ఈ మోడల్‌ను చూసి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా హైడ్రా తరహా వ్యవస్థ అవసరమన్న డిమాండ్ వస్తోందని తెలిపారు. మాంగర్‌బస్తీ పరిస్థితిపై జిల్లా కలెక్టర్ హరిచందన మాట్లాడుతూ, ఆ ప్రాంతంలో 145 ఇళ్లు నాలాపైనే నిర్మించబడ్డాయని తెలిపారు. స్థానికులు ముందుకొస్తే, వారికి ప్రభుత్వ పథకంలో అందించే ఇందిరమ్మ ఇళ్లకు తరలిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా త్వరితగతిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ కూడా దీనిపై స్పందిస్తూ, మాంగర్‌బస్తీ సమస్యకు వారంరోజుల్లో పరిష్కారం చూపుతామని చెప్పారు. నాలాకు అడ్డుగా ఉన్న నాలుగైదు ఇళ్లను తొలగిస్తామని స్పష్టం చేశారు. అయితే, అన్ని ఇళ్లను తొలగిస్తారని భయపడాల్సిన అవసరం లేదని, ప్రజల ఇళ్లను కూల్చేయాలన్న ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదని ఆయన స్పష్టం చేశారు. మాంగర్‌బస్తీ ఘటనతో ప్రభుత్వ యంత్రాంగం కదిలిపోయింది. నాలాల కబ్జాలు, అనధికార నిర్మాణాలు, వర్షాకాలంలో పునరావృతమయ్యే వరద సమస్యలపై సమగ్ర చర్యలు తీసుకోవాలని అధికారులు తేల్చుకున్నారు. వచ్చే వారాల్లో స్పష్టమైన చర్యలు అమలులోకి వస్తాయని, ప్రజలు నమ్మకంగా ఉండాలని సూచించారు.

## వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై
## సుప్రీంకోర్టు మధ్యంతర తీర్పు

మొదటి పేజి తరువాయి

మధ్యంతరంగా స్టే విధించింది. పలు రాష్ట్రాల నుంచి దాఖలైన పిటిషన్లలో, సవరణలు మౌలిక హక్కులకు విరుద్ధమని, ప్రజాస్వామ్యానికి భంగం కలిగిస్తున్నాయని ఆరోపణలు వచ్చాయి.

వివాదాస్పద సెక్షన్లపై..

సుప్రీంకోర్టు వక్ఫ్ సవరణ చట్టం 2025లోని కొన్ని నిబంధనల అమలును తాత్కాలికంగా నిలిపివేసింది. చట్టం మొత్తం చెల్లుబాటు అవుతుందని, కానీ కొన్ని వివాదాస్పద సెక్షన్లపై స్టే విధించినట్లు సీజేఐ బీఆర్ గవాయ్ తెలిపారు.

నిలిపివేయబడిన నిబంధనలు:

సెక్షన్ 3: ఆస్తిని వక్ఫ్‌కు దానం చేయాలంటే కనీసం 5 సంవత్సరాలు ఇస్లాం ఆచరించి ఉండాలన్న నిబంధన నిలిపివేయబడింది. ఎందుకంటే, దీన్ని అమలు చేయడానికి సరైన నియమాలు లేకపోతే అధికార దుర్వినియోగం జరిగే అవకాశం ఉంది.సెక్షన్ 2 : నియమిత అధికారి నివేదిక ఇచ్చే వరకు ఆస్తిని వక్ఫ్ ఆస్తిగా పరిగణించరాదన్న నిబంధన నిలిపివేయబడింది. ఎందుకంటే, ఆస్తి హక్కులపై కార్యనిర్వాహక అధికారి తీర్పు ఇవ్వలేరు. సెక్షన్ (3): రెవెన్యూ రికార్డుల్లో మార్పులు చేసే అధికారం కలెక్టర్‌కు ఇవ్వడం అధికార విభజనకు వ్యతిరేకం. అధికారుల తుది నివేదిక వచ్చే వరకు ఆస్తి హక్కులు ప్రభావితం కావు.

ఇతర ముఖ్య నిబంధనలు:

వక్ఫ్ బోర్డులో నలుగురి కంటే ఎక్కువ మంది ముస్లిం కాని సభ్యులు ఉండకూడదు. రాష్ట్ర స్థాయిలో ముగ్గురి కంటే ఎక్కువ ఉండరాదు.వక్ఫ్ బోర్డు ఎక్స్-ఆఫీసియో అధికారి ముస్లిం సమాజానికి చెందినవారై ఉండాలి.వక్ఫ్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ముస్లిం సమాజానికి చెందినవారై ఉండాలని సుప్రీంకోర్టు సూచించింది. ముస్లిం కాని వ్యక్తిని %జజుూ%గా నియమించే సవరణను మాత్రం నిలిపివేయలేదు.తుది తీర్పు వచ్చే వరకు వక్ఫ్ ఆస్తుల హక్కులు, స్వాధీనం ప్రభావితం కావు.

సుప్రీంకోర్టు వ్యాఖ్యలు:

1923 నుంచి వక్ఫ్ చట్టాల చరిత్రను పరిశీలించామని, మొత్తం చట్టాన్ని నిలిపివేయడానికి తగిన ఆధారాలు లేవని సీజేఐ బిఆర్ గవాయ్ తెలిపారు. చట్టం రాజ్యాంగబద్ధమనే అనుమానాన్ని ఎల్లప్పుడూ ముందు ఉంచుతామని, అత్యంత అరుదైన సందర్భాల్లోనే అమలును నిలిపివేస్తామని వెల్లడించారు.మొత్తానికి వక్ఫ్ సవరణ చట్టం 2025 మొత్తం చెల్లుబాటు అవుతుంది. కానీ సెక్షన్ 3(%తీ), 2(ఛ), 3జ% వంటి వివాదాస్పద నిబంధనలు రాష్ట్ర ప్రభుత్వాలు తగిన నియమాలు రూపొందించే వరకు అమలులో ఉండవు.

## రాష్ట్రంలో వీధిదీపాల నిర్వహణకు కొత్త దిశ..

మొదటి పేజి తరువాయి

ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేమ నరేందర్‌రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి, కోర్ అర్బన్ ఏరియా మున్సిపల్ సెక్రటరీ ఇలంబర్తి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌తో పాటు అనేక ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు, నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుండి టెండర్లను పిలవాలని సూచించారు. దీనివల్ల పారదర్శకత పెరిగి, సేవల నాణ్యత మెరుగుపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే, వీధిదీపాల కోసం సౌరశక్తి వినియోగం సాధ్యాసాధ్యాలను లోతుగా పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వీధిదీపాల పనితీరును నిర్ధారించడానికి ఐఐటీ వంటి ప్రతిష్టాత్మక సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని సీఎం ఆదేశించారు. అంతేకాకుండా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని వీధిదీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేసి, కేంద్రంగా పర్యవేక్షించే విధానాన్ని రూపొందించాలని సూచించారు. దీని ద్వారా ప్రతి దీపం స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. వీధిదీపాల నిర్వహణలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించాలని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. కృత్రిమ మేధస్సు ద్వారా ఎప్పటికప్పుడు విశ్లేషణ జరిపి, సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కారాలు తీసుకోవాలని సూచించారు. సీఎం రేవంత్ ప్రకారం, గ్రామీణ ప్రాంతాల్లో వీధిదీపాల నిర్వహణను పూర్తిగా గ్రామపంచాయతీలకే అప్పగించాలని నిర్ణయించారు. సర్పంచ్‌లకు దీపాల ఏర్పాటు, నిర్వహణపై పూర్తి అధికారం ఇవ్వబడుతుంది. అయితే, ఈ పనులపై ఎంపీడీవో స్థాయిలో పర్యవేక్షణ ఉండాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి వీధిదీపం, ప్రతి పోల్‌పై సర్వే చేయాలని సీఎం ఆదేశించారు. దీని ద్వారా సమస్యలు, లోపాలు, అదనపు అవసరాలను గుర్తించి త్వరితగతిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. వీధిదీపాల వ్యవస్థను ఆధునీకరించడానికి తీసుకుంటున్న ఈ చర్యలు రాబోయే రోజుల్లో రాష్ట్రానికి ఒక మోడల్‌గా నిలుస్తాయని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. పారదర్శక విధానాలు, సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ, గ్రామీణ స్థాయి అధికారానికి బాధ్యత కల్పించడం ద్వారా వీధిదీపాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించగలమన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

## ఈ విజయం బాధ్యత, సేవతో కూడిన
## ఉపాధ్యాయ వృత్తికి ఆరంభం: మంత్రి నారా లోకేశ్

ఆంధ్రప్రదేశ్‌లోని ఉపాధ్యాయ అభ్యర్థుల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడింది. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మెగా డీఎస్సీ-2025 తుది ఎంపిక జాబితాను విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విడుదల చేశారు. ఈ విషయాన్ని ఆయన తన అధికారిక 'ఎక్స్' ఖాతా ద్వారా వెల్లడించారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, రికార్డు స్థాయిలో కేవలం 150 రోజుల్లోనే ఈ నియామక ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేశామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించిన వెంటనే మెగా డీఎస్సీ ఫైల్‌పైనే తొలి సంతకం చేసిన విషయాన్ని మంత్రి లోకేశ్ ఈ సందర్భంగా గుర్తుచేశారు.

ఆ హామీని నిలబెట్టుకుంటూ, పారదర్శకంగా నియామక ప్రక్రియను ముగించినట్లు పేర్కొన్నారు. తుది జాబితా సోమవారం ఉదయం 9:30 గంటల నుంచి అధికారిక వెబ్ సైట్ www.apdsc.apcfss.in లో అభ్యర్థులకు అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. ఎంపికైన అభ్యర్థులకు మంత్రి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. "ఈ విజయం బాధ్యత, సేవతో కూడిన ఉపాధ్యాయ వృత్తికి ఆరంభం. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతూ, విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలి" అని ఆయన పిలుపునిచ్చారు. కొత్తగా విధుల్లో చేరనున్న ఉపాధ్యాయులకు మార్గనిర్దేశం చేయాలని సీనియర్ ఉపాధ్యాయులను కోరారు. ఈసారి అవకాశం దక్కించుకోలేని అభ్యర్థులు నిరుత్సాహపడొద్దని లోకేశ్ భరోసా ఇచ్చారు. "ఇచ్చిన హామీ ప్రకారం, ఇకపై ప్రతీ ఏటా డీఎస్సీ నిర్వహించడం జరుగుతుంది.

పట్టుదలతో సాధన కొనసాగించండి, అవకాశం తప్పకుండా వస్తుంది" అని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ మాట నిలబెట్టుకుంటూ ఇంత త్వరగా నియామక ప్రక్రియ పూర్తి చేయడంపై నిరుద్యోగ యువత హర్షం వ్యక్తం చేస్తోంది.

# ప్రజావాణిలో ఫిర్యాదుల వెల్లువ




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): చందానగర్ సర్కిల్-21 పరిధిలో ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 17 ఫిర్యాదులు వచ్చినాయి. విభాగాల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి. టౌన్ ప్లానింగ్ విభాగం - 15 ఇంజనీరింగ్ విభాగం-1యూబీడీ విభాగం - 1 రెవెన్యూ, హెల్త్, శానిటేషన్, యూసీడీ, ఎలక్ట్రికల్ విభాగాలకు ఫిర్యాదులు లేవు. ఈ కార్యక్రమానికి హాజరైన అధికారులు ఫిర్యాదులను శ్రద్ధగా స్వీకరించి, సంబంధిత విభాగాలకు వెంటనే పంపించి త్వరిత పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారు.

## పొంగులేటి అభిమాని లక్ష్మారెడ్డి మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన తుంబూరు దయాకర్ రెడ్డి.....



ఖమ్మంలోకల్ గైడ్ :తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభిమాని, మధిర మండలం మర్లపాడు గ్రామానికి చెందిన వేమిరెడ్డి లక్ష్మారెడ్డి అనారోగ్యంతో అకాల మరణం పొందగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి ఆదేశానుసారం వారి మృతదేహానికి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి నివాళులర్పించారు. వారి మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసి మృతికి గల వివరాలు అడిగి తెలుసుకుని కుటుంబాన్ని ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. దయాకర్ రెడ్డి వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, ప్యాక్స్ చైర్మన్ కటికల సీతారామరెడ్డి, యన్నం కోటేశ్వరరావు, సభ్యులు అమరవాది సత్యనారాయణ రెడ్డి, వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, కపిలవాయి సత్యనారాయణ రాజు, నాగిరెడ్డి తదితరులు ఉన్నారు....

## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు

### -టీయుఎఫ్ఐడీసీ చైర్మన్

### చల్లా నర్సింహా రెడ్డి ఘనంగా జన్మదిన వేడుకలు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టీయుఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి జన్మదినాన్ని పురస్కరించు కొని శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని 124 ఆల్విన్ కాలనీ, హైదర్‌నగర్, మియాపూర్, హాఫీజ్‌పేట్, కొండాపూర్, శేరిలింగంపల్లి డివిజన్ లలో టీపీసీసీ లేబర్ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్, స్టాండింగ్ కమిటీ సభ్యుడు, మాధాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, పార్టీ నాయకులతో కలిసి జన్మదిన కేక్‌లు కట్ చేసి వేడుకలను మరింత ప్రత్యేకంగా మార్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, టీపీసీసీ లేబర్ సెల్ ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొని చల్లా నర్సింహా రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆనంతరం, మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని చంద్ర గార్డెన్‌లో నిర్వహించిన వేడుకలలో వి.జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ వేడుకలలో ఏఐసీసీ సభ్యులు మధుయాష్కి గౌడ్, స్పోర్ట్స్ చైర్మన్, రంగారెడ్డి జిల్లా ఇంఛార్జ్ శివసేన రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, డీసీసీ నాయకులు తదితరులు పాల్గొని జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

## శేరిలింగంపల్లి రజక సంఘం సమావేశం..బిసి పార్టీకి మద్దతు

### -సెప్టెంబర్ 17 బిసి పార్టీ ఆవిర్భావ సభకు ఆహ్వానం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని శ్రీరాంనగర్ లో రజక సంఘం ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రాజకీయ జేఏసీ శేరిలింగంపల్లి అధ్యక్షులు బండారి



రమేష్ యాదవ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు ఉద్దేశించి రమేష్ యాదవ్ మాట్లాడుతూ..సెప్టెంబర్ 17న రాష్ట్రవ్యాప్తంగా ప్రకటించనున్న బిసి యునైటెడ్ ఫ్రంట్ పార్టీ ఆవిర్భావ సభలో సమూహంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బిసి సమాజాల ఐక్యత, రాజకీయ ప్రాధాన్యత పెంచుకోవడం, హక్కుల సాధనలో ఈ పార్టీ కీలక పాత్ర పోషిస్తుందని వారు నమ్మకం వ్యక్తం చేశారు. రజక సంఘం తరపున పానుగంటి సందీప్, చాగంటి శ్రీనివాస్ రాజ్, రాము, కే.రాజేందర్ ప్రత్యేకంగా హాజరై, సమాజ ఐక్యతపై మాట్లాడారు. బిసి వర్గాలు ఏకం అయితేనే మన గొంతు వినిపించగలుగుతాం, రాబోయే రోజులలో బిసి యునైటెడ్ ఫ్రంట్ పార్టీ రాజకీయ మార్పులకు మార్గదర్శకంగా నిలుస్తుంది అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా బీసీ వర్గాల ఐక్యతకు నూతన దిశ లభిస్తుందని స్థానిక నాయకులు అభిప్రాయ పడ్డారు రాబోయే రోజులలో శేరిలింగంపల్లి ప్రాంతంలో మరిన్ని బీసీ సంఘాలు కూడా బీసీ యునైటెడ్ ఫ్రంట్ తో కలసే అవకాశం ఉందని చర్చలో పాల్గొన్న వక్తలు అభిప్రాయపడ్డారు. ఈసమావేశంలో అధ్యక్షులు బండారి రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కృష్ణ, ఉపాధ్యక్షుడు నర్సింగ్ ముదిరాజ్, మహిళా కన్వీనర్ లలితారాణి, డివిజన్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, రాజు, శ్రీనివాస్, నాగమణి, విజయ, పద్మ, మంగ, స్వరూప, లత, మౌనిక, లలిత, సుజాత, దుర్గా, మౌనిక, తదితరులు బిసి ప్రజలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ అవసరమైన బాధితి కుటుంబాలకు మద్దతు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వైద్య అత్యవసర పరిస్థితులు, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సిఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. మొత్తం రూ. 9.54 లక్షల విలువైన ఈ చెక్కులను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎ. రేవంత్ రెడ్డి, ఇంచార్జి మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు ప్రజల ఆరోగ్యంపై సంపూర్ణ నిబద్ధతతో పనిచేస్తున్నారు. ప్రభుత్వం ప్రజల పట్ల బాధ్యతతో వ్యవహరిస్తూ, సంక్షోభ సమయాలలో అండగా నిలిచే విధంగా కృషి చేస్తోంది అని అన్నారు.అలాగే ఆయన పేర్కొంటూ సమాజానికి సేవ చేయడం మా బాధ్యత. కష్టాలలో ఉన్న కుటుంబాలకు తక్షణ సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటాం. సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య అత్యవసర పరిస్థితులు ఎదుర్కొంటున్న వారికి ఆర్థిక సహాయం అందించడం, వారికి సమయానుకూలంగా మద్దతు ఇవ్వడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని అన్నారు.

# విద్యాసంస్థలు అంటే కేవలం ఇటుకలు, నిర్మాణాలు కాదని, దార్శనికత , విలువలు శ్రేష్టత కోసం నిరంతర ప్రయత్నాల ద్వారా రూపొందించబడిన జీవన వ్యవస్థలు

### రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్ ). విద్యా సంస్థలంటే కేవలం ఇటుకలు ,నిర్మాణాలు కాదని, దార్శనికత, విలువలు శ్రేష్ఠత కోసం నిరంతర ప్రయత్నాల ద్వారా రూపొందించబడిన జీవన వ్యవస్థలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. సోమవారం ఆయన నల్గొండ జిల్లా, నార్కెట్ పల్లి మండలం లో ఉన్న మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ నాలుగవ స్నాతకోత్సవానికి అధ్యక్షత వహించారు. ముందుగా ఆర్ట్స్ కాలేజ్ వద్ద రాష్ట్ర గవర్నర్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ కు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, అదనపు కలెక్టర్లు జె శ్రీనివాస్, నారాయణ అమిత్ తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.అనంతరం రాష్ట్ర గవర్నర్ యూనివర్సిటీ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన నాలుగవ స్నాతకోత్సవానికి



హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇండోర్ స్టేడియం వద్ద మొక్కలు నాటారు. అనంతరం 22 మందికి పీహెచ్ డి అవార్డులను, 57 మందికి గోల్డ్ మెడల్స్ ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఛాన్స్ లర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ విద్యారంగం, పరిశోధన, ఆవిష్కరణలు మరియు సేవా కార్యకలాపాలలో అద్భుతమైన పురోగతి సాధిస్తున్న మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంగ్రామీణ వాతావరణంలో ఉంటూ తెలంగాణ అంతటా గ్రామాల నుండి ఎక్కువ మంది విద్యార్థులను ఆకర్షిస్తున్నదని అన్నారు.చాలామంది మొదటి తరం అభ్యాసకులు, వారు సహజమైన ప్రతిబంధకాలతో ఇక్కడికి వచ్చి అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారనిఅయినప్పటికీ, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం వారికి ఎదగడానికి ఒక పోషణ వేదికను నిరంతరం అందిస్తున్నదన్నారు.అడ్డంకులను అధిగమించి, బాధ్యతాయుతమైన, ఉత్పాదక మరియు విజయవంతమైన పౌరులుగా తమను తాము మార్చుకుంటున్నారని తెలిపారు.విద్యార్థుల హాజరును బలోపేతం చేయడం, హాస్టల్ మరియు క్యాంపస్ సౌకర్యాలను మెరుగుపరచడం, సమ్మిళిత అభ్యాస వాతావరణాన్ని పెంపొందించడంపై మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం విశ్వవిద్యాలయం చూపుతున్న దృష్టి లోతైన ప్రశంసలకు అర్హమైనదని,గ్రామీణ యువతను ఉద్ధరించడంలో మరియు సమాజంలో అర్థవంతమైన భాగస్వామ్యం కోసం వారిని సిద్ధం చేయడంలో యూనివర్సిటీ పాత్ర నిజంగా ప్రశంసనీయమని కొనియాడారు. ఒక దశాబ్దానికి పైగా, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం జాతి నిర్మాణానికి గణనీయంగా దోహదపడిన గ్రాడ్యుయేట్లను తయారు చేస్తున్నదని,విశ్వవిద్యాలయాన్ని జాతీయ స్థాయి విద్యా సంస్థగా తీర్చిదిద్దడంలో బలమైన పూర్వ విద్యార్థుల నెట్‌వర్క్‌లను పెంపొందించడం కొనసాగించాలని మరియు వారి మద్దతును ఉపయోగించుకోవాలని అన్నారు.న్యాక్ అక్రెడిటేషన్ గుర్తింపులు యునివర్సిటీకి గౌరవాన్ని తీసుకురావడమే కాకుండా సంస్థ పెరుగుతున్న ప్రభావాన్ని కూడా ప్రతిబింబిస్తాయని అన్నారుదేశ పురోగతి దాని గొప్ప వనరు - దాని మానవ ప్రతిభ యొక్క స్థిరమైన ఉపయోగంపై ఆధారపడి ఉంటుందని పరిశోధన, అభివృద్ధి మరియు ఆవిష్కరణలు దీనికి కీలకమని అన్నారు.కోవిడ్-19 మహమ్మారి సవాలుతో కూడిన సమయంలో, ముఖ్యంగా వ్యాక్సిన్ అభివృద్ధి మరియు ప్రపంచ ఆరోగ్య మద్దతులో భారతదేశం సాధించిన విజయాలు మన బలాన్ని ప్రదర్శించాయని, ప్రస్తుతం భారతదేశం బహుళ రంగాలలో రాణిస్తోందని, గ్రామీణ ప్రాంతాలతో సహా విశ్వవిద్యాలయాలు యువ మనస్సులను సృజనాత్మకత మరియు ఆవిష్కరణలతో పెంపొందిస్తాయి కాబట్టి ఇటువంటి విజయాలు సాధ్యమవుతాయని చెప్పారు. భారతదేశం ఇప్పుడు ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించి ఐదు ట్రిలియన్ డాలర్ల మైలురాయి వైపు క్రమంగా ముందుకు సాగుతోందని త్వరలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించడానికి సిద్ధంగా ఉందని అన్నారు.అభివృద్ధి సమాజంలోని ప్రతి వర్గానికి చేరినప్పుడే ఈ పెరుగుదల అర్థవంతంగా ఉంటుందని,మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం వంటి విశ్వవిద్యాలయాలు సమ్మిళిత వృద్ధికి కీలకంగా మారుతుందని,గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో భారతదేశం ర్యాంక్ 2015లో 81వ స్థానంలో ఉండగా ఇటీవలి సంవత్సరాలలో 39వ స్థానానికి మెరుగుపడిందని గమనించడం సంతోషంగా ఉందని, ఈ పురోగతి పెరుగుతున్న ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌ను ప్రతిబింబిస్తుందన్నారు. ఈ విశ్వవిద్యాలయం వంటి సంస్థలు విద్యార్థులను కొత్త సాంకేతికతలకు, ముఖ్యంగా పరిశ్రమలు, విద్య మరియు ఉపాధిని పునర్నిర్మించడానికి సిద్ధంగా ఉన్న కృత్రిమ మేధస్సుకు సిద్ధం చేయాలని కోరారు.డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం చెప్పినట్లుగా: "కలలు కనండి, కలలు ఆలోచనలుగా రూపాంతరం చెందుతాయి మరియు ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయన్నారు."ప్రతి ఒక్కరు వీటిని పాటించాలని సూచించారు. హైదరాబాద్ ఐఐటీ డైరెక్టర్ బిఎస్ మూర్తి మాట్లాడుతూ దేశంలోని ప్రతి విశ్వవిద్యాలయం పరిశోధనలను ప్రోత్సహించాలని ఇంజనీరింగ్ విభాగంలో చేయూతనివ్వాలని అన్నారు ప్రతి విద్యార్థి చదివే సబ్జెక్టులో డిగ్రీ తనకి ఇష్టమైన అంశంలో సైతం మరో డిగ్రీ సాధించాలని ఆకాంక్షించారు. విశ్వవిద్యాలయ విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలని అన్నారు. ఇంజనీరింగ్ విద్య విద్యార్థులను ఉత్పాదకతవైపు అభివృద్ధి చేయడమే కాకుండా దేశ అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు నీకోసం మీరు పని చేయకుండా ప్రజల కోసం పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఖాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ అల్వాల రవి మాట్లాడారు. గవర్నర్ ఏ డి సి భవాని ప్రసాద్, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి దేవసేన, యూనివర్సిటీ అధ్యాపక బృందం, తదితరులు, ఈ కార్యక్రమానికి హాజరు కాగా, నల్గొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి రాష్ట్ర గవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ జన్మదిన వేడుకలు

### -సేవా భావం గల నాయకుడు, ప్రజల పక్షాన నిలిచిన బిల్డర్

### -ప్రజా సేవలో ముందుండే నాయకుడు..వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్

### -ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత బి.కృష్ణ




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): రంగారెడ్డి జిల్లా రాజకీయాలలో వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ పేరు వినగానే ఎంతోమంది ప్రజలకు గుర్తుకొచ్చేది ఆయన సేవా భావం, గత నాలుగు, ఐదు సంవత్సరాల పాటు బిఆర్ఎస్ పార్టీని చురుకుగా నడిపించి, ముఖ్యంగా పేదల సమస్యలను అర్థం చేసుకొని వాటిని పరిష్కరించే దిశగా కృషి చేశారు. పేదలకు వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేకంగా అంబులెన్స్ అందించడం ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనం అని ప్రజల నమ్మకం. "ప్రజల పక్షాన నిలిచిన వ్యక్తి"ఆయన వద్దకు వచ్చే ప్రతి ఒక్కరినీ తనవారిలా భావించడం, సమస్యను పరిష్కరించే వరకు పట్టుదలతో సహాయం చేయడం వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ ప్రత్యేకత. అందుకే గ్రామీణ స్థాయిలోనైనా, పట్టణ స్థాయిలోనైనా ఆయనకు విశేష గౌరవం ఉంది. ఎవరైనా కష్టాలలో ఉన్నప్పుడు ముందుగా సహాయం చేసేవారిలో ఆయన పేరు ప్రథమంగా వస్తుంది."బిల్డర్‌గా ప్రజల నమ్మకం" రంగారెడ్డి జిల్లాలో విశ్వసనీయమైన బిల్డర్‌గా కూడా వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ పేరుంది. ఇల్లు కట్టడం అంటే కేవలం వ్యాపారమే కాదు, ఒక కుటుంబానికి కొత్త జీవితానికి బాట వేసినట్లేనని ఆయన నమ్మకం. అందుకే ఆయన ప్రాజెక్టులు పారదర్శకంగా, నాణ్యతతో, సమయానికి పూర్తి అయ్యేలా చూసుకోవడం ఆయన వ్యాపార ధ్యేయం."పార్టీకి విశ్వసనీయ నాయకుడు" బిఆర్ఎస్ పార్టీకి నాలుగు, ఐదు సంవత్సరాల పాటు ఉపాధ్యక్షుడిగా పనిచేసి, ఆ పదవికి తగిన న్యాయం చేశారు. పార్టీని బలోపేతం చేయడంలో, కార్యకర్తలను ప్రోత్సహించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. "నాయకత్వం అంటే అధికారంలో ఉండటం కాదు, ప్రజలలో నడవడం" అన్న నానుడిని ఆయన ప్రతీ చర్యతో సాక్షాత్కరించారు. ఇలాంటి కల్మషం లేని మంచి మనసున్న




నాయకుడు, సేవామూర్తి, విశ్వసనీయ బిల్డర్ వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ కు పుట్టినరోజు సందర్భంగా హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు. భవిష్యత్తులో కూడా ప్రజా సేవలో ఆయన మరింత ముందుకు సాగాలని, మంచి ఆరోగ్యంతో నిండు నూరేళ్లు సంతోషం తో జీవించాలని ఆ భగవంతుడు చల్లగా చూడాలని, ప్రజలు కోరుకుంటున్నార్. ప్రజలకు అండగా నిలవాలని ఆకాంక్షిస్తున్నాం.

## ఓపెన్ బార్లుగా హైటెక్ సిటీ రహదారులు

### -పట్టించుకోని ఎక్సైజ్, లా అండ్ ఆర్డర్ పోలీస్ అధికారులు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): హైటెక్ సిటీ పట్టపగలే ప్రధాన రహదారులపై ఓపెన్ సిట్టింగ్, కానీ వాస్తవ పరిస్థితి మాత్రం లోటెక్! జాతీయ, అంతర్జాతీయ ఐటీ సంస్థలు, అడుగడుగునా నిఘా నేత్రాలు, అత్యంత పటిష్ట పోలీసు బందోబస్తు, నిత్యం వీఐపీల సైరన్ మోతలు, ఇవన్నీ హైటెక్ మండలం శేరిలింగంపల్లి దృశ్యం యొక్క ఒక కోణం మాత్రమే. మరోవైపు పరిస్థితి పూర్తిగా విరుద్ధం. రోజూ వేలకొద్ది వాహనాలు ప్రయాణించే ప్రధాన రహదారులపై మహిళలు, చిన్నారులు సురక్షితంగా నడవాలంటే భయపడాల్సిన పరిస్థితి. గ్రామీణ ప్రాంతాలలో అర్ధరాత్రి కూడా ఎవరికీ భయం లేకుండా తిరుగుతుంటే, ఐటీ కారిడార్ నడిబొడ్డున పట్టపగలే అడుగేయాలంటే ఆలోచించాల్సిన పరిస్థితి, దానికి ప్రధాన కారణం, వైన్ షాపులపై నిబంధనల లెక్కచేయని వ్యవహారం. మద్యం విక్రయం కేవలం షాప్ ప్రాంగణంలోనే జరగాలి అనే నిబంధనను పక్కన పెట్టి, రహదారులే సిట్టింగ్ స్పాట్లుగా మారుతున్నాయి. మద్యం తాగేవారు (మద్యం ప్రియులు, మత్తులో మునిగినవారు, బాటిల్ బృందాలు) రోడ్డు పక్కనే గుంపులుగా కూర్చుని బహిరంగంగా మద్యం సేవిస్తున్నారు. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ గోపనపల్లి వైన్ షాపు పరిసరాలు. ఇక్కడ గతంలో సిట్టింగ్ కారణంగా హత్యల వరకు జరిగినా, నిర్వాహకు లు ఏ పాఠం నేర్చుకోలేదు. అధికారులు కూడా నిర్లక్ష్యం చూపుతుండటంతో గోపన పల్లి తండా ప్రాంతం ఇప్పుడు ఓపెన్ బార్‌లా మారింది. షాపుకు ఇరువైపులా రహదారులే సిట్టింగ్ స్పాట్లుగా మారి, మధ్యాహ్నం పూటే వందలాది వాహనాలు వెళ్ళే రహదారిపై గ్లాసులు ఎత్తే సన్నివేశాలు కనిపిస్తున్నాయి.ఇది కేవలం చట్ట ఉల్లంఘనే కాదు, మహిళల భద్రత, ప్రజా రవాణా సౌలభ్యం, పబ్లిక్ ఆర్డర్ అన్నిటినీ ప్రభావితం చేస్తోంది. ఐటీ హబ్ ప్రాంతమనే కారణంగా, ఇక్కడి పరిస్థితి అంతర్జా తీయంగా హైదరాబాద్ ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రమాదం ఉంది. పోలీసు చర్యలు కేవలం "లిప్ సర్వీస్" స్థాయిలోనే ఉండటంతో, ఈ సమస్య మామూలై పోయింది అని ప్రజలు అంటున్నారు.

## నందకుమార్ యాదవ్ నివాసానికి విచ్చేసిన బండారు దత్తాత్రేయ





శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ నందకుమాకుమార్ యాదవ్ సతీమణి అనురాధ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసుకున్న కేంద్ర మాజీ మంత్రి, హిమాచల్ ప్రదేశ్, హర్యానా రాష్ట్రాల మాజీ గవర్నర్ పెద్దలు బండారు దత్తాత్రేయ శేరిలింగంపల్లి గ్రామం రేయిన్ ట్రీ అబాడ్ లోని నందకుమార్ యాదవ్ ఇంటికి వచ్చి వారిని పరామర్శించారు. అనురాధ త్వరగా కోలువాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చింతకింది గోవర్ధన్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోపుగొండ మహిపాల్ రెడ్డి, నాయకులు రాఘవేందర్ రావు, శాంతిభూషణ్ రెడ్డి, విజయలక్ష్మి, రమణీయమ్మ, రాధ మూర్తి, సత్య నారాయణ, శ్రీనివాస్ రెడ్డి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాదు లో ప్రజావాణికి 115 ఫిర్యాదులు



నిజామాబాద్, లోకల్ గైడ్ : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని నిజామాబాదు జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 115 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను



కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, మెప్మా పీడీ రాజేందర్, బోధన్ ఏసీపీ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర శాఖ పిలుపు మేరకు అంగన్ వాడీల నిరసన

## కామారెడ్డి లో షబ్బీర్ అలీ ఇంటి ముట్టడి



కామారెడ్డి ,లోకల్ గైడ్ :తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్? చేస్తూ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు అంగన్?వాడీలు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేరకు కామారెడ్డి లో సోమవారం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్?అలీ ఇంటిని ముట్టడించారు. ఈ సందర్భంగా అంగన్?వాడీ కార్యకర్తల



సంఘం కార్యదర్శి బాబాయమ్మ మాట్లాడుతూ....ఎన్నో ఏళ్లుగా ఏళ్లుగా అంగన్?వాడీల్లో పనిచేస్తున్నామని, తమ సమస్యలు పరిష్కరించక చివరికి ప్రభుత్వం తమను రోడ్లపై అడుక్కుతినేలా చేస్తోందని ఆరోపించారు.రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్?వాడీలు సోమవారం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఇంటిని ముట్టడించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. షబ్బీర్ అలీ రావాలని డిమాండ్ చేశారు. అయన స్థానికంగా అందుబాటులో లేనందున జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి అంగన్?వాడీల వద్దకు వచ్చి మాట్లాడారు. షబ్బీర్ అలీ స్థానికంగా అందుబాటులో లేరని మంగళవారం కొంతమంది తనతో వస్తే తీసుకెళ్లి మాట్లాడిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా బాబాయమ్మ మాట్లాడుతూ.. పీఎంసీలు ప్రీప్రైమరీ స్కూల్స్?ను ప్రభుత్వం ప్రారంభిస్తుందని తెలిసి మూడు నెలల నుంచే మంత్రి సీతక్క , కమిషనర్, డైరెక్టర్లకు తామే వాటిని నిర్వహిస్తామని వినతిపత్రాలు అందజేశామన్నారు. అయినా కలెక్టర్లకు ఆదేశాలివ్వడంతో ఈనెల 10న ప్రీస్కూళ్లను ప్రారంభించారని తెలిపారు. దాంతో అంగన్?వాడీల్లో పిల్లల సంఖ్య తగిందన్నారు. ఫేస్ రికగ్నేషన్ ద్వారా లబ్ధిదారుల ముఖాలు సరిగా రావడం లేదని, ఆ విధానం తీసేయాలని డిమాండ్? చేశారు. తమకు ఇచ్చిన 5జీ ఫోన్లు పని చేయడం లేదని, ఫోన్లో రెండు యాప్స్ డౌన్ లోడ్ చేయడం తమవల్ల కావడం లేదని ఒకే యాప్ నిర్ణయించాలని కోరారు.2024లో దాదాపు 10 వేల మంది టీచర్లు, ఆయాలు రిటైర్మెంట్ అయ్యారని, వారికి ఇప్పటికీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వడం లేదని వాపోయారు. వారికి ఆసరా పింఛన్ ఇస్తామని చెప్పి ఇవ్వలేదని తెలిపారు. ఇలా ఏదీ ఇవ్వకపోతే తాము ఎలా బతకాలని.. బస్టాండ్లలో అడుక్కు తినాలా..? అని ప్రశ్నించారు. సంగారెడ్డి బస్టాండ్?లో ఓ అంగన్ వాడి టీచర్, ఆయా డబ్బులు లేక అడుక్కున్న విషయాన్ని గుర్తు చేసుకుని ఆవేదన చెందారు. ఎన్నికల మేనిఫెస్టోలో రూ.18వేల జీతం ఇస్తామని చెప్పి రెండేళ్లు గడుస్తున్నా ఇప్పటికి అతీగతి లేదని వాపోయారు. తమ సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే తమ సమస్యలు పరిష్కరించకపోతే ఈ నెల 25న చలో సెక్రెటేరియట్ పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్టు చెప్పారు.

# ప్రజావాణి దరఖాస్తులకు ప్రథమ ప్రాధాన్యత

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



లోకల్ గైడ్ కరీంనగర్ సెప్టెంబర్ 15: ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి వేగవంతంగా పరిష్కరిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమానంతరం జిల్లా అధికారులతో పలు అంశాలపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2021 ఫిబ్రవరి నుండి 27 వేల 580 దరఖాస్తులు రాగా 1810 దరఖాస్తులు మాత్రమే పెండింగ్లో ఉన్నాయని అన్నారు. కోర్టు కేసుల వంటి కారణాలతో పరిష్కరించలేని ఇలాంటి దరఖాస్తులపై అర్జీదారుకు సమాచారం ఇస్తూ



ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు. వివిధ విభాగాల వారీగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులపై సమీక్షించారు. ఎక్కువ దరఖాస్తులు పెండింగ్ లో ఉన్న రిజిస్ట్రేషన్, మున్సిపల్ కార్పొరేషన్, పంచాయతీ శాఖ అధికారులు ఈ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పరిష్కరించిన దరఖాస్తులను ఆన్లైన్ లో విధిగా నమోదు చేయాలని అన్నారు."ఉల్లాస్" నమోదులో ముందు వరుసలో కరీంనగర్ నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమం ఉల్లాస్ లో భాగంగా జిల్లాలో 32వేల 777 మంది నమోదు లక్ష్యం నిర్ణయించగా 69 వేలా 958 మందిని ఈ కార్యక్రమంలో చేర్పించి జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. పదవ తరగతి, ఇంటర్ ఓపెన్ స్కూల్ లో అడ్మిషన్లు, స్వయం సహాయక సంఘాల్లో బాలికలు, వయోవృద్ధులు, దివ్యాంగులను చేర్పించడం వంటి కార్యక్రమాల్లోనూ జిల్లా ముందు వరుసలో ఉంది. హైదరాబాద్ తర్వాత స్థానంలో కరీంనగర్ ఉంది. దీంతో సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అభినందించారు. ఈనెల 17 నుండి వచ్చే నెల 2 వరకు జిల్లాలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, స్వచ్ఛభారత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న స్వచ్ఛత హీ సేవ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు."ప్రజావాణి"కి 387 దరఖాస్తులు"ప్రజావాణి"లో భాగంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. 387 అర్జీలు రాగా సత్వర పరిష్కారం కోసం వాటిని వివిధ శాఖల అధికారులకు బదిలీ చేశారు. పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో రమేష్ బాబు పాల్గొన్నారు

# గీతంలో ఇంజనీర్స్ డే వేడుకలు,

## నైతిక ప్రమాణాలపై చర్చ



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులో సోమవారం ఇంజనీర్స్ డే వేడుకలను కోగన్, గిట్ హబ్ కమ్యూనిటీ, ఇన్నోవేషన్ సెంటర్, కాడ్ ఏఐ విద్యార్థి క్లబ్‌లు సంయుక్తంగా నిర్వహించాయి. అభ్యాసం, ఆవిష్కరణ, వినోదాల మేళవింపుగా సాగిన ఈ వేడుకలు వర్ధమాన ఇంజనీర్లలో సృజనాత్మకత ను పెంపొందించాయి. భారత ప్రఖ్యాత ఇంజనీర్ సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య కు పుష్పగుచ్ఛాలు సమర్పించి ఆయన సేవలను స్మరించారు. వేడుకలలో భాగంగా ఏర్పాటు చేసిన ఇంజనీర్స్ ఎక్స్‌పోలో గీతం విద్యార్థులు వినూత్న ప్రాజెక్టులు, సృజనాత్మక ఆవిష్కరణలను ప్రదర్శించారు. సాంకేతికతలో కొత్త కోణాలను అర్థం చేసుకునేందుకు, విద్యార్థుల ప్రతిభను తెలుసుకునేందుకు ఈ వేదిక ఉపయోగపడింది. ఎల్ఎస్ఈజీ లీడ్ ఇంజనీర్ ఖాజా మొయినుద్దీన్ మొహమ్మద్ క్యాంపస్ నుంచి కార్పొరేట్ వరకు అనే అంశంపై ఆతిథ్య ఉపన్యాసం చేసి, కార్యాలయ సంసిద్ధత, కెరీర్ అభివృద్ధి, నిరంతర అభ్యాసం, పట్టుదల యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అలాగే, పని ప్రదేశంలో నైతిక ప్రమాణాలు, పద్ధతులు అంశంపై ప్రత్యేక ప్యానెల్ చర్చను కూడా నిర్వహించారు. కార్పొరేట్ సైకాలజిస్ట్ దేబన్విట్టా కహోలి, అపోలో ఆస్పత్రి వెల్నెస్ కౌన్సిలర్



శ్రీజ దాట్ల ప్యానలిస్టులుగా పాల్గొని సంస్థాగత వాతావరణంలో సమగ్రత, వృత్తి నైపుణ్యం, శ్రేయస్సు ప్రాధాన్యాన్ని విశదీకరించారు. జీఎస్ హెచ్ఎస్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ దుర్గేష్ నందిని ఈ చర్చను సమన్వయం చేయగా, సీఎస్ఈ విభాగ ప్రొఫెసర్ ప్రీతి పర్వేకర్ నిర్వహించారు.విద్యార్థులు, అధ్యాపకులు చురుకుగా పాల్గొన్న ఈ వేడుకలు విద్యార్థులను వినూత్నంగా ఆలోచించ డానికి, సహకార భావనను పెంపొందించడానికి, భవిష్యత్ వృత్తిపరమైన సవాళ్లకు సిద్ధం కావడానికి ప్రేరేపించాయి.

# ఎల్లారెడ్డి లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి



కామారెడ్డి (ఎల్లారెడ్డి ),లోకల్ గైడ్ :ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించారు . ఎల్లారెడ్డి నియోజకవర్గానికి చెందిన ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట, గాంధారి, లింగంపేట మండలాల నుంచి వైద్య



సహాయం కోసం దరఖాస్తు చేసిన లబ్ధిదారులకు మొత్తం 59 మందికి రూ.16,95,000/- విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఎమ్మెల్యే చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య రంగంలో అండగా నిలబడడం ఎంతో సంతృప్తికరమైన విషయం. ఇప్పటి వరకు అత్యధికంగా సీఎంఆర్ఎఫ్ మరియు ఎల్ వో సి చెక్కులు పంపిణీ చేయడంలో ఎల్లారెడ్డి నియోజకవర్గం రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉందన్న విషయాన్ని గర్వంగా చెప్పగలగడం ఆనందంగా ఉంది" అని అన్నారు.అలాగే, ప్రభుత్వంచే అందే సహాయం ప్రతి ఒక్కరికి సమర్థంగా అందేలా, ప్రత్యేకంగా నియమించబడిన టీమ్ 24/7 పని చేస్తోంది అని వెల్లడించారు. వైద్య అవసరాలకు ఎవరైనా సాయం కావాలంటే, ఎల్లప్పుడూ తన సహాయం అందుబాటులో ఉంటుంది ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సహాయ పథకాలు ఎన్నో కుటుంబాలకు జీవనాధారంగా మారుతున్నాయని అన్నారు . అవసరమైన ప్రతి ఒక్కరికీ సరైన సమయంలో, సరైన విధంగా సహాయం అందించడమే మా బాధ్యతగా భావిస్తున్నాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినికి ఉత్తమ ర్యాంక్



కామారెడ్డి (బిచ్కుంద),లోకల్ గైడ్ : కామారెడ్డి జిల్లా బిచ్కుంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో బిఎస్సి (బీజెడ్?సీ ) డిగ్రీ పూర్తిచేసిన విద్యార్థిని నిఖిత కు ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించిన కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ టెస్ట్? లో రాష్ట్రస్థాయి 7వ ర్యాంక్?ను దక్కించుకుంది. వృక్షశాస్త్రం (బోటనీ) విభాగంలో విద్యార్థిని ఈ ఘనతను సాధించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కొర్రి అశోక్, వృక్షశాస్త్ర విభాగాధిపతి రఘునాథ్, అధ్యాపకులు రమేష్, సచిన్ తదితరులు నిఖితను అభినందించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నిఖిత సాధించిన ర్యాంక్ కళాశాలకు గర్వకారణమని, విద్యార్థులు ఆమెను స్ఫూర్తిగా తీసుకుని మరిన్ని పోటీపరీక్షల్లో విజయాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్, అసిస్టెంట్ ప్రొఫెసర్ వెంకటేశం, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను

## పెండింగ్‌లో పెట్టకుండా తక్షణం పరిష్కరించాలి కలెక్టర్



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ :సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, తో కలిసి కలెక్టర్ దరఖాస్తుదారుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిపై ప్రజలు నమ్మకంతో ఎంతో దూరం నుంచి వ్యయప్రయాసలతో వస్తారని గుర్తుచేశారు. వారి సమస్యలు విన్న వెంటనే సంబంధిత శాఖాధికారులు స్పందించి పరిష్కారం చూపేలా సిద్ధంగా ఉండాలని సూచించారు.ఈ రోజు నిర్వహించిన ప్రజావాణిలో వివిధ సమస్యలకు సంబంధించిన 91 అర్జీలు స్వీకరించబడ్డాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా స్థాయిలో పరిష్కరించగల అంశాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయి సమస్యలను సంబంధిత మండల అధికారులకు బదిలీ చేసి సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ విభాగాల సూపరింటెంట్లు, సెక్షన్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా

## మెగా రక్తదాన శిబిరం విజయవంతం చేయండి

### జిల్లా కార్యదర్శి ధన్నోజు నరేష్ చారి




నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ : నాగర్ కర్నూల్ జిల్లా, కల్వకుర్తి నియోజకవర్గం కల్వకుర్తి పట్టణంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి ధన్నోజు నరేష్ చారి ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదిన నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు ప్రక్రియపై కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా నరేంద్ర మోడీ 75 వ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం కల్వకుర్తి బస్ డిపో ( %దీబం ణవజూశీ) , ఎణఖీజ ధీుఅఎ% ముందు ఏర్పాటు చేయడం జరుగుతుంది అని వారు తెలిపారుఈ రక్తదాన శిబిరంలో నరేంద్ర మోడీ అభిమానులు, మేధావులు విద్యార్థులు స్వచ్ఛంద సంస్థలు, అన్ని రంగాల వారు కూడా రక్తదాన శిబిరంలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఒకరికి సహాయం చేసిన వారిగా ఉండాలని, వారు ఈ సందర్భంగా కోరడం జరిగింది..ఈ కార్యక్రమంలో కల్వకుర్తి పట్టణ శాఖ అధ్యక్షులు బాబీ దేవ్, బిజెపి మండల అధ్యక్షుడు మట్ట నరేష్ గౌడ్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బోడ నరసింహ, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య కృష్ణ గౌడ్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు అభిలాష్ రెడ్డి,బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందు ముదిరాజ్, బిజెపి సీనియర్ నాయకులు అంజన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి నప శివ, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు పానుగంటి శివ, బీజేవైఎం అసెంబ్లీ కో కన్వీనర్ రాజశేఖర్, వెంకటేష్, అరవింద్ రెడ్డి, లక్ష్మీ నరసింహ, చింటూ తదితరులు పాల్గొన్నారు

# స్థానిక స్వచ్ఛంద సంస్థ ఐశ్వర్య మహిళా శక్తి తోడ్పాటుతో దివ్యాంగుడికి ఆర్థిక సహాయం

## పరిటాల సంతోష్ ఔదార్యం

## దివ్యాంగుడికి కిరాణా వస్త్ర వ్యాపార ప్రారంభోత్సవం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,చర్ల : లోకల్ గైడ్ :ప్రస్తుతం పరిస్థితి యువత డబ్బులు సంపాదించామా కార్లు, బంగ్లాలు కొనుక్కున్నామా అంటూ పరుగులు తీస్తున్నారు. కానీ ఈ యువ న్యాయవాది మాత్రం ప్రజాసేవ చేస్తూ నిరుపేదలకు కొండంత అండగా నిలుస్తున్నారు. అతనే కాకుండా తన తోటి న్యాయవాదులను కూడా ప్రజాసేవలో పాలు పంచుకునేలా ముందుకు తీసుకెళ్తూ తేగడ గ్రామానికి చెందిన దివ్యాంగుడు మద్ది మనోజ్ కుమార్ రెడ్డి ఆర్థిక ఇబ్బందులతో పాటు ఆరోగ్య సమస్యలతో ఉన్నాడు. రెక్కాడితే గాని డొక్కాడని ఆ నిరుపేద కుటుంబానికి ఆర్థిక స్వావలంబన కలిగించాలని, స్థానిక స్వచ్ఛంద సంస్థ ఐశ్వర్య మహిళా శక్తి అసోసియేషన్ తోడ్పాటుతో ఆ దివ్యాంగుడి కుటుంబానికి శాశ్వత పరిష్కారానికై కిరాణా దుకాణం, వస్త్ర వ్యాపారం చేసుకునేందుకు ఆర్థిక సాయం అందించి మంచి మనసును చాటుకున్నాడు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి పీ వీ రమణ మాట్లాడుతూ అతి పిన్న వయస్సులోనే ప్రజా సేవ చేస్తున్న యువ న్యాయవాది పరిటాల సంతోష్ కుమార్ సేవలు అభినందనీయని ఆయనన్నారు. నిరుపేద కుటుంబాలకు సేవ చేయాలని దృకృథం అతి పిన్న వయసులోనే రావడం చాలా గర్వించదగ్గ విషయమని, పరిటాల సంతోష్ కుమార్




చేసిన ఆర్థిక స్వావలంబనకు పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్ల మండల ఎంఈవో వెంకటరమణ, తేగడ గ్రామ పంచాయితీ కార్యదర్శి హర్షిని, మాజీ సర్పంచ్ అలవాల పార్వతి పాకలపాటి సత్యనారాయణ రాజు, మద్ది లక్ష్మీ నరసింహా రెడ్డి, పొన్నపు సంతోష్, బోర పెద్దిరెడ్డి, లిఖిత, ఐశ్వర్య, మహిళా శక్తి సభ్యులు, గ్రామస్తులు, పెద్దలు పాల్గొన్నారు.

# రైజింగ్ తెలంగాణ కాదు పోస్ట్ పోన్ తెలంగాణ, ప్రజలకు మేలు చేయని సీఎం పదవి నుండి రేవంత్ రెడ్డి తక్షణమే వైదొలగాలని బిఎస్పీ డిమాండ్

లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:ఈ రోజు బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పీ) ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయం గేట్ వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. బిఎస్పీ జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ అడ్వకేట్ అధ్యక్షతన జరిగిన,కార్యక్రమం జరిగింది ఈ



కార్యక్రమంలో బిఎస్పీ అసెంబ్లీ నాగర్ కర్నూల్ అసెంబ్లీ ఇంచార్జ్ కొత్తపల్లి కుమార్, జిల్లా ఇంచార్జ్‌లు కళ్యాణ్, బీసమోళ్ళ యోసేఫ్, రాష్ట్ర మాజీ ఈసీ మెంబర్ పృథ్వీరాజ్, రాష్ట్ర మాజీ ప్రధాని కార్యదర్శి అంతటి నాగన్నలు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నట్లు యి తెలంగాణ రాష్ట్రం రైజింగ్ తెలంగాణ కాదని పోస్ట్ పోన్ తెలంగాణగా మారిందని ఎద్దేవా చేశారు. ఎందుకంటే యూరియా అడిగితే పోస్ట్ పోన్, ఫీజు రీయింబర్స్మెంట్ అడిగితే పోస్ట్ పోన్, స్థానిక సంస్థల ఎన్నికలు అడిగితే పోస్ట్ పోన్, గ్రూప్ 1 పరీక్ష రద్దు గురించి అడిగితే పోస్ట్ పోన్, ఆరోగ్య శ్రీ బిల్లులు అడిగితే పోస్ట్ పోన్, గురుకులాల డైట్ బిల్లులు అడిగితే పోస్ట్ పోన్, ఇలా ప్రతి అంశం పోస్ట్ పోన్ చేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని పోస్ట్ పోన్ తెలంగాణగా మార్చారని దుయ్యబట్టారు. గ్రామగ్రామాన గంజాయి దొరుకుతుందని, గ్రామగ్రామాన బెల్టు షాపుల ద్వారా మద్యం దొరుకుతుంది కానీ దేశానికి అన్నం పెట్టే రైతన్నకు మాత్రం యూరియా ఎందుకు దొరకదని విమర్శించారు. రైతువేదికల ద్వారా యూరియా ఎందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇవ్వలేకపోతున్నాయని నిలదీశారు. గతంలో రైతు వేదికలపై ఫోటోల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉబలాట పడ్డాయని ఇప్పుడు ఉన్న కేంద్ర ప్రభుత్వం యూరియాపై ఎందుకు శ్రద్ధ పెట్టడం లేదని ప్రశ్నించారు. కేంద్రం, రాష్ట్రం ఒకరిపై ఒకరూ నెట్టుకుని పంటకాలం అయిపోయాక యూరియా ఇస్తారా అనీ గర్జించారు. అట్లాగే ఫీజు రీ ఎంబర్స్మెంట్ విషయంలో ఎందుకు రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేస్తుందని మండిపడ్డారు. పేద విద్యార్థులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మరియు అన్ని కులాల పేద విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీ ఎంబర్స్మెంట్ ఇవ్వకపోవడాన్ని బహుజన సమాజ్ పార్టీ పేద విద్యార్థులను ఉన్నత చదువులకు దూరం చేసే కుట్రగా అర్థం చేసుకోవాల్సి వస్తుందని ఆరోపించారు. గతంలో ఏకలవ్యున్ని బ్రోటన వేలును గురుదక్షిణగా అడిగినట్లుగా, చదువుకుంటే బహుజనుల చెవుల్లో సీసం పోసినట్టుగా భావించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఫీజు రీ ఎంబర్మెంట్ను విడుదల చేసి బహుజన విద్యార్థుల పట్ల చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. గ్రూప్ 1 పరీక్ష విషయంలో హైకోర్టు తీర్పును అనుసరించి పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీఓ నం.29 బహుజన విద్యార్థుల మెడపై కత్తి లాంటిదని అన్నారు. ఏకపక్షంగా కొన్ని సెంటర్లు కేవలం మహిళలకు, కొన్ని సెంటర్లు కేవలం పురుషులకు కేటాయించడం అంటే అనుకూలురకు ఉద్యోగాలు ఇవ్వడం కోసమేనా అనీ నిలదీశారు. ప్రిలిమ్స్ కి ఒక హాల్ టికెట్, మెయిన్స్ కి ఇంకో హాల్ టికెట్ ఇవ్వడం వెనుక ప్రభుత్వం ఉద్దేశ్యం ఏంటని ప్రశ్నించారు. ప్రజలకు మేలు చేయని సీఎం పదవి రేవంత్ రెడ్డికి ఉంటే ఎంత, పోతే ఎంత అనీ అన్నారు. ప్రజలకు మేలు చేయడం రాకపోతే సీఎం పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అట్లాగే బహుజనులు ఓట్ల చైతన్యం అయి సీఎం, పీఎం అయితేనే తప్ప బహుజనుల బ్రతుకులు మారవని స్పష్టం చేశారు. బహుజనుల రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా బహుజనులు పోరాడాలని పిలుపునిచ్చారు. తదనంతరం కలెక్టర్ కార్యాలయం ఏవో చంద్రశేఖర్ కి వినతి పత్రం సమర్పించారు. ఇ కార్యక్రమంలో బిఎస్పీ వనపర్తి జిల్లా ఇంచార్జ్ మిద్దె మహేష్, నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు రామన్న, జిల్లా కోశాధికారి దాస్, వనపర్తి అసెంబ్లీ ఇంచార్జ్ మండ్ల మైబుస్, అచ్చంపేట్ అసెంబ్లీ ఇంచార్జ్ కృపానందం, నాగర్ కర్నూల్, అచ్చంపేట్, కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షులు మడుపు నాగేష్, మల్లన్న, కురుమయ్య, నాయకులు రాజు, భాస్కర్, రాంచందర్, శంకర్, నాగేష్, శ్రీను, బాలనాగులు, బాలరాజ్, వెంకటేష్, శివరాజ్, శ్రీకాంత్, మధు, శేఖర్, వీరబాబు, రవి లు తదితరులు పాల్గొన్నారు.

## భగవాన్‌దాస్ కాలనీలో దసరా మహోత్సవ ప్రారంభోత్సవం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం : లోకల్ గైడ్ :భద్రాచలం భగవాన్ దాస్ కాలనీ, గోల్డ్ స్మిత్ కాలనీల సంయుక్త కమిటీ ఆధ్వర్యంలో దసరా మహోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభించారు. సోమవారం ఉదయం ముహూర్త పూజ, పాలకర్ర పాతడం వంటి సాంప్రదాయ కార్యక్రమాలు ప్రత్యేక పూజలతో నిర్వహించారు. ఉత్సవాలు సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 04 వరకు భక్తి శ్రద్ధలతో కొనసాగుతాయని, ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, భజనలు, శోభాయాత్రలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు భక్తులు, కాలనీవాసులు కుటుంబ సమేతంగా హాజరై దుర్గామాత ఆశీర్వాదాలు పొందాలని నిర్వాహకులు భక్తులకు తెలిపారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మికత, ఐక్యత, భక్తి భావనలను పెంపొందించేలా ఉంటాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కుంజా ధర్మా, భూక్యా రంగా, ముగద పరిపూర్ణ, ఎస్కే సిరాజ్, నాగేశ్వరరావు, సుదర్శన్, రామాచారి, సుస్మం భూలక్ష్మి, తెల్లం సునీత, స్వరూప, సుశీల, లీలావతి, ప్రియాంక, రమణమ్మ, క్రిష్ణ ప్రియ, భక్తులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే లో మ్యాగ్నెట్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో రాణించిన జస్విక్షా రాథోడ్, రాహుల్, చైతన్య**

**అభినందించిన స్కూల్ యాజమాన్యం పాల్గొన్న సీనియర్ కరాటే మాస్టర్ నరేందర్ నాయక్**




( లోకల్ గైడ్ షాద్ నగర్)రంగారెడ్డి జిల్లా షాద్నగర్ లో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో షాద్ నగర్ పట్టణంలోని మాగ్నెట్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ కు చెందిన విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరిచారు. పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న జస్విక్షా రాథోడ్ కటాస్ విభాగంలో రెండవ స్థానం సాధించగా, ఏడో తరగతి చదువుతున్న రాహుల్ కటాస్ విభాగంలో మొదటి బహుమతిని అందుకున్నారు. అదేవిధంగా ఐదవ తరగతి చదువుతున్న చైతన్య కుమితే ( స్పైరింగ్ ) విభాగంలో మొదటి బహుమతిని గెలుపొందడం జరిగింది. గెలుపొందిన విద్యార్థులకు ఛాంపియన్షిప్ నిర్వాహకులు బాలరాజు మాస్టర్ మరియు అఫ్రోజ్ ఖాన్ సర్టిఫికెట్ మరియు మెడల్స్ అందజేశారని కరాటే సీనియర్ మాస్టర్ నరేందర్ నాయక్ తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు స్కూల్ యాజమాన్యం ఈరోజు ఘనంగా సన్మానించడం జరిగింది. కరాటే లో ఉన్నత స్థాయికి చేరాలని, ప్రతి విద్యార్థి కరాటే నేర్చుకోవాలని స్కూలు కరస్పాండెంట్ మహమ్మద్ వాజిద్ పాషా అన్నారు. చదువుతోపాటు కరాటే విద్యార్థులకు ఎంతో ముఖ్యమని గత కొన్ని సంవత్సరాల నుంచి తమ స్కూల్లో విద్యార్థులకు కరాటే నేర్పించడం జరుగుతుందని ఉన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ వాజిద్ పాషా, స్కూల్ కరికులం డైరెక్టర్ వినోద్, స్కూల్ ప్రిన్సిపల్ ఆనంద్, వైస్ ప్రిన్సిపల్ ఆసిఫ్, కరాటే మాస్టర్ నరేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అవకాశాలను వినియోగించుకుంటూ ఆర్థికంగా ఎదగాలి.....

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా పంపిణీ చేసిన చేపల సంచార వాహనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**




పెద్దపల్లి, సెప్టెంబర్ -15: (లోకల్ గైడ్) ప్రభుత్వాలు కల్పించే అవకాశాలను వినియోగించుకుంటూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా పంపిణీ చేసిన చేపల సంచార వాహనాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఓదెల మండలం గూడెం గ్రామానికి చెందిన చిట్ల అర్చన కు 10 లక్షల రూపాయల విలువ గల సంచార చేపల విక్రయ వాహనాన్ని 60% సబ్సిడీతో అందించడం జరుగుతుందని, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద స్వశక్తి మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజ్ ద్వారా చేపల విక్రయ వాహనాన్ని అందించడం జరిగిందని అన్నారు.చేపల సంచార వాహనం ద్వారా ఉపాధి కల్పనకు మంచి అవకాశం ఉంటుందని, నాణ్యమైన చేపలు లభిస్తాయని … అందిస్తూ బాగా వ్యాపారం చేయాలని, మంచి లాభాలు సంపాదించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఒ కాళిందిని, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కందివనం, మొగిలిగిద్దలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**నేరుగా లబ్ధిదారుల గ్రామానికి వెళ్లి స్థానిక నాయకుల చేతులమీదుగా చెక్కులు అందజేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికందివనంలో అర్హత ఉన్నా వికలాంగులకు దక్కని ఇందిరమ్మ ఇల్లు కందివనం మొగిలిగిద్ద గ్రామాలలో పలువురిని పరామర్శించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**



( లోకల్ గైడ్ షాద్ నగర్ ఫరూక్ నగర్ మండలం కందివనం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు రాని అర్హులైన వికలాంగుల కోరిక మేరకు వారి గృహాలలో పర్యటించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో అభాగ్యులకు మరియు వికలాంగులకు కూడా ఇండ్లు ఇవ్వకపోవడం అర్హత ఉన్న కూడా ఇల్లు ఇవ్వకుండా రాజకీయ కక్షకు పాల్పడుతున్నారని ఇకమీదటైనా వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఇండ్లు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. అదేవిధంగా కందివనం గ్రామానికి చెందిన పాండు మరియు మొగిలిగిద్ద గ్రామానికి చెందిన రాగుపురం ప్రశాంత్ లకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసు ద్వారా మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారుల గ్రామానికి వెళ్లి స్థానిక నాయకుల చేతుల మీదుగా అందజేశారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. కందివనం గ్రామంలో దూస మల్లేష్ చిన్న కుమారుడు ప్రమాదవశాత్తు ఇటీవలే కాలంలో చెరువులో పడి మృతి చెందిన కారణంగా వారి ఇంటికి వెళ్లి దూస మల్లేష్ కు మనోధైర్యం కల్పించారు. అలాగే గ్రామానికి 105 ఏండ్ల వికలాంగుల బాలమ్మ కలిసి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.అలాగే మొగిలిగిద్ద గ్రామానికి చెందిన ఆర్ఎంపి డాక్టర్ అంజయ్య వాళ్ల అక్క సత్యమ్మ ఇటీవల కాలంలో మరణించిన కారణంగా వారి నివాసానికి వెళ్లి అంజయ్యకు మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో కొందుర్గు జడ్పీటిసి తనయుడు రామకృష్ణ, మొగిలిగిద్ద మాజీ ఎంపీటీసీ రాధాకృష్ణ,కందివనం మాజీ సర్పంచులు శివ జ్యోతి, అమృనాయక్,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎలికట్ల శేరి శ్రీనివాస్ రెడ్డి,కంది వనం గ్రామ కమిటీ అధ్యక్షులు శంకరయ్య గౌడ్, కంటెస్టెంట్ సర్పంచ్ శివ శంకర్, నాయకులు గోపాల్ గౌడ్, అంజనేయులు,వెంకట్ రెడ్డి, కుర్వ పెంటయ్య, గుట్ట రాజు, అన్వారీ రాజు తదితరులు పాల్గొన్నారు.



## శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వాలి

**టీం డ్రైవర్ల సమ్మె కొనసాగుతున్నా పట్టించుకోని డిపో మేనేజర్ రీజనల్ మేనేజర్లు**

**సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,భద్రాచలం : లోకల్ గైడ్ :భద్రాచలం డిపో పరిధిలో ఉన్న టీం డ్రైవర్లు 84 మంది గత 8 రోజులుగా సమ్మె చేస్తున్నా ఆ డిపో మేనేజర్, రీజనల్ మేనేజర్ కాన పట్టించుకోలేని పరిస్థితి నెలకొన్నదని అన్నారు. ఆ సమస్యను పరిష్కరించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టీ యూ) రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరావు, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ అన్నారు. గత 8 రోజులుగా బస్టాండ్ లో విశ్రాంతి రూములో సమ్మె చేస్తున్న టీం దీక్షను సందర్శించి వారికి సంఘీభావం తెలియజేసారు. ఈ సంఘీభావానికి అధ్యక్షతగా భద్రాచలం ఏరియా అధ్యక్షుడు వైఎస్ రెడ్డి అధ్యక్ష వహించారు. గౌని నాగేశ్వరరావు, ముసలి సతీష్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ 84 మంది టీం డ్రైవర్లు వారి సొంతం కోసమో, వారి జీతాల కోసం సమ్మె చేయడం లేదని, అదనపు శ్రమ, అదనపు ప్రయాణం, డబల్ డ్రైవర్ల గురించి మాత్రమే సమ్మె చేస్తున్నారని, చిన్న సమస్యలను పరిష్కరించకుండా వారిని పక్కకు పెట్టడం సరైనది కాదని వారన్నారు. ఇదే ఆర్ ఎం కింద పని చేస్తున్న మిగతా డిపోలలో 613, 671 కిలోమీటర్ల కి మూడు మస్టర్లు ఇస్తుంటే, భద్రాచలం డిపో మాత్రం 628 కిలోమీటర్లు పోతున్న రెండు రోజుల మస్టర్ ఇస్తున్నారని, ఖమ్మం నుంచి వైజాగ్ పోయే బస్సుకి డబల్ డ్రైవర్ ఇస్తున్నారని, భద్రాచలం నుంచి వైజాగ్ పోయే డ్రైవర్కి సింగిల్ డ్రైవర్ ని ఇస్తున్నారని, ఇది ఎలా కరెక్టో ఆర్టీసీ యాజమాన్యం రీజనల్ మేనేజర్ చెప్పాలని అన్నారు. అదనపు శ్రమ వలన డ్రైవర్లు అనారోగ్యాల పాలై హాస్పిటల్స్ తిరగాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ప్రయాణికులను సురక్షంగా గమ్యాలకు చేర్చే ఆ డ్రైవర్లకు ఆరోగ్యం సురక్షంగా లేకుంటే ఎలా అని అన్నారు. సింగిల్ డ్రైవర్స్ తో అదనపు భారంతో పని భారం పెరుగుతుందని, మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని, రెస్ట్ లేకపోవడం వలన బాడి వీక్ అవుతుందని, దీనితో ఎక్కడ ప్రమాదం జరుగుతుందనే భయంతో మేము అనేకసార్లు ఆర్ డీఎం దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేదని, అందులో భాగంగానే ఇప్పటికే 8 మంది డ్రైవర్లు అనారోగ్యం పాలయన్నారని, మిగతా 78 మందికి ఆ ప్రమాదం రాకూడదని దాంతోటే వారు సమ్మెలోకి దిగారని, టీం డ్రైవర్లు వారు స్పష్టంగా తెలియజేసినా దున్నపోతు మీద వర్షం కురిసిన విధంగా డీఎం, ఆర్ఎంలు వ్యవహరించడం సరైనది కాదని ఈ సమస్యను పరిష్కరించకపోతే ఐ ఎఫ్ టీ యూ, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గా దశల వారి ఆందోళన చేస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యూ ఏరియా అధ్యక్షుడు వైఎస్ రెడ్డి ఉపాధ్యక్షులు, బర్ల రామకృష్ణ, నాయకులు సత్యనారాయణ, కేశ రవి, దేగల శంకర్, టీం డ్రైవర్లు పాల్గొన్నారు.

## పదవి విరమణ కేవలం ఉద్యోగానికే సేవలకు కాదు

**ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**

**మొగిలిగిద్ద పాఠశాలలో జనార్ధన్ రెడ్డి పదివి విరమణ మహోత్సవం**

**ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**




( లోకల్ గైడ్ షాద్ నగర్ )ఏ రంగంలోనైనా పదవి విరమణ సహజమని విరమణ కేవలం ఉద్యోగానికెనని వారి సేవలు సమాజా శ్రేయస్సుకు ఎల్లపుడు అందించాలని ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి.మొగిలిగిద్ద పాఠశాలలో ఉపాధ్యాయులు జనార్దన్ రెడ్డి పదవి విరమణ మహోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఉపాధ్యాయులు జనార్దన్ రెడ్డి గారికి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ సమాజ శ్రేయస్సులో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిదని వారు అందించిన సేవల ద్వారా అన్ని రంగాలకు నాణ్యమైన ఉద్యోగులను అందించడంలో ముఖ్యపాత్ర ఉపాధ్యాయులదేనని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తనయుడు రామక్రిష్ణ,మాజీ ఎంపిటిసి రాధాకృష్ణ,బీఆర్ఎస్ నాయకులు ఎలికట్ట శేరి శ్రీనివాస్ రెడ్డి మరియు మొగిలిగిద్ద పాఠశాల యాజమాన్యం, గ్రామ నాయకులు గుట్ట రాజు,అన్వారీ రాజు తదితరులు పాల్గొన్నారు

## బోను లో చిక్కిన చిరుత పులి



మహబూబ్ నగర్ జిల్లా సెప్టెంబర్ 15 (లోకల్ గైడ్):పాలమూరు పట్టణ కేంద్రం సమీపంలో ఉన్న ప్రజలకు కంటి మీద నిదుర లేకుండా చేస్తున్న చిరుత పులి సోమవారం ఉదయం 9:30 ప్రాంతంలో బోనులో చిక్కింది. జిల్లా కేంద్రం సమీపంలోని తిరుమల దేవుని గుట్ట వీరన్న పేట ప్రాంతంలో గత మూడు నెలలుగా జీవనం కొనసాగిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. రెండు ,మూడు రోజులకు ఒకసారి బయటకు వచ్చి పెద్ద పెద్ద గుండ్ల పై నిలబడి సేద తీరేది తీరుతూ ఉండటంతో అది చూసి తిరుమల దేవుని గుట్ట సమీపంలో ఉన్న ప్రజలు భయభ్రాంతులకు ఇన్నాళ్లు గురయ్యారు. అధిక వర్షాకాలం ఉండడంతో ఇండ్ల సమీపంలోకి రావడంతో ప్రజలు ఆందోళనకు గురైన ప్రజా ఆందోళనకు గురయ్యారు పులి వచ్చినప్పుడే అక్కడి వచ్చి పరిశీలించి చర్యలు చేపడతామని దాట డ్రోన్ కెమెరాతో నిఘా పెట్టిన ఫలితం లేకుండా పోయింది. మేకను పులికి ఆహారంగా మార్చి అటవీ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన బోను లోనే చిరుత చిక్కుకుంది. దీనితో జిల్లా బిక్కు బిక్కు మంటూ ప్రజలు భయం విడిచి హాయిగా సంతోషంగా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఫారెస్ట్ అధికారులు సహాయంతో పులిని పట్టుకోవడానికి ప్రయత్నం సోమవారం ఫలించింది.

## నడిగడ్డ తండా వాసులను ఇబ్బందులకు గురి చేయవద్దు

**-జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాతోత్ హుస్సేన్ నాయక్**




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): నడిగడ్డ తండా వాసులను సీఆర్పీఎఫ్, కస్టోడియన్ అధికారులు ఇబ్బందులకు గురి చేయరాదని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాతోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. సోమవారం శేరిలింగంపల్లి మండలంలోని నడిగడ్డ తాండాలో జిల్లా ఎస్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రజల రక్షణకే ప్రాధాన్యం ఇవ్వాలని, ఆస్తుల కోసం పేద ప్రజల ఇళ్లలోకి వెళ్లి భయ భ్రాంతులకు గురి చేయడం సరికాదని అన్నారు. రాజ్యాంగబద్ధమైన సంస్థగా జాతీయ ఎస్టీ కమిషన్ గిరిజనుల హక్కుల పరిరక్షణతో పాటు సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉందని వివరించారు. నడిగడ్డ తండాలోకి సీఆర్పీఎఫ్, కస్టోడియన్ అధికారులు లేదా సిబ్బంది ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రవేశించవద్దని ఆయన స్పష్టం చేశారు. వీలైతే నివాసాల హద్దులు గుర్తించి ఫెన్సింగ్ వేసి మిగిలిన స్థలాన్ని రక్షించాలన్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి నివేదికను వారంలోగా సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ..ఈ వేదిక సమస్యల పరిష్కారానికి తొలిమెట్టు అవుతుందని, కేంద్ర ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేస్తూ నడిగడ్డ తాండా వాసులకు అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కస్టోడియన్ అధికారి కమలేశ్, సీఆర్పీఎఫ్ అధికారి అమిత్ మిశ్రా, మాజీ ఎంపీ రవీందర్ నాయక్, జిల్లా ఎస్టీ వెల్ఫేర్ అధికారి కే.ఇ. రామేశ్వరి, రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నడిగడ్డ తాండా సమస్యల పరిష్కారానికి చర్యలు

**-పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ హామీ**




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): రంగారెడ్డి జిల్లా మియాపూర్ డివిజన్ పరిధిలోని నడిగడ్డ తాండాలో నెలకొన్న సమస్యలపై జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి సహా పలువురు అధికారులతో కలిసి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పర్యటించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ నడిగడ్డ తాండా, సుభాష్ చంద్రబోస్ నగర్, ఓంకార్ నగర్ కాలనీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రోడ్లు, డ్రైనేజి, నీటి సరఫరా, వీధిదీపాలు, బస్తీ దవాఖాన వంటి మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. తాండా చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి రక్షణ కల్పించే చర్యలు తీసుకుంటామని అన్నారు.సిఆర్ పిఎఫ్ సిబ్బంది ప్రజలకు ఇబ్బందులు కలిగించరాదని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ప్రతి ఒక్కరికి ఇండ్లు నిర్మించుకునేలా సహకారం అందిస్తామని చెప్పారు. తాండాలో హాస్పిటల్, స్మశానవాటిక, అసంపూర్తి రోడ్లు, డ్రైనేజి పనులను త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, జిహెచ్ఎంసి విభాగాల సిబ్బంది, సిఆర్పిఎఫ్ అధికారులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ ఓపెన్ మరియు చిల్డ్రన్ చెస్ పోటీలు

**చెస్ పోటీలలో పాల్గొన్న షాద్ నగర్ చెస్ అకాడమీ క్రీడాకారులు**

**గెలుపొందిన విద్యార్థులను అభినందించిన చెస్ అకాడమీ కోచ్ వానరసి జగన్**



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) హైదరాబాద్ లోని సికింద్రాబాద్ లాలాపేట్ లోని కార్తీక గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన తెలంగాణ ఓపెన్ రాపిడి చెస్ టోర్నమెంట్-2025 ఘనంగా నిర్వహించారు.ఈ టోర్నమెంట్ లో షాద్ నగర్ పట్టణానికి చెందిన షాద్ నగర్ చెస్ అకాడమీ కోచ్ వానరసి జగన్ అధ్యర్యంలో షాద్ నగర్ పట్టణానికి చెందిన చదరంగం క్రీడాకారులు పాల్గొన్నారు. అండర్ 08,10 , 12, 14 విభాగలో శ్రీ రామచంద్ర, శ్రీ హర్షిత్, సాత్విక్, కార్తికేయ, సిద్ధార్థ్ లక్ష్మణ్, ఆయుష్, అరవ్ సాయి,వేదాంష్ చందరగా క్రీడాకారులు అందరూ అద్భుతమైన ప్రదర్శన కనబర్చి మెరిట్ సర్టిఫికెట్ లు,గోల్డ్ మెడల్స్ సాధించారు.ఈ సందర్భంగా కోచ్ జగన్ మాట్లాడుతూ మెదడుకు పదును చేయాలంటే చెస్ ఆడాలని దీనితో జ్ఞాపకశక్తి పెరుగుతుందని పిల్లలు చురుకుగా తయారు అవుతారని తెలిపారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు శ్రీరామ్, చీఫ్ ఆర్బిటర్ చంద్రమౌళి,టోర్నమెంట్ చైర్మన్ సుజ్జయ్,శ్రీనివాస్ రావు, విదన్ రాజు,ఆర్బిటర్స్, చదరంగా క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మోడల్స్, సర్టిఫికెట్స్ అందజేత.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్). హైదరాబాద్లోని బొమ్మకు బాలయ్య గార్డెన్స్ లో విక్టరీ ఫోటోఖాన్ కరాటే అసోసియేషన్ దూ ఇండియా వారి ఆధ్వర్యంలో 29వ జాతీయస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు నల్గొండ పట్టణంలోని శాస్త్ర స్కూల్ లోని షావలిన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే ఇండియాకి చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్సీ, పీసీసీ ప్రెసిడెంట్ బి.మహేష్ గౌడ్, బిజెపి లీడర్ ఈటల రాజేందర్ మరియు టోర్నమెంట్ నిర్వాహకులు విక్టరీ ఫోటోఖాన్ ఫౌండర్ రంగు మల్లికార్జున్ గౌడ్ చేతుల మీదుగా గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ మరియు సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. గెలుపొందిన విద్యార్థుల పేర్లు :బాలుర సి గ్రూప్ కటాస్ విభాగంలో 1. కర్నాటి చాణక్య గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నారు. బాలుర ఈ గ్రూప్ కటాక్ష విభాగంలో 2. కంచనపల్లి అక్షయ్ గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నారు. శాస్త్ర స్కూల్ కరస్పాండెంట్ కత్తుల కిషోర్ కుమార్ జాతీయస్థాయిలో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి పోటీలలో పాల్గొంటూ మునుముందు మరెన్నో విజయాలు సాధించాలని, తమ శక్తి సామర్థ్యాలను మెరుగుపరుచుకోవాలని అన్నారు.శాస్త్ర స్కూల్ ప్రిన్సిపల్ కర్నాటి రమేష్ జాతీయస్థాయిలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ మునుముందు మరిన్ని విజయాలు సాధించాలని అన్నారు. కర్నాటి ప్రసన్న, కంచనపల్లి సుదర్శన్, కంచనపల్లి సంధ్య మరియు శాస్త్ర స్కూల్ స్టాఫ్ జాతీయ స్థాయిలో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. షావలిన్ ఫోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే ఇండియా ఫౌండర్ డైరెక్టర్ బ్లాక్ బెల్ట్ 7 డాన్ ఇండియా చీఫ్ ఇన్స్ట్రక్టర్ ఇండియా సీనియర్ ఎగ్జామినర్ నాంపల్లి కనకారావు మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ విద్యను అభ్యసించి మనోధైర్యాన్ని పెంచుకొని తమను తాము రక్షించుకునే విధంగా తయారు కావాలని కోరారు. అలాగే జాతీయస్థాయిలో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.

## అంగన్వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేసి కుట్రలు మానుకోవాలి.

### ప్రీ ప్రైమరీ అంగన్వాడీలకే ఇవ్వాలి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్). కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానంలో భాగంగా ప్రీ ప్రైమరీ స్కూలును ప్రవేశపెట్టి అంగన్వాడీ వ్యవస్థను పరోక్షంగా నిర్వీర్యం చేసే కుట్రను తిప్పి కొట్టాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్లగొండ పెద్ద గడియారం సెంటర్లో మంత్రి క్యాంప్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ, పి.ఎం.శ్రీ విద్యను అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించాలని, బోధనా బాధ్యత అంగన్వాడీ ఉద్యోగులకు కల్పించాలని,ఎఫ్ ఆర్ ఎస్ ను రద్దు చేస్తూ ఒకే ఆన్లైన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని,5 జి నెట్వర్క్ కలిగిన మొబైల్ ఫోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ మానిఫెస్ట్ లో పెట్టిన అంగన్వాడీల వేతనం 18 వేలు, పి.ఎఫ్.అమలు చేయాలని,ఐసిడిఎస్ మంత్రి హామీ ప్రకారం 24 రోజుల సమ్మె కాలం వేతనాలు ఇవ్వాలని,రిటైర్మెంట్ జి ఓ 8 ను సవరించి పెంచిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ తక్షణమే అమలు చేయాలని కోరారు 3 నెలల పీఆర్సీ, మినీ టీచర్స్ కు 11 నెలల ఏరియర్స్ చెల్లించాలని విజ్ఞప్తి చేశారు రిటైర్మెంట్ అయిన వాళ్ళకు 10 నెలల సిబిఈ బకాయిలు వెంటనే చెల్లించాలని,ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని కోరారు అంగన్వాడీ వ్యవస్థను పరోక్షంగా నిర్వీర్యం చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు అంగన్వాడి లా సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అందులో భాగంగా సెప్టెంబర్ 25 న చలో సెక్రటేరియట్ జరుగుతుందని ఎన్ని నిర్బంధాలు ఎదురైనా హైదరాబాద్ కు వెళ్లాలని పిలుపునిచ్చారు.అక్టోబర్ 8 న రాష్ట్ర వ్యాప్త సమ్మె,జిల్లా కేంద్రాలలో 5 కిలోమీటర్లు పాదయాత్రలు చేయాలని,17 నుండి ఫోన్లు అధికారులకు ఇచ్చేసి రిజిస్టర్స్ లో రాస్తూ ఆన్లైన్ సమ్మె నిర్వహించాలని రాష్ట్ర కమిటి నిర్ణయించినదాని అంగన్వాడీలంతా ఈ నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పొడిసెట్టి నాగమణి కార్యదర్శి బొందు పార్వతి వర్కింగ్ ప్రెసిడెంట్ కె విజయలక్ష్మి భువనగిరి జిల్లా కార్యదర్శి రమ, ఉపాధ్యక్షులు మణెమ్మ వివిధ ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు సునంద సైదమ్మ: ఫాతిమా ,సరితా, స్వప్న స్వరాజ్యం సముద్రమ్మ సుభాషిని సునంద ఎల్లమ్మ జానమ్మ సంధ్య సిఐటియు నాయకులు మల్లు గౌతమ్ రెడ్డి అవుట రవీందర్ లకపాక రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వస్త్ నారి స్వశక్తి పరివార్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




నిర్మల్ : లోకల్ గైడ్ : కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వస్త్ నారి స్వశక్తి పరివార్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. మహిళలకు రక్తహీనత, బిపి, థైరాయిడ్, టిబి, గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి నిపుణ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందించడమే ప్రధాన లక్ష్యమని వివరించారు. అలాగే, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 16 వరకు జరగనున్న పోషణ్ మా కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రత్యేక పోషకాహార కార్యక్రమాలు నిర్వహించి ఎనీమియా ముక్త నిర్మల్ సాధించాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఫేషియల్ రికగ్నైజేషన్ హాజరు విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని, ఉపాధ్యాయులు, విద్యార్థులందరూ వందశాతం హాజరు కావాలన్నదే తమ లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్న కళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షుని ఇంటిని ముట్టడించిన అంగన్వాడిలు



నిజామాబాదు ,లోకల్ గైడ్ :రాష్ట్రంలో అంగన్?వాడీలకు కనీస వేతనాలు అమలు చేయాలని సీఐటీయూ నాయకులు రమేష్ బాబు, నూర్జహాన్ డిమాండ్ చేశారు. నిజామాబాదు జిల్లా కేంద్రంలోని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఇంటిని సోమవారం అంగన్?వాడీ కార్యకర్తలు , యూనియన్ నాయకులు ముట్టడించారు .ఈ సందర్భంగా సిఐటియూ మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వానికి ఎన్నోసార్లు అంగన్వాడీల సమస్యలను వివరించామని, అయినా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. అంగన్?వాడీలను రెగ్యులరైజేషన్ చేయాలని, ప్రీ ప్రైమరీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రూ. 26వేల వేతనం ఇవ్వాలన్నారు. ప్రధానంగా ఎఫ్?ఆర్ఎస్ రద్దు చేయాలన్నారు. అనంతరం ఎన్టీఆర్ చౌరస్తాలో మానవహారం నిర్వహించడంతో పోలీసులు అంగన్?వాడీలను అరెస్టు చేశారు. కార్యక్రమంలో అంగన్?వాడీ యూనియన్ నాయకులు స్వర్ణ, చంద్రకళ, సందీపని, సుజాత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పాపిరెడ్డి కాలనీ అండర్‌పాస్, గోపీనగర్, నెహ్రూనగర్ -సమస్యలపై జోనల్ కమిషనర్ హేమంత్ బోరే?డ్ కు..రవి యాదవ్ వినతిపత్రం







శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 106వ డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీ అండర్‌పాస్ రైల్వే బ్రిడ్జ్, గోపీనగర్, నెహ్రూనగర్ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమంత్ బోరే?డ్, డిప్యూటీ కమిషనర్ వి. ప్రశాంతి లకు వినతిపత్రం సమర్పించారు. పాపిరెడ్డి కాలనీ అండర్‌పాస్ బ్రిడ్జ్ ఈ అండర్‌పాస్ మీదుగా రోజూ 40 నుండి 50 వేల మంది ప్రజలు ప్రయాణం చేస్తున్నారు. కానీ రోడ్డు పరిస్థితులు బాగా దెబ్బతినడం, వర్షాకాలంలో నీరు నిల్వ కావడం వల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లింగంపల్లి బ్రిడ్జ్ సర్కిల్ వద్ద తరచుగా ట్రాఫిక్ జామ్ అవుతోంది. పాఠశాలకు వెళ్ళే విద్యార్థులు, ఉద్యోగులు సమయానికి గమ్యస్థానానికి చేరుకోవడం కష్టంగా మారింది. గోపీనగర్, నెహ్రూ నగర్ సమస్యలు తాగునీటి సరఫరా తక్కువగా రావడం, డ్రైనేజీ పైపులు పూర్తిగా దెబ్బతినడం వల్ల మురికినీరు రోడ్లపై ప్రవహించడం, విద్యుత్ స్తంభాలపై దీపాలు లేకపోవడం, పాత వైర్లు తెగిపోయే ప్రమాదంలో ఉండటం వంటివి ప్రధాన సమస్యలుగా ప్రజలు చెబుతున్నారు. అండర్‌పాస్ వద్ద నిల్వ నీటిని తక్షణం తొలగించాలి, డ్రైనేజీ పైపులను పూర్తిగా మార్చాలి, నిత్యం సరిపడా తాగునీటి సరఫరా అందించాలి, విద్యుత్ స్తంభాలు, దీపాలను పునరుద్ధరించి, వైర్లను కొత్తవిగా ఏర్పాటు చేయాలి. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ..ప్రజల ప్రాథమిక సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వం యొక్క మొదటి బాధ్యత. ఈ సమస్యలు పరిష్కారం అయ్యే వరకు మేము ప్రజలతో కలిసి నిరంతరం పోరాటం చేస్తాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో కే.ఎన్.రాములు, మల్లేష్ ముదిరాజ్, స్వామీనాథ్, వెంకటరెడ్డి, ప్రభాకర్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్, గడ్డం శ్రీనివాస్, గంగాధర్ గౌడ్, సుమన్, నవీన్ గౌడ్, సాయి నందన్ ముదిరాజ్, వెంకటేష్ యాదవ్, పవన్, స్వామి, శ్రీశైలం యాదవ్, రాజు గౌడ్, వడ్డే శ్రీనివాస్, ప్రవీణ్ యాదవ్, శంకర్, మున్నా, దివ్య, నిరూప, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి డిప్యూటీ ఎమ్మార్వోకు వినతి.




మహబూబ్ నగర్ జిల్లా సెప్టెంబర్ 15 (లోకల్ గైడ్):నవాబు పేట మండల కేంద్రంలోని ఎమ్మార్వో ఆఫీస్ ముందు వికలాంగులకు 6000 రూపాయలు పెన్షన్ వృద్ధుల వితంతుల ఒంటరి మహిళలకు 4000 రూపాయల పెన్షన్ అమలు చేయాలని మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్వో ఆఫీసు ముందు ధర్నా చేయడం జరిగింది జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి ఇన్చార్జి జైపాల్ రెడ్డి, ఆధ్వర్యంలో ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో వికలాంగులకు 6000 రూపాయలు పెంచుతామని అదేవిధంగా వృద్ధుల వితంతులకు ఒంటరి మహిళలకు గీత కార్మికులకు 4000 రూపాయలు పెంచుతానని హామీ ఇవ్వడం జరిగింది ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు గడుస్తున్న వికలాంగుల సమస్యలను పరిష్కరించకుండా వికలాంగుల పై హామీలపై సోయి లేదన్న విషయం నాకు అర్థం అవుతుంది అదేవిధంగా ఇప్పటికైనా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి పింఛన్లు వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు రాష్ట్ర చేయడం అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు శాంతయ్య మాదిగ మండల అర్హులైన వికలాంగులు పాల్గొన్నారు.

## నల్లగొండ జిల్లాను టిబి రహిత మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దాలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి.

రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .( లోకల్ గైడ్).నల్గొండ జిల్లాను టీబి రహిత, మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపునిచ్చారు .ఒకరోజు నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం అయన మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నాల్గవ స్నాతకోత్సవంలో పాల్గొన్న అనంతరం, నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదీత్య భవన్లో జిల్లా అధికారులు, ప్రముఖ వ్యక్తులతో లతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుపై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ముందుగా రాష్ట్ర గవర్నర్ కు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ...... నల్గొండ జిల్లాలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని, జిల్లాలో వైటిపిఎస్, నీటిపారుదల, వైద్య ఆరోగ్య, విద్య ,జల్ జీవన్, ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ పథకం, సమగ్ర శిక్ష అభియాన్, భవిత కేంద్రాలు గ్రామ సడక్ యోజన, టి బి ముక్త్ భారత్, ఆయుష్మాన్ భారత్ ,గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీ, స్వచ్ఛభారత్, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం, గృహ నిర్మాణం, ఇందిరమ్మ ఇండ్లు, ఆబ జన జాతీయ యోజన, ఆది కర్మయోగి అభియాన్, తదితర పథకాలపై లెక్కలతో సహా వివరించారుజిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ జిల్లాలో శాంతి భద్రతల పై వివరాలను తెలియజేశారు.వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు లయన్ డిస్టిక్ గవర్నర్ మదన్ మోహన్, ఇండియన్ రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ డాక్టర్ పుల్లారావు, వైద్యులు జయప్రకాశ్ రెడ్డి,సామాజిక కార్యకర్త సురేష్ గుప్తా, కవి సగర్ల సత్తయ్య,దుశ్చర్ల సత్యనారాయణ,




రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కృష్ణ కాంత్ నాయక్, రైతు రాంరెడ్డి,పదవతరగతి జిల్లా టాపర్ విద్యార్థిని అమూల్య, హెచ్ఐవి పై పనిచేస్తున్న సంఘసంస్కర్త మేరీ తదితరులు వారు చేస్తున్న రంగాలకు సంబంధించిన వివరాలను రాష్ట్ర గవర్నర్ కు వివరించారు. జిల్లా అధికారులతో ముఖాముఖి సందర్భంగా జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాసులు జిల్లాలో టీబీ వ్యాధి నివారణకు తీసుకుంటున్న చర్యలు, చికిత్స, తదితర అంశాలను వివరించారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ క్షయ వ్యాధిని జిల్లాలో సమూలంగా నిర్మూలించేందుకు ఉన్న అడ్డంకులను అడిగి తెలుసుకున్నారు. ప్రజల్లో టీబీ పట్ల అవగాహన కల్పించాలని, క్షయ వ్యాధి నివారణకు సొసైటీలో అందరినీ భాగస్వామ్యం చేయాలని అన్నారు. ముఖ్యంగా నల్గొండ జిల్లాలో కవులు, కళాకారులు , రచయితలు వివిధ రంగాలలోని ప్రముఖులను టీబి ముక్త్ భారత్ లో భాగస్వాములను చేసి వారితో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి టీబిని పూర్తిగా నిర్మూలించేందుకు చర్యలు చేపట్టాలని నల్గొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డికి సూచించారు. టి బి నివారణలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న టీబి ముక్త్ భారత్ కార్యక్రమానికి భారత ప్రధాని సైతం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమం పై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని, గ్రామాలలో సర్పంచ్ లను చురుకుగా పాల్గొనే విధంగా చూడాలని ,కవులు, కళాకారులు, రచయితల ద్వారా సాంఘిక నాటకాలు, నాటికలు ,పద్యాలు,పాటల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించాలని ,టీబికి వ్యతిరేకంగా అందర్నీ భాగస్వాములు చేయాలని సూచించారు. అలాగే నల్గొండ జిల్లాలో గాంజా ఎక్కువ మొత్తంలో ఉందని తెలుసుకొని గాంజా నిర్మూలనలో సైతం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఈ రెండు అంశాలపై తో పాటు, మహిళా సాధికారతకు కృషి చేయాలని, ఈ కార్యక్రమాలలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయాలని చెప్పారు. కళాకారులు, కవులు, పర్యావరణవేత్తలు సైతం టీబీ ముక్తుభారత్ లో పనిచేయాలని కోరారు. విశ్వవిద్యాలయ వీసీలు మొదలుకొని కింది స్థాయి వరకు అందరూ భాగస్వాములు అయితే టీబి, మాదకద్రవ్యాలను పూర్తిగా నివారించవచ్చని, అప్పుడు నల్గొండ జిల్లాను టీబి, మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్ద వచ్చునిఅన్నారు.ముఖ్యమైన పథకాల అమలులో గ్రామీణ ప్రాంతాలలో ప్రత్యేకించి మారుమూల గిరిజన ప్రాంతాలపై ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. క్షేత్రస్థాయిలో చివరి మనిషి వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్ధి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ రంగాలలో పని చేస్తున్న ప్రముఖులు వారు సొసైటీకి ఏం చేయగలమో ఆలోచించాలని, ఈ విషయంపై ఎంపీ ప్రత్యేక శ్రద్ధ వహించాలని పునరుద్ఘాటించారు. నల్గొండ జిల్లాలో వైద్యం, ఆరోగ్యం, విద్య పథకాల అమలు పట్ల ఆయన జిల్లా యంత్రాంగాన్ని ప్రశంసించారు. అలాగే పోషణ అభియాన్ తో పాటు, ఇతర పథకాలు బాగా అమలు చేస్తుండడం పట్ల కితాబునిచ్చారు. పౌష్టికాహారం టి బి నివారణ, మాదకద్రవ్య నివారణ, తదితర పథకాలలో సమాజంలోని ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎంపీ రఘువీర్రెడ్డిలు రాష్ట్ర గవర్నర్ ను శాలువా,మేమేంటోతో సత్కరించారు. నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ సూచనల మేరకు నల్గొండ జిల్లాలో టీబి నివారణకు ముఖ్యుల సలహాలు తీసుకోవడమే కాకుండా, జిల్లా యంత్రాంగంతో కలిసి పని చేస్తామని అన్నారు. మిర్యాలగూడ ప్రాంతంలో ఆసియాలోనే అతి పెద్ద రైస్ మిల్లు ఇండస్ట్రీ ఉందని, దీనివల్ల వాతావరణ కాలుష్యం ,టీబి వంటి వ్యాధులు సోకడానికి ఆస్కారం ఉందని ,ఆ ప్రాంతంపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించి టీబి నివారణకు కృషి చేస్తామన్నారు. అలాగే పట్టణాలలో గాంజా వాడకం ఎక్కువగా ఉందని, దీనిని నివారించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి , మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, దేవరకొండ ఏసీపీ మౌనిక, డిఎఫ్ఓ రాజశేఖర్ ,రాష్ట్ర గవర్నర్ జాయింట్ సెక్రెటరీ భవాని శంకర్, జిల్లా అధికారులు, వివిధ రంగాల ప్రముఖులు , తదితరులు పాల్గొన్నారు.

## కొల్లాపూర్ నియోజక వర్గంలో ఇందిరమ్మ ఇండ్ల అవకతవకలపై ప్రత్యేక విచారణ కమిటీని ఏర్పాటు చేయాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం బాల నరసింహ

సిపిఐ జిల్లా కార్యదర్శి ఫయాజ్




నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ :పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని సిపిఐ ఆఫీసు నుంచి ఎంపీడీవో ఆఫీస్ వరకు ర్యాలీగా బయలుదేరి ఎంపీడీవో ఆఫీస్ ముందర ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ మరియు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ లు మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజక వర్గంలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అవకతవకలు జరిగాయని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కొంతమంది నాయకులు చెప్పిన వారికి మరియు ఇందిరమ్మ ఇళ్ళను కేటాయించారని అర్హులైన నిరుపేదలకు ఉండడానికి ఇల్లు లేనటువంటి వారిని పక్కన పెట్టి అధికార పార్టీ నాయకుల ఇష్టానుసారంగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయించడం సరైన పద్ధతి కాదని తక్షణమే కొల్లాపూర్ నియోజక వర్గంలో ప్రత్యేక విచారణ కమిటీని ఏర్పాటు చేసి ప్రతి గ్రామంలో పర్యటించి నిజమైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని లేనియెడల విడతల వారీగా పోరాటాన్ని ఉధృతం చేసి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి తదుపరి రాష్ట్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్తామని అన్నారు పేదలకు న్యాయం చేయడానికి చేయడానికి వెనుకడుగు వేసే ప్రసక్తి లేదని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు అవసరమైతే ముఖ్యమంత్రిని కూడా కలిసి కొల్లాపూర్ నియోజకవర్గం లో జరుగుతున్నటువంటి ఇందిరమ్మ ఇండ్ల అక్రమాలపై ఫిర్యాదు చేస్తామని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు టి నరసింహ, విజయుడు, యేసయ్య, మండల పార్టీ కార్యదర్శి బోల్లెద్దుల శ్రీను, జిల్లా సమితి సభ్యులు బండి లక్ష్మీపతి, బిజ్జ శ్రీను, కిరణ్ కుమార్, లక్ష్మీనారాయణ, టి మల్లయ్య, తందూరి వెంకటమ్మ బాలస్వామి, సాయిలు, లక్ష్మణస్వామి బండి కృష్ణయ్య రాధాకృష్ణ ఎస్ కృష్ణ జి వెంకటస్వామి ఎండి మస్జిద్ రాముడు సలేశ్వరం ఆంజనేయులు చెన్నయ్య రాజయ్య ఎండి యూసుఫ్ స్వామి, వివిధ గ్రామాల శాఖ కార్యదర్శులు వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## దరఖాస్తులు సత్వరం పరిష్కరించాలి



కామారెడ్డి,లోకల్ గైడ్ :ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 82 దరఖాస్తులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఆర్డీఓ వీణ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## హఫీజ్‌పేట్ ప్రభుత్వ పాఠశాల సందర్శన

-సమస్యల పరిష్కారానికి ముందడుగు




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): హఫీజ్‌పేట్ ప్రభుత్వ పాఠశాలని సోమవారం సందర్శించి, ఎప్పటినుంచో వివాదా స్పదంగా ఉన్న ప్రహరీ గోడ సమస్యపై సంబంధిత వ్యక్తులతో చర్చలు జరిపారు. దీనిపై వారు సానుకూలంగా స్పందించారు. త్వరలోనే పాఠశాల సమస్యలు తొలగి, మదినగూడ ప్రభుత్వ పాఠశాల తరహాలో స్థానిక సాఫ్ట్వేర్ కంపెనీలు, ప్రజా ప్రతినిధుల సహకారంతో అద్భుతంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్, యువ నాయకులు ధాత్రి గౌడ్, పాఠశాల ఇంచార్జ్, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఆరోగ్యంతోనే శక్తివంతమైన కుటుంబం సాధ్యము

కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్‌నాగర్ కర్నూల్ బాదావత్ సంతోష్

లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:కుటుంబంలోని మహిళా ఆరోగ్యంగా ఉన్నప్పుడే శక్తివంతమైన



కుటుంబం సాధ్యమవుతుందని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.సోమవారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వివిధ శాఖల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల సెప్టెంబర్ 17 వ తారీకు నుండి అక్టోబర్ 2 వ తారీకు వరకు" ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబ కార్యక్రమం " నాగర్ కర్నూల్ జిల్లాలో నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమం మహిళా ఆరోగ్యం కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామని, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో స్పెషలిస్ట్ వైద్య నిపుణులచే వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఈ వైద్య శిబిరములో అవసరమైన రక్త పరీక్షలు, నోటి క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, రక్తహీనత, క్షయ వ్యాధి, సికిల్ సెల్ అనీమియా రక్త పరీక్షలు నిర్వహిస్తారు. కంటి, ఈ ఎన్ టి, డెంటల్, సైక్రియాట్రిస్ట్ , జనరల్ మెడిసిన్ , చిన్న పిల్లల తదితర ప్రత్యేక వైద్య నిపుణులు వచ్చి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ముఖ్యంగా మహిళా శిశు సంక్షేమ శాఖ, డి ఆర్ డి ఏ, విద్యాశాఖ, ట్రైబల్, బిసి, ఎస్సి వెల్ఫేర్ సంక్షేమ శాఖల సహకారం ద్వారా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీ దేవ సహాయం, డి సి హెచ్ ఎస్ డాక్టర్ రామకృష్ణ, ఆర్ ఎం ఓ డాక్టర్ రవి శంకర్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి రాజగోపాల చారి, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు

## డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆదేశం




కామారెడ్డి,లోకల్ గైడ్ : కామారెడ్డి జిల్లాలో వారం రోజులుగా మళ్ళీ వర్షాలు కురుస్తున్నందున డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలు పగడ్బందీగా నిర్వహించేలా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా నేల చిత్తడిగా మారి, నీరు నిలవ ఉండడం ద్వారా దోమలు వృద్ధి చెంది డెంగ్యూ మలేరియా వ్యాధులు వ్యాపింపచేసే అవకాశం ఉన్నందున జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలు పగడ్వాందిగా నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి మురళిని ఆదేశించారు. అదేవిధంగా పారిశుధ్య కార్యక్రమాలను మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. జిల్లాలో గల అన్ని మున్సిపాలిటీలలో మున్సిపల్ కమిషనర్లు పారిశుధ్య కార్యక్రమాలను పగడ్బందీగా నిర్వహించాలని సూచించారు. రానున్న రెండు మూడు రోజులు జిల్లాలో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఇందిరమ్మ గృహాల నిర్మాణ ప్రగతిలో వేగం పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్, కామారెడ్డి ఆర్డిఓ వీణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇంజనీర్స్ డే .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్). మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా నల్లగొండ క్రెడయ్ చాప్టర్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే ను సోమవారం సముద్రా ఇన్ రెస్టారెంట్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ బండారు ప్రసాద్ మాట్లాడుతూ ఇంజనీర్లు ఆనాటి నుంచి ఈనాటి వరకు నైపుణ్యంతో కట్టిన ప్రాజెక్టులు, భవనాలు నేటి తరానికి నిదర్శనంగా కనిపిస్తున్నాయని, ప్రాజెక్టుల ద్వారా రైతులు ప్రజలు ఎన్నో ప్రయోజనాలు పొందుతున్నారని అన్నారు.




ఇంజనీర్లు సమాజంలో కీలకమైన పాత్ర పోషిస్తారని వాళ్ళు గణితం, సైన్స్ సూత్రాలను ఉపయోగించి సమస్యలను పరిష్కరిస్తారు. దీనివల్ల మన దైనందిన జీవితం సులభం, సురక్షితం అవుతుందని? ఇంజనీర్లు కొత్త పరికరాలు, యంత్రాలు, నిర్మాణాలను రూపొందిస్తారని. స్మార్ట్‌ఫోన్ల నుండి అంతరిక్ష నౌకల వరకు, ప్రతి ఆవిష్కరణ వెనుక ఇంజనీర్ల కృషి ఉంటుందని అన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఎదురయ్యే క్లిష్టమైన సమస్యలకు ఇంజనీర్లు ఆచరణాత్మక పరిష్కారాలను కనుగొంటూ కాలుష్యాన్ని తగ్గించడం, తాగునీటిని శుద్ధి చేయడం, రవాణా వ్యవస్థను మెరుగుపరచడం మౌలిక సదుపాయాల అభివృద్ధి: రోడ్లు, వంతెనలు, భవనాలు, ఆనకట్టలు వంటి మౌలిక సదుపాయాలను నిర్మించడంలో ఇంజనీర్లు కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. ఈ సందర్భంగా పబ్లిక్ హెల్త్ ఈ ఈ వెంకటేశ్వర్లు, ఇంజనీర్ నాంపల్లి మనోహర్ మున్సిపల్ ఏఈ దిలీప్ భార్గవ్, ఇంజనీర్లు ఏం రామారావు, అల్లి మల్లికార్జున్, ఆవుల శ్రీనివాస్, పృథ్వీరాజ్, బొడ్డుపల్లి సతీష్, అలుగుబెల్లి వేణుగోపాల్, మిట్టపల్లి సాయి సంతోష్ లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆమంచి రాజలింగం, దూదిపాల వెంకటరెడ్డి, సముద్రాల శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి,వంగాల అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## నల్లగొండ పట్టణం మర్రిగూడ లో గద్దపాటి జలంధర్ మృతి.

మహనీయుల ఆశయ సాధన

సేవా సంఘం ఆధ్వర్యంలో నివాళులు ,ఆర్థిక సహాయం,



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).స్థానిక నల్లగొండ పట్టణం 14వ వార్డు, మర్రిగూడ లో గద్దపాటి జలంధర్ అనే మాదిగ కులానికి సంబంధించిన యువకుడు మృతి చెందిన సందర్భముగా మహనీయుల ఆశయ సాధన సేవా సంఘం( మాస్ )పక్షాన రాష్ట్ర కన్వీనర్ పెరిక కరణ్ జయరాజ్ ఆధ్వర్యంలో మర్రిగూడ లోని వారి నివాసానికి వెళ్లి మృతదేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసి, జలంధర్ ఆత్మ శాంతించాలని ఆకాంక్షించారు .వారి యొక్క అంత్యక్రియల నిమిత్తము సంఘ పక్షాన ఆర్థిక సహాయం చేసారు. ఈ కార్యక్రమంలో మాస్ రాష్ట్ర కన్వీనర్ పెరిక కరణ్ జయరాజ్,జిల్లా అధ్యక్షులు కత్తుల జగన్ కుమార్ , నియోజకవర్గ అధ్యక్షులు చింతా శివరామకృష్ణ , బొజ్జ నరసింహ, బొజ్జ శ్రీను, బొజ్జయాదయ్య , ప్రేమ్ కుమార్ , జెర్రిపోతుల శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వీలినోస్తవమే వీరులకు నిజమైన వీర దండాలు

-కామ్రేడ్ పాలమాకుల జంగయ్య



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సభలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పాలమాకుల జంగయ్య పాల్గొని ప్రసంగించారు. నిజాం నిరంకుశ పాలన, భూస్వాముల అణచి వేతలకు వ్యతిరేకంగా జరిగిన




సాయుధ పోరాటం మట్టి మనుషుల తిరుగుబాటని, అది భూక్షేత్రం, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిందని గుర్తు చేశారు. ఈ పోరాట స్ఫూర్తితో శేరిలింగంపల్లిలో ప్రజా ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. అలాగే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు.ఈ సందర్భంగా సిపిఐ నాయకుడు రక్తపు నాగేష్ గౌడ్ ఏడవ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ రాష్ట్ర సమితి సభ్యులు పానగంటి పర్వతాలు, కే.చందు యాదవ్, కే.సుధాకర్, ఎస్. కొండలయ్య, ఎస్. నారాయణ, టి.వరలక్ష్మి, ఎస్.సురేష్, ఎస్.నరసమ్మ, చంద్రమ్మ, కృష్ణ, బంగారి రఘు, తదితరులు పాల్గొన్నారు.

# రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### ట్రాన్స్పోర్ట్ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి.

### సిఐటియు జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).సమాజ అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) నల్గొండ జిల్లా 4వ మహాసభ లిజిల్లా అధ్యక్షుడు పెంజర్ల సైదులు అధ్యక్షతన స్థానిక దొడ్డి కొమురయ్య భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వీరారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 12 లక్షల మంది రవాణా రంగ కార్మికులు సరుకు మరియు ప్రజా రవాణా చేయడంలో కీలక పాత్ర పోషిస్తూ సమాజాభివృద్ధికి దోహదం చేస్తున్నారని అలాంటి కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సవితి తల్లి ప్రేమ చూపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని దశాబ్ద కాలంగా పోరాడుతున్న ప్రభుత్వాలకు చీమకుట్టినట్టు కూడా లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం 2019 మోటార్ వాహన చట్టాన్ని తెచ్చి రవాణా రంగాన్ని కార్పొరేట్లకు అప్పజెప్పే కుట్ర చేస్తుందని అన్నారు. ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి చినపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రవాణా రంగ కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోని ప్రభుత్వాలు వారిపై భారాలు మోపడంలో అగ్రభాగాన ఉన్నాయని అన్నారు. డీజిల్ ,పెట్రోల్ ధరలు, స్పేర్ పార్ట్స్, ఫైన్స్,చాలాన్స్ పేరుతో కార్మికులను పీల్చి పిప్పి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్కడ ఉపాధి దొరకని యువత స్వయం ఉపాధి కోసం రవాణా రంగంలోకి వస్తే ఆర్టిఏ పోలీసులు వేధింపులతో సతమతమవుతున్నారని అన్నారు.రవాణా రంగ కార్మికుల సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాటాలు రూపొందించడం కోసం సెప్టెంబర్ 21న హైదరాబాద్ లో జరిగే ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. అనంతరం 21 మందితో నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పెంజర్ల సైదులు,కార్యదర్శిగా సిహెచ్ లక్ష్మీనారాయణ, కోశాధికారిగా భీమగాని గణేష్, ఉపాధ్యక్షులుగా మల్లు గౌతమ్ రెడ్డి,అద్దంకి నరసింహ,నాగటి జోసెఫ్, సహాయ కార్యదర్శులుగా పి,రాములు,వేముల వెంకటేష్,శంకర్, సోషల్ మీడియా కన్వీనర్ గా ఆదిమల్ల సుధీర్ తో పాటు మరో 9 మంది కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పోలె సత్యనారాయణ,జాల మారయ్య, సతీష్, తదితరులు పాల్గొన్నారు

## సమస్యల పరిష్కారం కోసం ఎన్నాళ్ళు తిరగాలి... పరిష్కరించండి సారు



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): మా వ్యవసాయ భూమి రెవెన్యూ రికార్డుల్లో తప్పులున్నాయి సరి చేయండని ఒకరు... మా భూమిలో ఓ బడా వ్యక్తి తప్పుడు పత్రాలు సృష్టించి కబ్జా చేశాడు పరిష్కరించాలని మరొకరు.... విద్యుత్ స్తంభాలు కిందికి వంగడంతో పాటు విద్యుత్ తీగలు కిందకు వేలాడి ప్రమాదాలను పొంచి ఉన్నాయి పరిష్కరించాలని ఇంకొకరు..... ఇలా ఇద్దరు కాదు ముగ్గురు కాదు చాలామంది బాధితులు రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో దరఖాస్తులతో మొరపెట్టుకున్నారు. ఒక్కొక్కరి బాధలు ఒక్కో రకంగా చెప్పుకుంటూ అధికారుల తీరును విమర్శిస్తూ తమ ఆవేదనను వెలగక్కారు. తమ సమస్యల పరిష్కారం కోసం తహసిల్దార్, ఆర్డిఓ, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ ఎన్నాళ్ళు తిరగాలి పరిష్కరించండి సారు అంటూ పలువురు బాధితులు అధికారులకు వినతిపత్రాలను సమర్పించి వేడుకున్నారు. గత ప్రభుత్వంలో భూముల రికార్డులను కొందరు అవినీతి అధికారులు, కబ్జాదారులు, పెట్టుబడిదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు రాజకీయ నాయకుల అండదండలతో కుమ్మక్కై కోట్ల విలువైన భూములను పేదల భూములను అస్థాగతం చేసుకొన్నారని పలువురు బాధితులు విమర్శించారు. తమ సమస్యలను ఒక్కొక్కరు లోకల్ గైడ్ దినపత్రిక ప్రతినిధికి చెప్పుకుంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన గుండు యశోద భర్త నర్సింలుకు చెందిన సర్వే నెంబర్ 306/ అ లో 23 గుంటల పట్టా భూమిని గతం లో ధరణి రికార్డు లో సోహెల్ జైన్ (మృతి చెందిన వ్యక్తి ) పేరును కొందరు అవినీతి అధికారులు రెవిన్యూ రికార్డ్ ల్లో నమోదు చేశారు. అతని కుమారుడు ముఖేష్ ఇప్పుడు ఆ భూమిని తన కబ్జా లో ఉంచుకొన్నాడు. వంశపారపర్యంగా వచ్చిన తన పట్టా భూమిని అధికారులు పరిశీలించి రికార్డులో తన పేరు నమోదు చేసి న్యాయం చేయాలని తహసిల్దార్ కార్యాలయంలో పలుమార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదని బాధితుల గూడూరు నరసింహ ఆవేదన వ్యక్తం చేశారు. తనకు న్యాయం జరుగుతుందని ఆశతో కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో దరఖాస్తు చేశానని తెలిపాడు. చేవెళ్ల మండలంలోని అంతరం గ్రామానికి చెందిన నాగారపు రామయ్య సర్వే నంబర్ 121 ఇ లోని ఎకరా 19 గుంటల పట్టా భూమి రెవిన్యూ రికార్డుల్లో కనిపించకుండా పోయిందని ఆ పట్టా భూమిని తిరిగి రెవెన్యూ రికార్డుల్లో చేర్చాలని తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసి ఏడాది అయినా అధికారులు రికార్డులను రికార్డులను సరిచేయకుండా పట్టించుకోవడంలేదని రామయ్య కుమారుడు మల్లికార్జున్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కలెక్టర్ ను కలిస్తే తహసిల్దార్ కార్యాలయంలో రికార్డులను సరిచేయాలని ఆదేశాలు ఇచ్చిన మండల స్థాయి అధికారులు గత ఏడాదిగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారే తప్ప పరిష్కరించడం లేదని వికలాంగుడైన మల్లికార్జున్ గౌడ్ విచారణ వ్యక్తం చేశాడు. కలెక్టర్ ని కలిసి తన గోడును వెళ్లబోసుకుందామని వచ్చానని తెలిపాడు. ఇంకా జిల్లా పరిధిలోని వివిధ మండలాలకు చెందిన అనేకమంది బాధితులు తమ సమస్యలను పరిష్కరించాలని ప్రజావాణిలో ఫిర్యాదులు చేశారు. మరి ఈ ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులకు పరిష్కారం ఏ విధంగా లభిస్తుందో, ఎన్ని రోజుల్లో పరిష్కారం అవుతాయో ఇక వేచి చూడాల్సిందే. రెవెన్యూ అధికారులు స్థానిక సమస్యలను ఎందుకు పరిష్కరించడం లేదు, ఆయా సమస్యల పరిష్కారంలో మీనా మేషాలు ఎందుకు లెక్కిస్తున్నారు అంత చిక్కని ప్రశ్నగా మిగిలింది. అయితే తహసిల్దార్ కార్యాలయాల్లో కిందిస్థాయి సిబ్బంది నుంచి పై అధికారుల వరకు చేతులు తడితే తప్ప సమస్యలు పరిష్కారానికి నేర్చుకోవడం లేదని పలువురు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ఆయా సమస్యలను పరిశీలించి, కింది స్థాయి అధికారుల తీరు తెన్నులను తెలుసుకొని పరిష్కరించాలని బాధితులు కోరుతున్నారు.



## బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని కలిసిన కేశంపేట మండల నాయకులు



లోకల్ గైడ్ కేశంపేట:భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నూతనంగా నియమితులైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుళ్ళ వీరేందర్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేసిన కేశంపేట మండలం నాయకులు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు జడ్పిటిసి మరియు ఎంపీటీసీ లు మరియు సర్పంచులు, వార్డు మెంబర్లు గెలిచే దిశగా కష్టపడి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పసుల నరసింహ యాదవ్ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు కంచుకోట మహేష్ రంగారెడ్డి జిల్లా సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కరెడ్ల నరేందర్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వికలాంగుల ను మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్).చేయుత పెన్షన్లన్నీ పెంచుతామని ఎన్నికల సందర్భంలో హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం నల్లగొండ ఎమ్మార్వో కార్యాలయం పెద్ద ఎత్తున పెన్షన్ దారులతో ముట్టడించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంఎస్పి నల్లగొండ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ, విహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పెరిక శ్రీనివాసులు మాదిగ మాట్లాడుతూ. ఎన్నికల సందర్భంలో రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు 6000 చేయూత పెన్షన్ దారులకు 4000 పెన్షన్ పెంచే ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తూ పెన్షన్లు తీసుకుంటున్న పెన్షన్ దారులను మోసం చేసిన రేవంత్ రెడ్డి ఇరవై నెలలు గడుస్తున్నా కూడా పెన్షన్ల మీద ఒక్కమాట కూడా మాట్లాడకుండా 60 లక్షల మంది పెన్షన్ దారులను మరియు కొత్తగా పెన్షన్ అప్లై చేసుకున్న పది లక్షల మందిని రేవంత్ రెడ్డి మోసం చేశారని అన్నారు. మోసం చేసిన ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని ఆయన ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి అర్హుడు కాదని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఒక మాట, ఎన్నిక అయిన తర్వాత ఒక మాటగా అబద్ధాల ముఖ్యమంత్రిగా చరిత్రలో రేవంత్ రెడ్డి నిలిచిపోతారని గుర్తు చేశారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఇచ్చిన కార్యచరణలో భాగంగా వికలాంగులు, చేయూత పెన్షన్ తీసుకునే పెన్షన్ దారులతో సోమవారం ఎమ్మార్వో కార్యాలయం ముట్టడించామని, ఈ పోరాటం ఇంతటితో ఆగిపోదని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకునే వరకు ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పైన పోరాటం కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు. వేలాదిమంది పెన్షన్దారులు రోడ్లపైకి వచ్చి పోరాటం చేస్తున్న కూడా రేవంత్ రెడ్డి నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆయన వైఖరి మార్చుకొని మానవత కోణంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఈనెల 20వ తారీఖున గ్రామ గ్రామాన నిరసన వ్యక్తం చేసి ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తామని హెచ్చరించారు. పెన్షన్లు పెంచకుండా మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై రానున్న స్థానిక ఎన్నికలలో పెన్షన్దారులు ఓటుతో తిరగబడతారని ఒక్క పెన్షన్ దారుడు కూడా కాంగ్రెస్కు అనుకూలంగా ఓటు వేయరని హెచ్చరించారు. ఇప్పటికైన ముఖ్యమంత్రి మొండి వైఖరి విడిచిపెట్టి 60 లక్షల మంది చేయూత పెన్షన్ దారులకు పెన్షన్లు పెంచి ఇవ్వాలని మరియు కొత్తగా పెన్షన్ కు దరఖాస్తు చేసుకున్నా పది లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నల్గొండ ఎమ్మార్వో కార్యాలయ అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎమ్మార్పీఎస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కురుపాటి కమలమ్మ,ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు మాసారం వెంకన్న మాదిగ, విహెచ్పిఎస్ జిల్లా నాయకులు చిలుముల జెలంధర్. బి విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు మచ్చ గిరి. బుర్ర నాగయ్య. నరేష్ చారి. నగేష్. విజయ్. నర్సింహా. ఇదయ్య. రమేష్. లక్ష్మి. రేణుక. బక్కమ్మ. రాములమ్మ. జనమ్మ. తదితరులు పాల్గొన్నారు.

## పోషణా మాసాన్ని పగడ్బందీగా నిర్వహించాలి



కామారెడ్డి ,లోకల్ గైడ్ : తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళలు పిల్లల వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణా మాసాన్ని పగడ్బందీగా నిర్వహించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు .మహిళాభివృది శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణా మాసం కార్యక్రమాన్ని కలెక్టర్ ఛాంబర్ లో సోమవారం నిర్వహించారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో 17 సెప్టెంబర్ నుండి అక్టోబర్ 16 వరకు నెల రోజుల పాటు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంటింటికీ న్యూట్రీషన్ పైన అవగాహన పెంచాలని చెప్పారు . గ్రామ స్థాయిలో అంగన్వాడీ టీచర్ లు మరియు ఆశ లు కలిసి పని చేయాలని చెప్పారు . మరియు గ్రామ సభ లో పోషకాహార మాసాన్ని నిర్వహించాలని సంబందిత అధియాకారులకు తెలియచేసారు . లోప పోషణ గల చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు. ఆరోగ్య శిభిరాలను నిర్వహించాలని సంబందిత అధికారులకు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, డీఈవో ,డీఆర్డీవో ,డీఎంహెచ్ఓ ,డిపిఆర్వో పోషణ్ అభియాన్ సిబ్బంది మరియ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దినోత్సవ వేడుకకు విస్తృత ఏర్పాట్లు కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



నిజామాబాద్, లోకల్ గైడ్ : ఈ నెల 17న నిర్వహించనున్న ప్రజాపాలన దినోత్సవ వేడుకకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో నిర్వహించనున్న ఈ వేడుకలను పురస్కరించుకుని సోమవారం కలెక్టర్ తన చాంబర్లో సంబంధిత శాఖల అధికారులతో సమావేశమై ప్రజా పాలన దినోత్సవం ఏర్పాట్లపై చర్చించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని అన్నారు. ముఖ్య అతిథితో పాటు ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు విచ్చేయనున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా ప్రజాపాలన దినోత్సవ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పక్కాగా పర్యవేక్షించాలని అన్నారు. వేదిక, సిటింగ్ ఏర్పాట్లు, తదితర వాటి



గురించి సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వం చాటుకున్న మేకలవీరన్న యాదవ్



(లోకల్ గైడ్ మహబూబాబాద్)కేసముద్రం మున్సిపాలిటీ పరది కేసముద్రం విలేజిలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ముదుసుల పద్మ వారి కుటుంబానికి టిపిసిసి ఓబిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్ ఒక క్వింటా బియ్యం కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కత్తెరశాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇచ్చారు, ఈ కార్యక్రమంలో కత్తెరశాల శ్రీనివాసు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక సహాయం చేశారని ,మృతుల కుటుంబాలకు ధైర్యం చూపడం తో పాటు అవసరమైన సహాయం చేస్తూ, కుల మత భేదాలు లేకుండా అన్ని కుటుంబాలకు వీరన్న యాదవ్ సహాయం చేస్తున్నాడు అని అన్నారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కీర్తి సురేందర్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాసాడి శ్రీనివాస్ ,ఇందిరమ్మ కమిటీ మెంబర్ సోష కండ్ల సుభాష్ రెడ్డి, బోళ్ల గట్టయ్య, మాజీ వార్డ్ మెంబర్ గుండు లక్ష్మీనారాయణ ,పెండ్యాల లక్ష్మణ్ ,మాజీ వార్డు మెంబర్ మేకల లచ్చుమ్మ,వెన్ను ఎల్లయ్య ,మూడుసుల నాగయ్య, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# యేసు క్రీస్తు సహవాస ప్రెసిడెంట్ గా పూజారి సాల్మన్ ఎంపిక

మండలం తహశీల్దార్ కి

శాలువాతో చిరు సన్మానం చేసిన చర్ల దైవజనులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,చర్ల : లోకల్ గైడ్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో నూతనంగా యేసు క్రీస్తు సహవాస కమిటీ ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు చర్ల మండలంలో ఉన్న దైవజనులు మండల తహశీల్దార్ కలిసి నూతనంగా ఏర్పడిన యేసు క్రీస్తు కమిటీ గురించి వివరించారు. అనంతరం కమిటీ సభ్యులంతా తహశీల్దార్ శ్రీనివాసరావు కి శాలంవాతో చిరు సన్మానం చేసారు. ఈ కమిటీ అంతా నెలకు ఒక పర్యాయం మండలంలో ఉన్న ప్రతి ఒక్కరు గురించి ప్రార్థన చేయడానికి, ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా శాంతి సమాధానాలతో ఉండాలని వారందరి కొరకు ప్రార్థిస్తామని ప్రెసిడెంట్ పూజారి సాల్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ పూజారి సాల్మన్, సెక్రెటరీ తెలం సొలోమోను, మను, గౌరవ సలహాదారులు వై లాజరస్ , కే బర్నబాస్, కమిటీలో ఉన్న సేవకులు సేవకురాలు పాల్గొన్నారు.

# సంఘం బలోపేతానికి సంఘ సభ్యులు అందరూ సమిష్టిగా కృషి చేయాలి.

కష్టేఫలిసుకి అనే చందముగా సంఘానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలి.

ఘనంగా రాష్ట్ర బ్రాహ్మణ సంఘం సమైక్య ప్రచార కార్యదర్శి గూడా జయరామ్ జన్మదినం వేడుకలు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంఘ సమాఖ్య ప్రచార కార్యదర్శి గూడా జయరాం జన్మదిన నీపురస్కరించుకొని రాష్ట్ర కార్యవర్గం వారికి ఘనంగా సత్కారం చేశారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు పోచంపల్లి రమణారావు మాట్లాడుతూ సంఘ బలోపేతానికి సంఘ సభ్యులందరూ సమిష్టి కృషిగా పని చేయాలనికష్టేఫలిసుఖి అనే చందముగాసంఘానికి మంచి పేరు ప్రఖ్యాతులుతీసుకురావాలనిసంఘ సభ్యులందరినీ కోరారు. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమైక్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి లక్ష్మీనరసింహారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కానాల శ్యామ్ సుందర్ రావు, రాష్ట్ర కోశాధికారి ఊరే ప్రసాదరావు రాష్ట్ర నాయకులు దేవులపల్లి అశోక్ కుమార్, తదితరులు గూడజయరాంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించి కేకు కట్ చేయడం జరిగినది. తనకు తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమైక్య సభ్యులు చేసినటువంటి సత్కార్యానికి అనే కానేక ధన్యవాదాలు గూడ జయరాం తెలిపినారు.

# ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి



రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్): ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్,సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమవేశ మందిరంలోనిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్, డీఆర్ఓ సంగీతతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగాస్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత జిల్లా అధికారులు సత్వర పరిష్కారానికిప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా, సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణికార్యక్రమంలో మొత్తం (33) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధితఅధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ శాఖ 25, ఇతర శాఖలకు 08, మొత్తం 33 దరఖస్తులు అందాయి.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్, జిల్లారెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధితఅధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యూరియాపై రైతులను రెచ్చగొడుతున్న బీఆర్ఎస్

బిజెపి నాయకులు యూరియాపై బాధ్యత మాట్లాడాలి.

జిల్లాలో ప్రస్తుతం యూరియా సమస్య లేదు.

యూరియాను బ్లాక్ మార్కెట్ కు తరలించిన,అధిక ధరలకు అమ్మిన కఠిన చర్యలు.

నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్) యూరియాపై బీఆర్ఎస్ నాయకులు రైతులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారని నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి విమర్శించారు.సోమవారం నల్గొండ లోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూరియాపై బీఆర్ఎస్ నాయకులు శవాల మీద పేలాలు ఏరుకుతిన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.



మిర్యాలగూడలో ఎమ్మెల్యే గన్మెన్ యూరియాను పక్కదారి వచ్చినట్లు వస్తున్న దానిలో నిజం లేదన్నారు. యూరియాను ఎలాంటి బ్లాక్ మార్కెట్కు తరలించలేదని వివరించారు. కుక్కడం రైతులకు అవసరం ఉంటే అక్కడికి ఎక్కువగా పంపించడం జరిగిందని వెల్లడించారు. వాస్తవాలు తెలుసుకోకుండా కేటీఆర్ కూడా దీనిపై మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. చైనాతో గతంలో దెబ్బతిన్న సంబంధాల వల్ల యూరియా పంపిణీలో ఆలస్యం జరిగిందని, ప్రస్తుతం సంబంధాలు మెరుగుపడటం వలన యూరియా భారత్ కు కావాల్సినంత దిగుమతి అవుతుందని క్లారిటీ ఇచ్చారు. గత 15 రోజుల క్రితం జిల్లాలో యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడిన విషయం వాస్తవమేనని, ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదని స్పష్టం చేశారు. యూరియా కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పంపిణీ చేస్తుందని వివరించారు. దీనిపై తాము కేంద్ర ప్రభుత్వాన్ని నిందించడం లేదని, బీజేపీ నాయకులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. యూరియాపై బీఆర్ఎస్, బిజెపి నాయకులకు అనుమానాలు ఉంటే కలెక్టర్ ను కలిసి తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతులకు యూరియాను సరఫరా చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. జిల్లాలో 5.68 లక్షల ఎకరాలలో పత్తి, 5.38 లక్షల ఎకరాలలో వరి పంటను సాగు చేస్తున్నారని అన్నారు. గతంలో కంటే ఎక్కువగానే సాగు విస్తీర్ణం పెరిగిందని వెల్లడించారు. రబీ సీజన్ లో ఎరువులకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. గత సంవత్సరం జిల్లాలో 57 వేల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేయగా, ఈసారి ఇప్పటివరకు 61 వేల మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రావడం జరిగిందని తెలిపారు. బుధవారం వరకు యూరియా పూర్తిస్థాయిలో జిల్లాకు సరఫరా అవుతుందని రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు.లిజిల్లాలో యూరియాను బ్లాక్ మార్కెట్ కు తరలించిన, అధిక ధరలకు విక్రయించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పీడీ యాక్ట్ లు కూడా నమోదు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎంపీ హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, నల్లగొండ మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, వంగాల అనిల్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,గాదరి రవి తదితరులు పాల్గొన్నారు.,

# నానో యూరియాతో అధిక లాభాలు.

- జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం.- పెద్దేముల్ సొసైటీ ఆకస్మిక తనిఖీ.




లోకల్ గైడ్/తాండూర్: నానో యూరియాతో రైతులకు అధిక లాబలుంటాయని వికారాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం తెలిపారు.ఆదివారం పెద్దేముల్ మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నానో యూరియాతో పర్యావరణ పరిరక్షణతో పాటు, నేల యొక్క సారవంతం మెరుగుపడుతుందని అన్నారు. నానో యూరియాలో అనేక ప్రయోజనాలు ఉన్నాయని, రైతులు తప్పకుండా నానో యూరియాను వినియోగించుకోవాలని సూచించారు. అంతె కాకుండా, పంటలు అధిక దిగుబడికి తోడ్పడుతుందని అన్నారు.నానో యూరియా టెక్నాలజి ఆధారంగా తయారైన ద్రవ ఎరువు పంటలకునత్రజనిని అందిస్తూ పంట దిగుబడి నాణ్యతను మెరుగుపరచేందుకు తోడ్పడుతుందని తెలిపారు.నానో యూరియా తక్కువ పరిమాణంలో ఎక్కువ ప్రయోజనాలిస్తుందన్నారు. సేంద్రియ ఎరువులకు సమానంగా నానో యూరియా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో పవన్ పీతం, మేనేజర్ మురళీ,సిబ్బంది పెంటప్ప, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయికి ఎంపికైన తుర్కపల్లి విద్యార్థిని



తుర్కపల్లి, సెప్టెంబర్ 15 (లోకల్ గైడ్)వలిగొండ మండలం పులిగిల్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అండర్ 14 కబడ్డీ బాలికల విభాగంలో తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన తలారి హెన్న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, ఫిజికల్ డైరెక్టర్ మల్లం చంద్రమౌళి ఆమెను అభినందించారు . ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ మంచి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి రాష్ట్రస్థాయికి ఎంపికవ్వాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా అవసరమని అన్నారు.

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్ చే బహుమతుల ప్రధానం



నిజామాబాదు ,లోకల్ గైడ్ :ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ టి .వినయ్ కృష్ణా రెడ్డి సోమవారం బహుమతులు ప్రధానం చేశారు . యూత్ ఫెస్ట్ 2025 లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా నిజామాబాదు లోని జిల్లా స్థాయి లో గత నెల 25వ తేదీన గిరిరాజ్ డిగ్రీ కాలేజీలో 5 రెడ్ రన్ ఏర్పాటు చేశారు . కళాశాల బాలుర విభాగంలో గిరిరాజ్ గవర్నమెంట్ కాలేజీ తరపున సిద్ధార్థ్ మొదటి స్థానం (1000 క్యాష్ ప్రైజ్), బాలాజీ రెండవ స్థానం (500 క్యాష్ ప్రైజ్ )లు కైవసం చేసుకున్నారు. అలాగే బాలిక ల విభాగంలో శ్రీవర్ధిని గిరిరాజ్ కాలేజ్ మొదటి స్థానం (1000 క్యాష్ ప్రైజ్) అలాగే సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళ డిగ్రీ కాలేజ్ లో చదువుతున్న విద్యార్థి అఖిల ద్వితీయ స్థానం (500క్యాష్ ప్రైజ్ )గెలుపొందారు. అలాగే గత నెల 23వ తేదీన బోర్గం( పి )హై స్కూల్ నందు నిర్వహించిన క్విజ్ పోటీల లో ముబారక్ నగర్ కు చెందిన జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు దీక్షిత మరియు గంగోత్రి మొదటి స్థానం (1000 క్యాష్ ప్రైజ్) , అలాగే కుమార్ గల్లికి చెందిన గవర్నమెంట్ హై స్కూల్ విద్యార్థినిలు మహేక్ ఫిర్దోస్ , మరియు లావణ్య రెండవ స్థానం (500 క్యాష్ ప్రైజ్) ను పొందారు. జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణ రెడ్డి గారు మరియు అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు అంకిత్ గార్ల చే సర్టిఫికెట్స్ ,మెడల్స్ మరియు క్యాష్ ప్రైజ్ తో విద్యార్థిని విద్యార్థులను సత్కరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ ఏ . కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలినా చొంగుతూ మావి, డిఆర్డిఏ పిడి సాయాగౌడ్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. రాజ శ్రీ , జిల్లా టీబి నియంత్రణ అధికారి. డా. దేవి నాగేశ్వరి , జిల్లా విద్యాధికారి అశోక్ , డి హెచ్ ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు ,డిపిఎం సుధాకర్ , టీబీసీవో రవి గౌడ్, నవీన్,పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలపై వేధింపులు, హింసాత్మక చర్యలను నివారించడానికి కృషి చేయాలి -

జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మంజుదార్



రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ) మహిళలపై వేధింపులు, హింసాత్మక చర్యలను నివారించడానికి తమ వంతు సహకారం అందించాలని సంబంధిత అధికారులను జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మంజుదార్ ఆదేశించారు.సోమవారం సైబరాబాద్ పోలీసు కమిషనర్ కార్యాలయంలో జాతీయ మహిళా కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా జన్ సున్వాయ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ మహిళా కమిషన్ సభ్యులు డా.అర్చన మంజుదార్ పాల్గొన్నారు. 'జన సునవాయి' పేరుతో సైబరాబాద్ పోలీసు కమిషనర్ కార్యాలయ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన వినతుల స్వీకరణ కార్యక్రమంలో బాధిత మహిళలు అందించిన పలు ఫిర్యాదులను ఆమె పరిశీలించి, వివిధ రకాల సమస్యలతో సతమతమయ్యే బాధిత మహిళలకు అధికార యంత్రాంగం అండగా నిలవాలని జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చనా మజుందార్ పేర్కొన్నారు. వారు అందించే వినతులు, పోలీసు కేసుల విషయంలో చొరవ చూపాలని, పరిపాలనాపరమైన, న్యాయపరమైన సేవలను స్నేహపూర్వక వాతావరణంలో అందించాలన్నారు. క్లిష్టమైన పరిస్థితుల్లో భరణం వచ్చేలా, స్వయం ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముందుగా బాధితుల సమస్యలను అర్చనా మజుందార్ విన్నారు. కేసు పూర్వాపరాలను,తాజాస్థితి, ఇప్పటి వరకు తీసుకున్న చర్యల గురించి సంబంధిత పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. సుదీర్ఘంగా పెండింగ్‌లో ఉన్న అంశాలపై అధికారులు మరింత చొరవ చూపాలని సూచించారు. రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్ జిల్లాలకు చెందిన మహిళలు 56 వినతులను ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు సంబంధించిన కేసులను పెండింగ్లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని జాతీయ మహిళా కమిషన్ సభ్యులు ఆదేశించారు. పోలీస్ కమిషనరేట్ల పరిధిలోని 56 పెండింగ్ కేసులను పరిష్కరించడం జరిగిందన్నారు. గృహహింస కేసులకు సంబంధించి పోలీసులు నిర్లక్ష్యం వహించద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ళ శారద, డిఎస్పిలు, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, సంబంధిత అధికారులు పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి భవన నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలి

కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



నిజామాబాద్, లోకల్ గైడ్ : జిల్లాలో అంగన్వాడి కేంద్రాలకు నూతనంగా మంజూరైన భవన నిర్మాణాలను వెంటనే చేపట్టాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్సు హాల్ లో సోమవారం సాయంత్రం మహిళా, శిశు సంక్షేమ శాఖ పనితీరుపై కలెక్టర్ సమీక్ష జరిపారు. అంగన్వాడి కేంద్రాల నిర్వహణ, అందుబాటులో ఉన్న సదుపాయాలు, సమకూర్చాల్సిన వసతులు తదితర అంశాలపై చర్చించి, ఐ.సీ.డీ.ఎస్, ఇంజినీరింగ్ విభాగాల అధికారులకు సూచనలు చేశారు. జిల్లాలో 1501 అంగన్వాడి కేంద్రాలకు గాను, 494 కేంద్రాలకు సొంత భవనాలు ఉన్నాయని, 610 అద్దె భవనాలలో కొనసాగుతున్నాయని, మరో 397 కేంద్రాలు అద్దె చెల్లించే అవసరం లేకుండా వివిధ భవనాలలో నిర్వహించబడుతున్నాయని జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బీ కలెక్టర్ దృష్టికి తేగా, నూతనంగా మంజూరైన అంగన్వాడి భవనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను కలెక్టర్ ఆదేశించారు. భవన నిర్మాణాల కోసం అవసరమైన స్థల సేకరణ కోసం మండల తహసిల్దర్లను సంప్రదించి త్వరితగతిన ఈ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. అన్ని కేంద్రాలలో




తాగునీరు, టాయిలెట్స్, విద్యుత్ వంటి వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కొత్తగా చేపట్టాల్సిన నిర్మాణాలు, సదుపాయాల కల్పన, మరమ్మతు పనులను తక్షణమే ప్రారంభించి, సకాలంలో పూర్తయ్యేలా, నాణ్యతతో పనులు జరిగేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. పోషణ్ అభియాన్ ను సమర్థవంతంగా అమలు చేస్తూ చిన్నారులు, గర్భిణీలు, బాలింతల ఆరోగ్యాల పరిరక్షణకు పాటుపడాలని హితవు పలికారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, డీడబ్ల్యూఓ రసూల్ బీ, పంచాయతీరాజ్ అధికారి శంకర్, ఆర్.డబ్ల్యూ.ఎస్ డీ.ఈ రాకేష్, సీడీపీఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## పోషణ మాసం కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలి

### కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



నిజామాబాద్, లోకల్ గైడ్ : పిల్లల పెరుగుదలకు, పోషణ లోపం తగ్గించుటలో, బరువు లోపం లేకుండా పోషక ఆహారాలను అందించుటలో ప్రతి ఒక్కరు బాధ్యతగా, నిజాయితీగా పని చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 17 నుండి చేపట్టనున్న పోషణ మాసం కార్యక్రమాన్ని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని మినీ కాన్ఫరెన్సు హాల్ లో సోమవారం సాయంత్రం కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. పోషణ మాసం కార్యక్రమాల అమలు తీరును సమీక్షించి, అధికారులకు సూచనలు చేశారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ నెల 17 నుండి అక్టోబర్ 16 వరకు నిర్వహించనున్న పోషణ మాసంలో భాగంగా రక్తహీనత, పౌష్టిక ఆహార లోపం పట్ల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. చిన్న పిల్లలు, మహిళల్లో పోషకాహార లోపాన్ని గుర్తించి పరిష్కరించడమే పోషణ మాసం ముఖ్య ఉద్దేశ్యమని గుర్తు చేశారు. చక్కర, నూనె, ఉప్పు మోతాదుకు మించి వాడకుండా జాగ్రత్తలు సూచించాలన్నారు. జిల్లాలోని ప్రతి అంగన్వాడీ కేంద్రం ద్వారా పిల్లలలో ప్రస్తుతం వారు ఎంత బరువు కలిగి ఉన్నారు, వాస్తవంగా ఉండాల్సిన బరువు ఎంత అనే వివరాలను నమోదు చేయాలని, పిల్లల్లో రక్తహీనత రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. అంగన్వాడీ టీచర్లు, సహాయకులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎమ్ లు, పంచాయతీ కార్యదర్శులు, వార్డ్ ఆఫీసర్లు, మెడికల్ ఆఫీసర్లు సమన్వయంతో పని చేయాలని సూచించారు. గ్రామ సభ లో పోషకాహార మాసాన్ని నిర్వహించాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకునేలా విస్తృత స్థాయిలో అవగాహన సమావేశాలు నిర్వహించాలని అన్నారు. రక్తహీనత, అధిక బరువు వల్ల కిషోర బాలికలలో వచ్చే సమస్యలపై అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామస్థాయిలో అధికారులందరు సమన్వయంతో పోషణ లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన ఆరోగ్య పరీక్షలు నిర్వహించి సరైన, పోషకాహార పద్ధతులు, త్రాగునీరు, పరిశుభ్రత , టీకాల గురించి అవగాహన కల్పించాలని, ఆరోగ్య సలహాలు సూచనలు అందిస్తూ చిన్నారులు పోషణ లోపం బారిన పడకుండా వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేలా అంకితభావంతో కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, డీఆర్డీఓ సాయాగౌడ్, డీడబ్ల్యుఓ రసూల్ బీ, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, డీఈఓ అశోక్, ఐ.సి.డీ.ఎస్ సీడీపీఓ లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట మున్సిపాలిటీ నూతన ఇన్చార్జి కమిషనర్ గా ఎస్ సమ్మయ్య

### - గతంలో కమిషనర్ గా పనిచేసిన సుధీర్ బాబు సచివాలయంలో సెక్షన్ ఆఫీసర్ గా పదోన్నతి



వరంగల్ (లోకల్ గైడ్ ) : వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీ నూతన కమీషనర్ గా ఎస్. సమ్మయ్య సోమవారం రోజున పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో కమిషనర్ గా బాధ్యతలు నిర్వహించిన సుధీర్ బాబు బదిలీలో భాగంగా హైదరాబాద్ సచివాలయంలో సెక్షన్ ఆఫీసర్ గా పదోన్నతి రావడంతో వెళ్ళిపోయారు. దీంతో వరంగల్ నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ గా పని చేస్తున్న సమ్మయ్యను అదనంగా ఈ బాధ్యతలను అప్పగిస్తూ తెలంగాణ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమీషనర్ టి. కె. శ్రీదేవి ఉత్తర్వులు జారీ చేశారు.

## ఏకలవ్య పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే జారే



భద్రాద్రి కొత్తగూడెం అశ్వారావుపేట : లోకల్ గైడ్ : నియోజకవర్గ పరిధిలోని ములకలపల్లి మండలం మూకమామిడి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యా విధానం విద్యా వసతులు ఉపాధ్యాయుల పనితీరు మధ్యాహ్న భోజనం తదితర అంశాలను స్వయంగా పరిశీలించారు. ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారికి నాణ్యమైన విద్య అందించి మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల విషయంలో చిన్నపాటి అలసత్వం కూడా వహించరాదని సిబ్బందిని ఆదేశించారు. పాఠశాలలో ఉన్న చిన్నపాటి లోపాలను వెంటనే సరిచేసేలా సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మంచి భవిష్యత్తు కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఇందుకోసం ఎప్పటికప్పుడు తన పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అనుచరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మూడో రోజు కొనసాగుతున్న గాలింపు చర్యలు






భద్రాద్రి కొత్తగూడెం అశ్వారావుపేట : లోకల్ గైడ్ : మండల పరిధిలోని కావడిగుండ్ల వాగులో శనివారం ఇద్దరు మహిళలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం పూచికపాడు గ్రామానికి చెందిన పాలడుగుల చెన్నమ్మ(50), పచ్చిశాల వరలక్ష్మి(55) లు కూలి పనులు ముగించుకొని వాగు దాటుతుండగా వరద తాకిడికి కొట్టుకుపోయిన విషయం తెలిసిందే. ఆదివారం అనంతారం చప్టా వద్ద చెన్నమ్మ మృతదేహం లభించింది. వరలక్ష్మి ఆచూకీ మాత్రం లభించలేదు. తహశీల్దార్ రామకృష్ణ, సీఐ నాగరాజు, ఎస్ఐ యయాతి రాజు ఆధ్వర్యంలో వరలక్ష్మి మృతదేహం కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

## కన్నాయిగూడెం గ్రామ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి

### ....ఎంపీడీవో కు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఫిర్యాదు



భద్రాద్రి కొత్తగూడెం అశ్వారావుపేట : లోకల్ గైడ్ : మండల పరిధిలోని ఏజెన్సీ గ్రామం కన్నాయిగూడెం గ్రామ కార్యదర్శి పై తగు చర్యలు తీసుకోవాలని, విధులు నుండి తొలగించిన పంచాయతీ కార్మికురాలు సోడెం రాజమ్మను వెంటనే విధుల్లో నియమించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అశ్వారావుపేట మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎంఎల్ మాస్ లైన్ నాయకులు కంగాల కల్లయ్య, వాసం బుచ్చిరాజు లు మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ గ్రామం అయినటువంటి కన్నాయిగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి శోభన్ బాబు విధుల్లో చేరిన సంవత్సరకాలం నుండి అనేక అవినీతి అక్రమాలకు పాల్పడటమే కాకుండా గ్రామపంచాయతీ కార్మికులను అనేక రకాలుగా వేధిస్తున్నాడని, నిష్పక్షపాతంగా ప్రజలకు సేవలు అందించాల్సిన గ్రామ కార్యదర్శి అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో పనిచేస్తూ ప్రజలకు ఏ అవసరం ఉన్నా డబ్బులు గానీ, నాటు కోళ్లు గాని ఏదో ఒకటి సమర్పించకుండా పని కావడం లేదని, ఆధార్ కార్డుల కోసం అప్లికేషన్ పై సంతకం చేయాలన్నా, కళ్యాణ లక్ష్మి అప్లికేషన్ పై సంతకాలు చేయాలన్నా, ఎటువంటి పనికైనా సరే లంచం ఇవ్వకుండా పని జరగటం లేదని, ఇప్పటికే గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఐదు గ్రామాలలో పారిశుద్ధ్యం, మంచినీటి సౌకర్యం, వీధిలైట్లు ఇలా అనేక రకాల సమస్యలతో ప్రజలు సతమతమవుతున్న పట్టించుకునే పరిస్థితి లేదని, ఇలా చెప్పుకుంటే పోతే అనేక సమస్యలతో కన్నాయిగూడెం గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్యలను పరిష్కరించాల్సిన గ్రామ కార్యదర్శి చేతివాటం ప్రదర్శిస్తూ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని, గ్రామపంచాయతీలో 12 సంవత్సరాల నుండి పనిచేస్తున్న సోడెం రాజమ్మ అనే పంచాయతీ కార్మికురాలని విధుల నుండి తొలగించి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, పంచాయతీ కార్యదర్శి విధులకు సక్రమంగా హాజరు కాకుండా, ప్రజలకు అందుబాటులో లేకుండా అసౌకర్యాన్ని కలిగిస్తున్నారని, పంచాయతీ కార్మికులకు సైతం జీతాలు చేయాలంటే లంచం ఇస్తే కానీ పనిచేయని పరిస్థితి దాపురించిందని, కావున అనేక అక్రమాలకు పాల్పడుతున్న పంచాయతీ కార్యదర్శి శోభన్ బాబు పై తగు చర్యలు తీసుకొని పంచాయతీ కార్మికురాలుగా విధులు నుండి తొలగించిన సోడెం రాజమ్మను తిరిగి విధుల్లో నియమించాలని, వెంటనే కన్నాయిగూడెం గ్రామ కార్యదర్శి అక్రమాలపై గ్రామపంచాయతీలో సమగ్ర విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ మాస్ లైన్ నాయకులు కంగాల కల్లయ్య, వాసం బుచ్చిరాజు, పంచాయతీ కార్మికులు సింగరాజు సోడెం రాజమ్మ పాల్గొన్నారు.

## పిజి ప్రవేశ పరీక్షల్లో వ్యవసాయ కళాశాల విద్యార్థులకు ఉత్తమ ర్యాంకులు

















భద్రాద్రి కొత్తగూడెం అశ్వారావుపేట : లోకల్ గైడ్ : స్థానిక వ్యవసాయ కళాశాల విద్యార్థులు, జులై లో భారతీయ వ్యవసాయ పరిశోదన మండలి (ఐకార్) నిర్వహించిన అఖిల భారత ప్రవేశ పరీక్ష (ఏఐఈఈ) (పీజీ)-2025 పలు విభాగాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించారని, దాదాపు 50 మంది విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్ష రాయగా, అధిక శాతం విద్యార్థిని విద్యార్థులు వివిధ విభాగాల్లో మంచి ప్రతిభను కనబరిచారని వ్యవసాయ కళాశాల సిబ్బంది తెలియ చేశారు. కళాశాల లో ని ఐకార్, జెఆర్ఎఫ్ శిక్షణ బృందం వారి ఆద్వర్యంలో నిర్వహించిన వివిధ అతిథి ప్రసంగాలు, పూర్వ విద్యార్తులతో చర్చ గోష్టి ఈ పరీక్ష తయారీ లో ఎంతో దోహదపడ్డాయని తెలిపారు. కళాశాలలో తాము నేర్చుకున్న పాఠ్యాంశాలు, క్షేత్ర స్థాయిలో పంటలు పండించినపుడు, వారు నేర్చుకున్న విషయాలు పరీక్ష తయారీకి ఎంతగానో ఉపయోగపడ్డాయని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డా జె హేమంత కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ విద్యార్థులు ఉన్నత స్థాయి ప్రవేశ పరీక్షలు, ఇతర ప్రభుత్వ ప్రవేశ పరీక్షల తయారీకి అన్నీ సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. కృషి, పట్టుదల, చిత్తశుద్ధి ఉండి ప్రణాళిక బద్ధమైన కార్యాచరణను పాటిస్తే ప్రతి విద్యార్థి వారు అనుకున్న లక్ష్యాన్ని సాదిస్తారని ఆయన పేర్కొన్నారు. ర్యాంకులు సాదించిన విద్యార్థిని విద్యార్థులు కళాశాల లోని ఇతర

| సి.నెం | విద్యార్థి పేరు | ఐ డి నెం | విభాగం | All India ర్యాంకు | Category ర్యాంకు |
|---|---|---|---|---|---|
| 1 | దనసరి నాగ చైతన్య శబరి | CAAA-2021-056 | Agri Business Management | 10 | 01 |
| 2 | బండ అఖిల్ | CAAA-2021-002 | కీటకశాస్త్రం (Entomology & Nematology) | 11 | 08 |
| 3 | హలావత్ చిన్నారి | CAAA-2021-063 | సేద్య విభాగం (Agronomy) | 64 | 02 |
| 4 | తిప్పా నాగ వినయ్ కుమార్ | CAAA-2021-041 | Plant Sciences | 166 | 73 |
| 5 | రామవత్ కల్యాణి | CAAA-2021-036 | కీటకశాస్త్రం (Entomology & Nematology) | 187 | 06 |
| 6 | షేక్ సఫీనా | CAAA-2021-037 | Physical science (మృత్తిక శాస్త్రం) | 60 | 24 |
| 7 | దేవరసెట్టి యమున | CAAA-2021-009 | Physical science (మృత్తిక శాస్త్రం) | 104 | 49 |
| 8 | మద్దెల యామిని | CAAA-2021-022 | Physical science (మృత్తిక శాస్త్రం) | 131 | 33 |

సంవత్సర విద్యార్థులు అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఉత్తమ ర్యాంకులు సాదించిన విద్యార్థిని విద్యార్థులకు కళాశాల అసోసియేట్ డీన్ డా జె హేమంత కుమార్ మరియు బోధన సిబ్బంది అందరూ అభినందనలు తెలిపారు.

## 17న నిర్వహించనున్న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవానికి జిల్లా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలి .జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్). ఈనెల 17 నిర్వహించనున్న "తెలంగాణ ప్రజాపాలన దినోత్సవానికి" అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సోమవారం సాయంత్రం ఆమె జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ఈ నెల 17న ఉదయం 10 గంటలకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని, అనంతరం మంత్రి జిల్లా ప్రజలను ఉద్దేశించి సందేశం ఇస్తారని తెలిపారు. ఆయా శాఖల అధికారులు వారి శాఖల ప్రగతికి సంబంధించిన వివరాలను తక్షణమే సిపిఓకు పంపించాలని చెప్పారు. వేడుకలు నిర్వహించే పరేడ్ గ్రౌండ్లో డయాస్, తాగునీరు, టెంట్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, లైటింగ్, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, సీటింగ్, వేడుకలకు ప్రముఖులను ఆహ్వానించడం, ఇన్విటేషన్ కార్డ్స్, తదితర అన్ని పనులను సంబంధిత శాఖల అధికారులు తక్షణమే ప్రారంభించాలన్నారు. సమయం తక్కువగా ఉన్నందున మంగళవారం నాటికి అన్ని పనులు పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. జిల్లా అధికారులందరూ వారి సిబ్బందితో సహా వేడుకలకు హాజరుకావాలన్నారు. సంక్షేమ శాఖల అధికారులు విద్యార్థులను వేడుకలకు తీసుకురావాలని చెప్పారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ పలు సూచనలు చేశారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,జిల్లా అధికారులు, నల్గొండ ఆర్ డి ఓ , మున్సిపల్ కమిషనర్, తదితరులు ఈ టెలికాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## నడిగడ్డ తండా వాసులను సిఆర్పిఎఫ్, కస్టోడియన్ అధికారులు ఇబ్బందులకు గురి చేయొద్దు - జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుల జాటోత్ హుస్సేన్ నాయక్



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): నడిగడ్డ తాండవాసులను సి ఆర్ పి ఎఫ్, కస్టోడియన్ అధికారులు వేధింపులకు గురి చేయొద్దని శేరిలింగంపల్లి నడిగడ్డ తాండాలో జిల్లా ఎస్టీ వెల్ఫేర్ శాఖ అధికారి జాటోత్ హుస్సేన్ నాయక్ కోరారు. సోమవారం శేర్లింగంపల్లి నడిగడ్డ తండాలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందు ప్రజలను కాపాడుకోవాలని, ఆ తర్వాతే ఆస్తులను కాపాడాలన్నారు. అంతేగానీ ఆస్తుల కోసం పేద ప్రజల ఇళ్లలోకి వెళ్లి భయభ్రాంతులకు



గురి చేయడం సరైంది కాదన్నాడు. జాతీయ ఎస్టీ కమిషన్ పూర్తిగా రాజ్యాంగ బద్ధమైన సంస్థ అని, గిరిజనుల హక్కుల పరిరక్షణతో పాటు సమస్యలు పరిష్కారానికి ముందుంటుందని వివరించారు. నడిగడ్డ తండా లోపలికి ఎట్టి పరిస్థితుల్లోను సిఆర్పిఎఫ్, కస్టోడియన్ అధికారులు, సిబ్బంది వెళ్ళొద్దని, వీలైతే నివాసాలు ఉండే ప్రాంతం వరకు హద్దులు గుర్తించి ఫెన్సింగ్ వేసి మిగిలిన స్థలాన్ని రక్షించాలని ఆయన సూచించారు. ఇందుకు సంబంధించి వారంలోగా తనకు పూర్తి నివేదిక సమర్పించాలని హుస్సేన్ నాయక్ సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ ఈ వేదిక సమస్యల పరిష్కారానికి తొలిమెట్టు గా మారుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అధికారులకు సహకరిస్తూ నడిగడ్డ తాండా వాసులకు కావాల్సిన సదుపాయాలన్నీ కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కస్టోడియన్ అధికారి కమలేశ్, సీఆర్పీఎఫ్ అధికారి అమిత్ మిశ్రా, మాజీ ఎంపీ రవీందర్ నాయక్, జిల్లా ఎస్టీ వెల్ఫేర్ అధికారి కే.ఈ. రామేశ్వరి, రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## అక్టోబర్ 12 నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి - రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్



రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్): అక్టోబర్ 12 న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రతి శిశువుకు పోలియో చుక్కలు వేయించాలని రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి పల్స్ పోలియో టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదికారి వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంలో జిల్లా వైద్య శాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలో ఐదేళ్ళ లోపు పిల్లలు 4 లక్షల తొంబై వేల మంది పిల్లలు ఉన్నట్లు సర్వే లో గుర్తించడం జరిగిందని అన్నారు.అక్టోబర్ 12 న ఆదివారం పోలియో భూత్ లలో పోలియో చుక్కలు వేస్తారని తప్పని సరిగా అందరూ ఆ రోజు భూత్ లోకి వెళ్ళి చుక్కలు వేయించాలని సూచించారు. 13 నుండి 15 వ తేదీ వరకి ఇంటింటికి వెళ్ళి ఆశ వర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు పోలియో చుక్కలు వేసే కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన అన్నారు. అంగన్వాడీ సిబ్బందిని, ఆరోగ్య కార్యకర్తలను ఆశ కార్యకర్తలను కూడా ఈ కార్యక్రమంలో భాగ్యస్వాములు చేయడం జరిగిందని తెలిపారు, పాఠశాలల పిల్లలకు, ఇతర 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసి ఈ మహమ్మారి దరిదాపులోకి రాకుండా చూడాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో జిల్లా అదికారులు, వైద్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రాయపర్తి మండలంలో లబ్దిదారులకు చెక్కుల పంపిణీ.



రాయపర్తి (లోకల్ గైడ్)పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి అన్నారు. రాయపర్తి మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.మండలంలోని వివిధ గ్రామాలకు



చెందిన 72 మంది లబ్దిదారులకు 72,08,352/- లక్షల రూపాయల విలువైన కళ్యాణలక్ష్మి-షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం, 34 మంది అనారోగ్యంతో బాధపడుతున్న లబ్దిదారులకు 14,03,500/- లక్షల రూ, సీఎం సహాయనిధి చెక్కులను కూడా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో మేలు చేస్తున్నాయని, పేదల పెళ్లిళ్లకు ఈ పథకాలు భరోసా కలిగిస్తున్నాయని తెలిపారు.అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు సీఎం సహాయనిధి ఒక అండగా నిలుస్తోందని, ఈ సాయంతో ఎన్నో కుటుంబాలు తిరిగి నిలబడ్డాయని పేర్కొన్నారు. ప్రతి అర్హుడి ఇంటికీ ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తున్నాను. పేద ప్రజల సమస్యలను నా సమస్యలుగా భావించి, ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తాను అని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హామీ ఇచ్చారు.చెక్కులు అందుకున్న లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ తమ ఆర్థిక సమస్యల పరిష్కారంలో సహకరించినందుకు ఎమ్మెల్యే కి, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, తహసీల్దార్, ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక నాయకులు, లబ్దిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేతుల మీదుగా స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాల పంపిణీ.



పాలకుర్తి (లోకల్ గైడ్)స్వర్ణ భారతి మండల సమాఖ్య ఆధ్వర్యంలో 4 కోట్ల 96 లక్షల రూపాయల బ్యాంక్ లింకేజ్ రుణాలు, మదర్ యూనిట్స్ పంపిణీ మహిళా శక్తికే సమాజ అభివృద్ధికి పునాది అని, గ్రామీణ మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం, సమాజం ముందుకు సాగుతుందని పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి అన్నారు.స్వర్ణ భారతి మండల సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం మండల సమాఖ్య భవనంలో నిర్వహించిన ప్రజా ప్రభుత్వ పథకాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలకు 4 కోట్ల 96 లక్షల రూపాయల బ్యాంక్ లింకేజ్ రుణాలు మరియు మదర్ యూనిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలు మహిళల ఆర్థిక స్వావలంబనకు ఎంతో ఉపయోగకరంగా మారుతున్నాయని అన్నారు.మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలను సద్వినియోగం చేసుకొని వ్యాపారాలు, ఉపాధి అవకాశాలను పెంచుకోవాలని సూచించారు. మహిళలు బలపడితే కుటుంబం బలపడుతుంది, సమాజం అభివృద్ధి చెందుతుంది. పాలకుర్తి నియోజకవర్గంలో ప్రతి మహిళ ఆర్థికంగా స్వయం సమృద్ధిగా ఉండేలా నేను కృషి చేస్తాను" అని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మండల సమాఖ్య ప్రతినిధులు, బ్యాంక్ అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. లబ్దిదారులు రుణాలు, మదర్ యూనిట్స్ అందుకున్న తర్వాత ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా మహిళా సాధికారతకు మరింత బలమిచ్చే ప్రయత్నం జరిగింది. గ్రామీణ మహిళల ఆర్థికంగా ముందుకు సాగేందుకు ఇది మైలురాయిగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## పెండింగ్లో ఉన్న బకాయిలను చెల్లించాలని ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



వరంగల్ ( లోకల్ గైడ్ ) : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లా వర్ధన్నపేట శాఖ ఆధ్వర్యంలో పెండింగులో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు వెంటనే చెల్లించాలనీ వర్ధన్నపేట మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ జంక్షన్ వద్ద రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బోళ్ల అజయ్ మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారిన విద్యార్థుల జీవితాలు మారడం లేదని, రాష్ట్రంలో గత నాలుగేళ్లుగా 8600 కోట్ల పెండింగ్ బకాయిలు ఉన్నాయని రాష్ట్రవ్యాప్తంగా వాటిని చెల్లించకపోవడంతో ప్రైవేట్ కళాశాలలో చదివే పేద మధ్యతరగతి విద్యార్థులకు చదువు దూరమవుతుందని మండి పడ్డారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే స్కాలర్షిప్ బిక్ష కాదని అది మా విద్యార్థుల హక్కు అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యావేతరేక విధానాలను మానుకోవాలని, విద్యార్థులను చిన్న చూపు చూస్తుంది అని , సంక్షేమ పథకాలకు డబ్బులు వస్తున్నాయి కానీ విద్యార్థులకు ఇవ్వాల్సిన బకాయిలను మాత్రం చెల్లించడం లేదు అని, రాష్ట్ర ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తుంది అని మండి పడ్డారు. విద్యార్థుల జీవితాలు ఆతలకుతలం అవుతున్న ముఖ్యమంత్రి చోద్యం చూస్తున్నారని మండి పడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలను చెల్లించాలని కోరారు.లేదంటే రాబోయే రోజులలో ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించి వర్ధన్నపేట తహసీల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ వర్ధన్నపేట నగర కార్యదర్శి చిక్కొండ వినయ్, ఏబీవీపీ కార్యకర్తలు మనోజ్, ప్రశాంత్, కార్తీక్, వెంకటేష్, శ్రీకాంత్, బిట్టు, శివ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ.



తొర్రూర్ (లోకల్ గైడ్)తొర్రూర్లో లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పేద కుటుంబాల పెళ్లిళ్లకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాల ప్రయోజనం చేరేలా కృషి జరుగుతోందని పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి అన్నారు. తొర్రూరు మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని 78 మంది లబ్దిదారులకు 78,09,048 రూపాయల విలువైన కళ్యాణలక్ష్మి %-% షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పెళ్లిళ్ల



గౌరవప్రదంగా జరిగేందుకు ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.ఈ పథకాలు పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, ఎన్నో కుటుంబాలకు సంతోషం నింపుతున్నాయని అన్నారు. ప్రతి పేద కుటుంబం కల పెళ్లి జరగాలని, ఎవరికీ ఆర్థిక ఇబ్బందులు తలెత్తకూడదనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ పథకాలను అందిస్తోంది. నా నియోజకవర్గంలో ప్రతి అర్హుడికి ఈ సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తాను అని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్పష్టం చేశారు.చెక్కులు అందుకున్న లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ మా పెళ్లిళ్లలో ఆర్థిక సహాయం అందించి మాకు అండగా నిలిచినందుకు ఎమ్మెల్యే కి, ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు" అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్నవారుకు కార్యక్రమంలో ఎంపీడీఓ, తహసీల్దార్, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, లబ్దిదారుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..కన్నుల పండుగగా సాగిన ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమం తొర్రూరు మండలంలోని పేద కుటుంబాలకు ఆనందం నింపింది. సంక్షేమ పథకాల రూపంలో ప్రభుత్వం అందిస్తున్న సహాయం పేదల జీవితాలకు అండగా నిలుస్తోందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## ఏం యాంకయ్య కు సన్మానం చేసిన హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులుడాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్



తొర్రూర్ (లోకల్ గైడ్)తొర్రూరు డివిజన్ మహబూబాద్ జిల్లా స్థానిక విక్రాంతి భవనంలో జరిగిన సమావేశంలో ఇటీవల ప్రభుత్వం ఉద్యోగుల ప్రమోషన్లో తొర్రూరు డివిజన్ కు చెందిన మంగళపల్లి యాకయ్యకు ప్రధాన ఉపాధ్యాయునిగా ప్రమోషన్ రావడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ మానవ హక్కుల సంఘం తొర్రూరు డివిజన్ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్,మంగళపల్లి యాకయ్యను శాలువాతో ఘనంగా సత్కరించి మిఠాయిలతో నోటిని తీపి చేశారు. ఈ సందర్భంగా మానవ హక్కుల సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ మంగళపల్లి హుస్సేన్ మాట్లాడుతూ మా ప్రాంతానికి చెందిన యాకయ్యకు ప్రధాన ఉపాధ్యాయునిగా ప్రమోషన్ లభించడం మా ప్రాంతానికి మొదటి వ్యక్తి అని ఈ ప్రాంతానికి గర్వకారణం అని అన్నారు.ఎంతో కష్టపడి చదువుకొని పేదరికంలో పుట్టిపెరిగి కష్టపడి చదువుకొని ఉపాధ్యాయుని విద్యను అభ్యసించి ఉపాధ్యాయునిగా ఉద్యోగాన్ని పొంది ఆ తర్వాత తనకు సేవకు ప్రధాన ఉపాధ్యాయులుగా ప్రమోషన్ పొందటం గర్వకారణమని అన్నారు. అంతే కాకుండా అతను ఇంకా విద్యార్థిని విద్యార్థులకు మీ స్వార్థమైనటువంటి సేవలను అందిస్తూ ఉన్నతమైనటువంటి విలువలను మనకు అత్యున్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు.ఇలాంటి వ్యక్తులు సమాజానికి మరియు ఈ ప్రాంత ప్రజలకు పూర్తిగా తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఎవరి బాధ్యతను వారు నిర్వర్తిస్తూ సమాజానికి వారికి తోచిన విధంగా నిస్వార్థమైనటువంటి సేవను అందించి ఆదర్శమైన ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించాలని అన్నారు.ప్రమోషన్ అందుకున్న మంగళపల్లి యాక య్య మాట్లాడుతూ, మానవ హక్కుల సంఘం మరియు మా తోటి స్నేహితులు బంధువులు అందరూ కలిసి నన్ను సన్మానించడం సంతోషంగా ఉందని అన్నారు.మరియు ఈ యొక్క ప్రమోషన్ నాకు మరింత బాధ్యతలను పెంచడం కాకుండా ఆ యొక్క బాధ్యతను గుర్తు చేసిందని అన్నారు.ఇప్పటివరకు నిస్వార్థమైనటువంటి సేవలను అందిస్తూనే సమాజానికి నా వంతుగా నేను ఎంతో కొంత సేవను చేసి నా యొక్క జీవితాన్ని సార్థకత చేసుకుంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు పల్లెల రమేష్ రాష్ట్ర కమిటీ సభ్యులు గంధం లాలయ్య ,గొల్లపెల్లి మహేష్, రాంబాబు, టీచర్ యాకయ్య, మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు గాదె కృష్ణ . వీరస్వామి,మంగళ పెల్లి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## పాన్ ఇండియా ఐకానిక్ టీచర్ అవార్డు గ్రహీత తొర్రూర్ వాసి



తొర్రూర్ (లోకల్ గైడ్)తొర్రూర్ డివిజన్ లోనిప్రముఖ వికాస్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో కెమిస్ట్రీ రసాయన శాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న వెంకటాపురం గ్రామానికి చెందిన కర్కెర్ల జగన్ గత ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరులో పాన్ ఇండియా ఐకానిక్ టీచర్ అవార్డు 2025ను ప్రముఖ ఇస్రో రిటైర్డ్ చైర్మన్ చంద సాంబశివరావు చేతులమీదుగా అందుకోవడం జరిగింది. వేర్ ప్రాంతాల నుండి ఎన్నోసార్లు అవకాశాలు వచ్చినా గత 25 సంవత్సరాల నుండి తొర్రూర్ డివిజన్లోని వివిధ ప్రైవేటు పాఠశాలలో చక్కని విద్యా బోధనతో సేవలందిస్తూ విద్యార్థులను తీర్చిదిద్దడం జరుగుతూ ఉన్నది.గతంలో ట్రస్మా ఆధ్వర్యంలో 2020లో నవోదయ స్కూల్, 2023లో వికాస్ స్కూల్ నుండి రెండుసార్లు డిస్ట్రిక్ లెవెల్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను, ఈ సంవత్సరంలో వికాస్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ నుండి స్టేట్ లెవెల్ మరియు జాతీయస్థాయి అవార్డులను తీసుకోవడం జరిగింది.దీనికి సహకరించి తనకు శుభాకాంక్షలు తెలిపిన తల్లిదండ్రులకు, వికాస్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కరస్పాండెంట్ బి రమేష్ కి, ప్రిన్సిపాల్ లకు, డైరెక్టర్లకు, వివిధ కరస్పాండెంట్స్ కు,గౌరవ బంధువులకు,పూర్వ మరియు ప్రస్తుత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు, విద్యార్థిని విద్యార్థులకు, కుటుంబ సభ్యులకు మరియు బంధుమిత్రులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

## బుగ్గ ఆలయంలో అన్నదానం..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ బుగ్గ రాజరాజేశ్వర్ది దేవస్థానంలో ప్రతి సోమవారం నిర్వహించే అన్నప్రసాద కార్యక్రమంలో భాగంగా దాత అట్టెపల్లి అర్జున్ పుట్టినరోజు సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు.తల్లితండ్రులు కాజీపేట మండలం మునుగాల కాపు సంఘం మండల అధ్యక్షులు,దేవపూర్ వాస్తవ్యులు అట్టెపల్లి శ్రీనివాస్,సుమలత లు మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్నదానం నిర్వహించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి,డైరెక్టర్ లు బాలకృష్ణ,మిట్ట చంద్రయ్య,వినయ్,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యం కోసమే స్వస్థ నారి-స్వశక్తి పరివార్ అభియాన్



నిజామాబాదు ,లోకల్ గైడ్ : దేశంలో మహిళల ఆరోగ్యం పెంపొందించుట కోసం భారత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న స్వస్థనారి -స్వశక్తి పరివార్ కార్యక్రమం ఈనెల 17వ తేదీ నుండి దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారి ప్రారంభిస్తున్నట్లు కలెక్టర్ %ఁ% జిల్లా మెజిస్ట్రేట్ టి . వినయ్ కృష్ణారెడ్డి తెలియజేశారు. స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ అనే నూతన కార్యక్రమం ఈనెల 17వ తేదీ నా ప్రారంభించబడి అక్టోబర్ రెండవ తేదీ వరకు కొనసాగుతుందని అన్నారు .ఈ కార్యక్రమం పై జిల్లా అధికారులతో సమన్వయ కమిటీ సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానంగా మహిళల ఆరోగ్యమే ప్రధాన ధ్యేయంగా జిల్లా వ్యాప్తంగా అన్ని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లలో సాధారణ ఆరోగ్య శిబిరాలను , ప్రత్యేక వైద్య నిపుణుల చేత వైద్య శిబిరాలను జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు 10 ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహిస్తూ మొత్తం 130 ప్రత్యేక వైద్య నిపుణుల శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరాల్లో గైనకాలజీ, పిల్లల వైద్య నిపుణులు, చర్మవ్యాధి నిపుణులు, మానసిక వైద్యా నిపుణులు, దంత వైద్య నిపుణులు,కంటి వైద్య నిపుణులు ప్రతి ప్రత్యేకమైన శిబిరంలో ఒకరు ఉండేలాగ పరీక్షలు నిర్వహిస్తారు అన్నారు. మహిళల ఆరోగ్యం, గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక పరీక్షలు, ప్రమాదకర లక్షణాల గర్భిణీలను గుర్తించుట,జీవనశైలి వ్యాధుల్లో భాగంగా మహిళలకు ప్రత్యేక పరీక్షలు, గుండె సంబంధ వ్యాధులు, మధుమేహం నిర్ధారణ పరీక్షలు, క్యాన్సర్లో ప్రధానంగా నోటి క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ పై నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు . కంటి పరీక్షలు మరియు దంత పరీక్షలు తోపాటు అన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలను, క్షయ వ్యాధి మరియు హెచ్ఐవి ఎయిడ్స్ పై నిర్ధారణ పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా ఐదు రక్తదాన శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని రక్తదాతలకు రక్తదానం పై అవగాహన , అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై ముఖ్యంగా మహిళ ఆరోగ్యంపై మహిళలకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. రెడ్ క్రాస్ వారి ఆధ్వర్యంలో 5 రక్తదాన శిబిరాలు, డీఎంహెచ్ఓ ఆధ్వర్యంలో 5 రక్తదాన శిబిరాలను నిర్వహించాలని , ప్రతి రక్తదాన శిబిరానికి కనీసం 50 మంది రక్తదాతలు ఉండేలా చూడాలన్నారు. ప్రతి ప్రత్యేక వైద్యుల శిబిరాల్లో సుమారు 100 మంది మహిళలు పరీక్షించుకునేలా చూడాలని మొబిలేషన్ పరంగా డి ఆర్ డి ఏ పి డి ఆశా కార్యకర్తలు ఏఎన్ఎం మరియు అంగన్వాడీ టీచర్ క్షేత్రస్థాయిలో మొబిలైజ్ చేయాలని అంగన్వాడీ సిబ్బంది అందరూ మహిళల కోసం చేసే ప్రత్యేక పరీక్షల్లో పాల్గొనే విధంగా చేయించుకోవాలన్నారు. ప్రతి ప్రత్యేక వైద్య శిబిరానికి ఒకరు ఇన్చార్జిగా ఉండి కోఆర్డినేట్ చేస్తారని అదేవిధంగా ఇంకొకరు మొబిలైజేషన్ ఇన్చార్జిగా వ్యవహరిస్తారన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థల అంకిత్ గారు , డిఆర్డిఏ పిడి బి సాయ గౌడ్, డీఎంహెచ్ఓ డాక్టర్ బి రాజశ్రీ, డిసిహెచ్ఎస్ శ్రీనివాస్ ప్రసాద్, జి జి హెచ్ సూపరింటెంట్ శ్రీనివాసరావు గారు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పిఓ డాక్టర్ రాజు, డి డబ్ల్యు ఓ రసూల్ బి, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ నాగోరావు, రెడ్ క్రాస్ నుండి బి ఆంజనేయులు పాల్గొన్నారు.

## ఎం ఆర్ పి ఎస్ తాహసిల్దార్ కార్యాలయం ముట్టడి...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)వికలాంగులు,వితంతువులు,ఒంటరి మహిళలు,నేత,బీడీ కార్మికులు పెన్షన్లు పెంచుతామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పెంచాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక నాయకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు సోమవారం బెల్లంపల్లి ఎమ్మార్పీఎస్ నాయకులు తాహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం తాహసిల్దార్ ఎల్ కృష్ణ కు అందజేశారు. అనంతరం పట్టణ అధ్యక్షులు రామగిరి మహేష్,నియోజకవర్గ ముఖ్యఅతిథి రేవంత్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ ను 4వేలనుండి 6వేలకుపెంచుతామని,వృద్ధులు,వితంతువులతో పాటు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లు 2వేల నుండి 4వేలు పెంచుతామని హామీ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 22నెలలు గడిచినా ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచలేదని ఆరోపించారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్ దారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మచ్చ రాజేష్,చంద్రశేఖర్,కుమ్మరి శ్రీనివాస్,నాతరి శివ,జాఫర్,ఎలిగేటి తిరుపతి,హనుమాండ్ల మధు, పలువురు వృద్ధులు,వికలాంగులు,ఒంటరి మహిళలు,వికలాంగులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రిక్ బస్ డ్రైవర్లను పలు రకాల ఇబ్బందులకు గురి చేస్తున్న యూనివర్సల్ జేబీఎల్ బస్సుల యాజమాన్యం



లోకల్ గైడ్ సెప్టెంబర్ 15 సూర్యాపేట జిల్లా ప్రతినిధి :సూర్యాపేట, సెప్టెంబర్ 15:సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ గేటు వద్ద సోమవారం నిర్వహించిన ప్రెస్ మీట్లో యూనివర్సల్ సంస్థలో పనిచేస్తున్న ఎలక్ట్రిక్ బస్సు డ్రైవర్లు తమ సమస్యలను వెల్లడించారు.ఈ సందర్భంగా డ్రైవర్లు మాట్లాడుతూ కాంట్రాక్టర్లు అన్యాయం చేస్తున్నారని, జీతాలు సమయానికి చెల్లించడం లేదని, ఓవర్టైమ్ చేసినా అదనపు వేతనం ఇవ్వకపోవడం, అనారోగ్యం లేదా అత్యవసర సందర్భాల్లో సెలవులు నిరాకరించడం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే, చార్జింగ్ సదుపాయాలు లేకపోవడంతో డ్రైవర్లపైనే నిందలు మోపుతున్నారని, బ్యాటరీ పరిమితి ఉన్నప్పటికీ ఎక్కువ ట్రిప్పులు చేయమని ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు. వాహనాల్లో సాంకేతిక లోపాలు వచ్చినా డ్రైవర్లనే బాధ్యులుగా మలుస్తున్నారని, ప్రత్యేక శిక్షణ లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.ప్రజల ఫిర్యాదులు వచ్చినప్పుడల్లా డ్రైవర్లకే నిందలు వేస్తున్నారని, ఉద్యోగ భద్రత లేకుండా ఎప్పుడైనా కాంట్రాక్టు రద్దు చేసే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో లకావత్ శ్రీను, లావుడియా నరేష్, నాగేశ్వరరావు, గణేష్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రీ ప్రైమరీ విద్యను
## అంగన్వాడి కేంద్రాల్లోనే నిర్వహించాలి - సి ఐ టి యు

రాజేంద్రనగర్ (లోకల్ గైడ్ ): అంగన్వాడి కేంద్రాల సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రీ ప్రైమరీ విద్యను అంగన్వాడి కేంద్రాల్లోనే నిర్వహించాలని సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జే.రుద్ర కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి ప్రకాష్ గౌడ్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. తమరు ప్రత్యేక చెరువు తీసుకొని అంగన్వాడి కేంద్రాల సమస్యలను అసెంబ్లీలో చర్చించి పరిష్కారం చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ను కి నీతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి టీచర్స్ ఆయాల సమస్యలు ప్రధానంగా ప్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రంలోని నిర్వహించేలా చూడాలని కోరారు. ఎఫ్ ఆర్ ఎస్ ను రద్దు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినట్లుగా 18 వేల రూపాయల వేతనం పిఎఫ్ సౌకర్యం కల్పించాలి రిటైర్మెంట్ జీవో నెంబర్ 8 ను సవరణ చేయాలి. ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి 24 రోజుల సమ్మె వేదనం చెల్లించాలి మూడు నెలల పిఆర్సి మినీ టీచర్స్ కు 14 నెలల ఏరియర్స్ రిటైర్మెంట్ అయిన వాళ్లకు 10 నెలల సి బి ఈ బకాయిలు ఇవ్వాలి సీనియర్స్ ను బట్టి ఇంక్రిమెంట్ చెల్లించాలి మట్టి ఖర్చుల జీవో నెంబర్ 11ను సవరించాలి టీచర్స్ తో సహా హెల్పర్స్ కు కూడా 20వేల రూపాయలు చెల్లించాలి 2017 నుండి టీఏడీఏ ఇంక్రిమెంటు ఇంచార్జ్ అలవెన్స్ బకాయిలు గత ప్రభుత్వం చెల్లిస్తానని ఇవ్వలేదు ఈ ప్రభుత్వం చెల్లిస్తానన్నది ఇంకా ఇవ్వట్లేదు వెంటనే ఇవ్వాలి అంగన్వాడీ టీచర్స్ కు హెల్పర్స్కు ప్రభుత్వ పథకాలలో ఎలాంటి నిబంధనలు లేకుండా పథకాలు అమలు చేయాలి బి ఎల్ ఓ డ్యూటీలో రద్దు చేయాలి అదనపు పని భారం పేరుతో వేధిస్తున్న ప్రభుత్వ అధికారులను అరికట్టాలి మొబైల్ స్థానంలో అంగన్వాడీ టీచర్లందరికి లాప్టాప్ లు ఇవ్వాలి ప్రభుత్వం చేపిస్తున్న పనులకు సంబంధించి ఫేస్ క్యాప్చర్ కావట్లేదు ఆన్లైన్ పని జరగట్లేదు కాబట్టి వెంటనే లాప్టాప్ లు చెల్లించాలి పక్కా భవనాలు లేని అంగన్వాడి సెంటర్స్ కు ప్రభుత్వమే భవనాలు కట్టించి ఇవ్వాలి పెండింగ్లో ఉన్న రెంటులో బిల్లులు వెంటనే చెల్లించాలి. ఈ విషయాన్ని అసెంబ్లీలో చర్చించి సమస్య పరిష్కారం ఏవిధంగా మీరు చదవ తీసుకోవాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించడం జరిగిందిలి..ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పిసికే భాస్కర్. ఎన్ జంగయ్య. అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు. అనిత. సెమెన్ బేగం. మాధవి. సుమలత. జ్యోతి. శోభారాణి. సబిత. విమల. నవనీత. మంజుల. రాధా. వీరితో పాటు 100 మంది అంగన్వాడీ టీచర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## వార్డు సమస్యలను
## అడిగి తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే





జనగామ టౌన్ (లోకల్ గైడ్):-జనగామ జిల్లా కేంద్రంలోని 28 వ వార్డ్ గుండ్లగడ్డ కిష్ట బావి గ్రీన్ పార్క్ లో పాములు దోమలు విష కీటకాలు రావడంతో పార్క్ లో ఉన్న లోపల అంతా బురద, గడ్డివనంతో, చెత్త చెదారాలతో నిండి ఉంది. ఏ అధికారులు పట్టించు కోలేదు. వార్డ్ ప్రజల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వెంటనే గ్రీన్ పార్క్ ను సందర్శించి పరిసర ప్రాంతాల్ని పరిశీలించారు. వెంటనే సంబంధిత అధికారులకు పది రోజుల్లో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. తర్వాత కాలనీ వాసులు తో మాట్లాడుతూ ఈ పార్కును ఒక అందమైన ప్రదేశంగా చేస్తానని మహిళలు వాకింగ్ చేసే విధంగా మరియు పిల్లలు ఆడుకోవడానికి కావలసిన వస్తువులు, అలాగే పార్క్ లో నీటి వసతికి ట్యాంక్, అంతేకాకుండా మీకు ఏ సమస్య ఉన్న నేనున్నానని తెలిపారు

## శ్రీ కృష్ణ పల్లకి సేవలో పాల్గొన్న 300 మంది స్కూల్
## పిల్లలకు ప్రశంసా పత్రాలు బహుమతుల అందజేత




జనగామ (టౌన్ లోకల్ గైడ్):-శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల దివ్య ఆశీస్సులతో ప్రబోధ సేవాసమితి - హిందూ జ్ఞాన వేదిక - త్రైత సిద్ధాంతం జనగామ కమిటీ సభ్యులు కొన్నే ఉపేందర్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో రామచంద్రపురం మరియు బచ్చన్నపేట లో 21,23-08-25 న నిర్వహించబడిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు మరియు పల్లకి ఉత్సవ ఊరేగింపు కార్యక్రమానికి లిశ్రీ రామకృష్ణ స్కూల్, వాణి స్కూల్, తుమ్మబలా హైస్కూల్, రామచంద్రపురం స్కూల్, విద్యార్థులు 300 మంది పాల్గొన్నారు శ్రీ కృష్ణ వేశధారన, రాధా వేశధారణ, భారత నాట్యం, భక్తి పాటలకు డ్యాన్స్ లు చేయడం జరిగింది వారందరికీ ఈ రోజు, వారి స్కూల్ లకు వెళ్లి ప్రశంసా పత్రాలను మరియు ఎగ్జామ్ ప్యాడ్స్, ప్రత్యేక జ్ఞాపికలను అందిస్తూ ఉపాధ్యాయులకు పిల్లలకు శాలువాలతో సత్కరించడం జరిగింది, ఈ కార్యక్రమానికి సహకరించిన ఉపాధ్యాయులకు పిల్లలలకు గ్రామస్తులకు జనగామ కమిటీ తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నాముఈ కార్యక్రమంలో జనగామ కమిటీ అధ్యక్షులు శ్రీనాథ్ శ్రేష్ఠి, భువనగిరి, కమిటీల అధ్యక్షులు దేవేందర్, లింగస్వామి, సూరజ్, మదర్, మణెమ్మ,అమృత శ్రీ పండు లావణ్య, మల్లేష్, సిద్దేశ్వర్, భూపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి,జోగిరెడ్డి, ఉపాధ్యాయులు,స్కూల్ పిల్లలు, తదితరులు పాల్గొన్నారు

## వాసవి క్లబ్ అధ్యక్షుడు చిదిరాల
## నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా ఇంజనీర్స్ డే.

విద్యుత్ శాఖ అధికారులను సన్మానించిన వాసవి క్లబ్

దేశ అభివృద్ధిలో ఇంజనీర్లది ముఖ్యపాత్ర




తొర్రూరు(లోకల్ గైడ్)దేశ పట్టణ గ్రామాల అభివృద్ధిలో వివిధ శాఖల ఇంజనీర్లది ముఖ్యపాత్ర అని వాసవి క్లబ్ అధ్యక్షులు చిదురాల నవీన్ కుమార్ అన్నారు. సోమవారం దేశ అభివృద్ధికి కీలక పాత్ర వహించిన ప్రముఖ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ జయంతి సందర్భంగా డివిజన్ కేంద్రంలో డివిజన్ విద్యుత్ శాఖ కార్యాలయంలో డి . ఈ .ఏ డి ఇ లు ఏ.ఈ లను క్లబ్ అధ్యక్షులు చిదురాల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలకు నిత్య అవసరాలలో ముఖ్యమైనది విద్యుత్ కూడా అని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు సేవ చేస్తున్న విద్యుత్ శాఖ ఉద్యోగులు వారిని సత్కరించడం జరిగిందని అన్నారు. ఏ డి ఈ మిగితా వారు స్పందిస్తూ తమను గుర్తించి సత్కరించడం మాపై మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఆర్ సి బిజ్జాల అనిల్ కుమార్,రీజియన్ కార్యదర్శి చౌడారపు రాము ప్రధాన కార్యదర్శి ఇమ్మడి రాంబాబు , వైస్ ప్రెసిడెంట్ మహంకాళి వెంకటేశ్వర్లు , కోశాధికారి గోపారపు నిరంజన్, తాటికొండ సదాశివరావు, క్లబ్బు బాధ్యులు పాల్గొన్నారు..డి ఈ బోగెం రవి ,ఏ.డి ఈ. సి హెచ్ ఎస్ చలపతిరావు,అసిస్టెంట్ అడిషనల్ ఇంజనీర్ బైటి చంద్రం, లోక్నాథ్ రెడ్డి , ఏ.ఈ అన్న బత్తుల రమేష్ బాబు, పంజాల సుధాకర్ ,నెల్లుట్ల సింధు, జొన్నల మహేష్,సబ్ ఇంజనీర్, షేక్ జహూర్ పాషా ,దామెర యాదగిరి ,గుగులోతు తరుణ్, సయ్యద్ మహ్మద్, లను పండ్లు, షీల్డ్, శాలువాలతో ఘనంగా సత్కరించారు.క్లబ్ వారికి ధన్యవాదాలు తెలుపుతున్నామని వారు చెప్పారు.

## అవినీతికి పాల్పడిన మహేశ్వరం మోడల్ స్కూల్
## ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలి- ఎస్ ఎఫ్ ఐ

ప్రజా దర్బార్ లో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత కు వినతి

స్కావెంజర్స్ నిధుల స్కాంపై అధికారులు చర్యలుతీసుకోవాలి-: ఎస్ ఎఫ్ ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కేవై ప్రణయ్



రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ):మహేశ్వరం మోడల్ స్కూల్ లో అవినీతికి పాల్పడుతున్న ప్రిన్సిపల్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్ ఎఫ్ ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కే వై ప్రణయ్ అధికారులను కోరారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రిన్సిపల్ పై ఫిర్యాదు చేశారు. ఈమెరకు జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, అడిషనల్ డీఈవో పూర్ణచంద్ర లకు వినతిపత్రం ఇచ్చినట్టు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ ఇష్టానుసారంగా పాఠశాలకి వస్తు సమయపాలనను పాటించడం లేదన్నారు. పాఠశాలకు పెద్దదిక్కుగా ఉన్న ప్రిన్సిపల్ సమయం పాటించకుండా ఉంటే తోటి ఉపాధ్యాయులు ఏ విధంగా ఉంటారని ప్రశ్నించారు. పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విద్య లో నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద స్కావెంజర్ల జీతాల కోసం వచ్చే నిధుల్లో అవకతవకలు జరిగి నట్లు కనిపిస్తుందని చెప్పారు. ఈ పాఠశాలలో 825 మంది విద్యార్థు లున్నారు. వీరి సంఖ్యకు అనుగణంగా 2024 ఆగస్టు నుంచి నెలకు రూ.20 వేల చొప్పున స్కావెంజర్ల జీతాల కోసం ప్రభుత్వం నుంచి విడుదలవుతున్నాయి. ఇద్దరు స్కావెంజర్లను నియమించి వారికి రూ.10 వేల చొప్పున ఇవ్వాల్సి ఉండగా రూ.7 వేల చొప్పున ఇస్తూ రూ.6 వేలు పక్కదారి పట్టిస్తున్నారని చెప్పారు మిడ్ డే మీల్స్ లో కూడా అవకతవకలవుతున్నాయని వారికి వివరించారు వెంటనే ప్రిన్సిపల్ గారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎరుపుల తరంగ్, జిల్లా కమిటీ సభ్యులు సిద్దు, తరుణ్,రాహుల్, కిరణ్, భారత్, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తా

**దేవాలయ అభివృద్ధికి 2,20,000 రెండు లక్షల ఇరవై వేల రూపాయల సహాకారం**

**ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న**

**టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



లోకల్ న్యూస్ సెప్టెంబర్ 16 (కల్వకుర్తి)వెల్దండ మండలం కొత్ర గ్రామంలో నూతనంగా విగ్రహ ప్రతిష్ఠాపన పూర్తి చేసుకున్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి వారి దేవాలయాన్ని సందర్శించి దేవాల కమిటీ వారు ఏర్పాటు చేసిన 41వ రోజు పూజా కార్యక్రమంలో పాల్గొని,స్వామి వారి దర్శనం చేసుకొని,తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది, అనంతరం ఆలయ అభివృద్ధికి ఇచ్చిన హామీ మేరకు రెండవ విడతగా రూ.ఒక లక్ష చెక్కు ను ఆలయ కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ. గ్రామ అభివృద్ధితో పాటు దేవాలయాల అభివృద్ధి కూడా ప్రజలలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని తీసుకువస్తుందనీ,గ్రామ దేవాలయాలు సాంప్రదాయాలకు ప్రతీకలని,వాటి అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని,శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి వారి దేవాలయ అభివృద్ధికి ఇచ్చిన హామీ మేరకు గత పర్యటనలో మొదటి విడతగా ఆలయానికి గ్రిల్స్ నిర్మాణానికి రూ.1,20,000 ఒక లక్షా ఇరవై వేలు సహకారంతో పాటుగా నిర్మాణం పూర్తయి విగ్రహ ప్రతిష్టాపన జరిగిన శుభ సందర్భంగా 1,00,000 ఒక లక్ష రూపాయలు చెక్కు అందిచడం జరిగిందని, దేవాలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని తెలియజేశారు.గ్రామస్తులు, దేవాలయ కమిటి సభ్యులు మాట్లాడుతూ.శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి వారి దేవాలయ అభివృద్ధికి ఇంత పెద్ద మొత్తంలో ఇచ్చిన హామీ మేరకు రెండు విడతలుగా రూ.2,20,000 సహకారం అందించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ఎల్లపుడు శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి వారి ఆశీస్సులతోఆయురారోగ్యాలతో ఉండాలని,వారితో మేము కూడా ఎల్లవేళలా రుణపడిఉంటామని తెలియజేశారు.ఈకార్యక్రమంలో.మాజీ ఎంపీటీసీ రాములు, ఆలయ కమిటీ సభ్యులు శ్యాంపూరి అల్లాజీ, లక్ష్మయ్య, మల్లయ్య, బాలచెంద్రయ్య,మొగులయ్య, ఆంజనేయులు,చెన్నయ్య, కాషాయ్య, జంగయ్య లతో గ్రామస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ
## సిపిఐ నియోజకవర్గ ఇంచార్జి పులిజాల పరశురాములు




లోకల్ గైడ్ న్యూస్ సెప్టెంబర్ 16 ( కల్వకుర్తి) తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించి, ప్రజల మధ్య చీలికలు తెస్తున్న బీజేపీ విధానాలను తిప్పి కొడతామని సీపీఐ కల్వకుర్తి నియోజకవర్గం ఇంచార్జి పులిజాల పరశురాములు తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా సోమవారం కల్వకుర్తి పట్టణంలోని మహబూబ్ నగర్ చౌరస్తాలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ సంస్థానంలో వెట్టిచాకిరీ, భావ వ్యక్తికరణపై అంక్షలు, తెలుగు భాషపై అణచివేత, నిరంకుశ ధోరణులు కొనసాగాయని తెలిపారు. తెలుగు భాషా సంస్కృతులను రక్షించేందుకు ఏర్పాటైన ఆంధ్ర మహాసభ నిజాం నవాబ్ అరాచకాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేసిందన్నారు. 1946 నుంచి 1951 వరకు రైతులు, ప్రజలు నైజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. కమ్యూనిస్టుల నాయకత్వంలో సాగిన ఈ పోరాటంలో పది లక్షల ఎకరాల భూమి ప్రజలకు పంచినట్టు తెలిపారు. మూడు వేల గ్రామాలు విముక్తి అయ్యాయని, నాలుగు వేల మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఏనాడు పాల్గొనని బీజేపీ చరిత్రను వక్రీకరించేందుకు ప్రయత్నాలు చేస్తుందన్నారు. నిజాం, భూస్వాములు, జాగీర్దార్లు, జమీందార్లు, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ నుంచి విముక్తి కోసం ప్రజలు విరోచతంగా పోరాడారని తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రజల ప్రజాస్వామిక హక్కులనుకాలరాస్తుందన్నారు. హక్కుల కోసం పోరాడుతున్న ప్రజలపై నిర్భంధాలను ప్రయోగిస్తుందని,రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలను మార్చేందుకు కుట్రలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టుబడిదారులకు కట్టబెట్టాలనే కుట్రలను తిప్పికొట్టాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాలూకా సహాయ కార్యదర్శి దార దాసు సిపిఐ మండల నాయకులు నేరటి రాజు, బాలయ్య, శ్రీరాములు, అంకూరి పరశురాములు, శివ, రామస్వామి. నరసింహ, తదితరులు పాల్గొన్నారు,

## పేద ప్రజలకు వరం సీఎం సహాయ నిధి

పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



లోకల్ గైడ్ న్యూస్ సెప్టెంబర్ 16 (కల్వకుర్తి) వెల్దండ గ్రామ పంచాయతీకి చెందిన జంగిలి సునీత కు మంజూరైన రూ. 17 వేల చెక్కు ను రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి వెల్దండలోని కార్యాలయంలో జంగిలి ఆనంద్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం సహాయ నిధి పథకాన్ని సద్వినియోగ చేసుకోవాలి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు శేఖర్, నాగులు నాయక్,మాజీ ఎంపిటిసి జ్యోతి నిరంజన్, మాజీ ఉపసర్పంచ్లు జంగిలి నిరంజన్, నరసింహ, బీఆర్ఎస్ నాయకులు మధుసూదన్ రెడ్డి ,జోగయ్య, ఈడుదులపల్లి శ్రీనివాస్, జోగు రవి, ఎంఎస్ గౌడ్ , భీమయ్య గౌడ్, రమేష్ , రాజు, వెంకట్ ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర వ్యాధి నిర్ధారణ శిబిరం




మిడ్జిల్ సెప్టెంబర్ 15(లోకల్ గైడ్):ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శివకాంత్ వైద్యాధికారి ఆధ్వర్యంలో సోమవారం సమగ్ర వ్యాధి నిర్ధారణ శిబిరం ఏర్పాటు చేశారు.ఈ శిబిరంలో క్షయ నిర్ధారణ పరీక్షతోపాటు, షుగర్ ,బిపి ,హెచ్ఐవి , కొలెస్ట్రాల్ టెస్టుల కొరకు వందమంది వరకు బ్లడ్ శాంపిల్ సేకరించడం జరిగింది. 50 మందికి క్షయ వ్యాధి అనుమానితులకు శాంపిల్స్ సేకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆయుబ్ ఖాన్, సూపర్వైజర్స్ ప్రసాద్ ,సునంద హెల్త్ అసిస్టెంట్లు దేవయ్య .జంగయ్య . సంపత్, ఫార్మసీ శివ కుమార్, జిఎన్ఎమ్ నరేష్ , ఏఎన్ఎమ్ లు రాజేశ్వరి, పద్మజ, శ్రీదేవి, చంద్రకళ ,ఆశ వర్కర్లు నర్మద, సుగుణ, లక్ష్మమ్మ, శారద ,లక్ష్మీ ,సుజాత , పుష్పమ్మ, వరలక్ష్మి,సునీత, రాధిక తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్ల వ్యవసాయానికి బ్యాంకులు రూ.2148 కోట్ల రుణసాయం

గత ఏడాది కంటే రూ.472 కోట్లు అధికంగా బ్యాంకుల బడ్జెట్టు పంట రుణాలకు రూ. 1140 కోట్లు

వ్యవసాయ అనుబంధిత రంగాలకు రూ.1008 కోట్లు

జడ్చర్ల నియోజకవర్గంలో ఈ ఏడాది పెరిగిన పంటల సాగు విస్తీర్ణం

తదనుగుణంగా పెరిగిన యూరియా వాడకం

గతేడాది ఇచ్చిన యూరియా 9 వేల మెట్రిక్ టన్నులు

ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



జడ్చర్ల/మిడ్జిల్ సెప్టెంబర్ 15(లోకల్ గైడ్): గత ఏడాది కంటే అధికంగా జడ్చర్ల నియోజకవర్గంలోని రైతులకు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.2148 కోట్ల రుణాలను బ్యాంకుల ద్వారా ఇవ్వనున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. ఈ మొత్తం రుణాలలో రూ.1140 కోట్లను పంట రుణాలకు కేటాయించగా, మిగిలిన రూ.1008 కోట్లను వ్యవసాయ సంబంధిత రంగాలకు ఇస్తారని వివరించారు. నియోజకవర్గంలో గత ఏడాది వానాకాలంలో కంటే ఈ ఏడాది ఖరీఫ్ లో పంటల సాగు పెరిగిందని, దాని ప్రకారంగా యూరియా వాడకం కూడా పెరిగిందని చెప్పారు.వర్షాలు బాగా కురిసి, రైతులు ఎక్కువ విస్తీర్ణంలో పంటలను సాగు చేసిన నేపథ్యంలో రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించకుండా బ్యాంకుల ద్వారా పంట రుణాలను సరళీకృత విధానంలో అందించాలని అధికారులను కోరామని సోమవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో అనిరుధ్ రెడ్డి తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో అంటే 2024-25 లో నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన రైతులకు రూ. 1290 కోట్లను పంట రుణాలుగా అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నా, వివిధ కారణాలతో ఈ లక్ష్యంలో రూ. 867 కోట్లను మాత్రమే రైతులకు పంపిణీ చేసారని చెప్పారు. అయితే ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలో రైతులకు రుణాలను సరళీకృత విధానంలో అందించాలని, పంట రుణాలతో పాటుగా వ్యవసాయ సంబంధిత రంగాలకు, వ్యవసాయ యాంత్రీకరణకు మరింత అధికంగా రుణాలను ఇవ్వాలని కోరామని అన్నారు. గత ఏడాదిలో పంట రుణాలతో పాటుగా వ్యవసాయ అనుబంధ రంగాలకు బ్యాంకులు రూ.1676 కోట్ల రుపాయల బడ్జెట్ ను కేటాయించగా ఈ ఏడాది దానికంటే రూ.472 కోట్లు అధికంగా రూ.2148 కోట్ల బడ్జెట్ ను కేటాయించారని వెల్లడించారు. ఈ మొత్తం బడ్జెట్లో జడ్చర్ల మండలానికి రూ.1024 కోట్లు, మిడ్జిల్ మండలానికి రూ.283 కోట్లు, నవాబుపేట మండలానికి రూ.361 కోట్లు, బాలానగర్ మండలానికి రూ.190 కోట్లు, ఊర్కొండ మండలానికి రూ.186 కోట్లు, రాజాపూర్ మండలానికి రూ.102 కోట్లు చొప్పున బ్యాంకుల బడ్జెట్లో నిధులను కేటాయించడం జరిగిందని అనిరుధ్ రెడ్డి వివరించారు. అలాగే ఈ ఏడాది పంట రుణాల కోసం నియోజకవర్గం మొత్తానికి రూ.1140 కోట్లను కేటాయించగా వీటిలో జడ్చర్ల మండలానికి రూ.482 కోట్లు, మిడ్జిల్ మండలానికి రూ.166 కోట్లు, నవాబుపేట మండలానికి రూ.235 కోట్లు, బాలానగర్ మండలానికి రూ.104 కోట్లు, ఊర్కొండ మండలానికి రూ.108 కోట్లు, రాజాపూర్ మండలానికి రూ.43 కోట్లు చొప్పున ఇవ్వనున్నట్లు విపులీకరించారు.

### పెరిగిన పంటల సాగు..యూరియా వాడకం:

జడ్చర్ల నియోజక వర్గంలో గత ఖరీఫ్ సీజన్ లో కంటే ఈ ఖరీఫ్ సీజన్లో పంటల సాగు బాగా పెరిగిందని, ముఖ్యంగా వరి, మొక్కజొన్న పంటల సాగు గణనీయంగా పెరిగిందని అనిరుధ్ రెడ్డి తెలిపారు. గత సంవత్సరం వానాకాలంలో 24,773 ఎకరాల విస్తీర్ణం లో మొక్క జొన్న పంట సాగు చేయటం జరిగిందని, అయితే ఈ సంవత్సరం 41,160 ఎకరాలలో మొక్కజొన్న సాగు చేయటం జరిగిందని చెప్పారు. అదే విధంగా గత సంవత్సరం వరి పంట 61,708 ఎకరాల్లో సాగు చేయగా ఈ సంవత్సరం ఇప్పటివరకు 68,069 ఎకరాలలో నాట్లు వేయటం జరిగిందన్నారు. మొక్కజొన్న, వరి పంటల్లో యూరియా వాడకం అదికంగా ఉండటంతో నియోజకవర్గంలో యూరియాకు డిమాండ్ పెరిగిందని, పెరిగిన డిమాండ్ కు అనుగుణంగా యూరియాను సరఫరా చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గత ఏడాది ఖరీఫ్ సీజన్ మొత్తానికి 9 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరిపోయిందని, అయితే ప్రస్తుతం 14 వ తేదీ నాటికే 9,134 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందించగలిగామని వివరించారు. నియోజకవర్గ రైతులకు అవసరమైన యూరియాను పూర్తి స్థాయిలో కేటాయించేలా అధికారులతో సమన్వయం చేసుకొని, జిల్లాకు యూరియా రేక్ వచ్చినప్పుడల్లా జడ్చర్లకు ఎక్కువ యూరియాను తీసుకురావడానికి కృషి చేస్తున్నానని అనిరుధ్ రెడ్డి తెలిపారు.

## దసరా కల్లా యాసంగి వరి బోనస్ 500 రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయాలి

### బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి



లోకల్ గైడ్ కొదుర్గ్:కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చెల్లించాల్సిన యాసంగి వరి పంట బోనస్ క్వింటాలుకు 500 రూపాయలు దసరా పండగలోపు రైతుల ఖాతాలో జమ చేయాలని బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి డిమాండ్ చేశారు. ధాన్యాన్ని సేకరించి నాలుగైదు నెలలు గడుస్తున్న ప్రభుత్వం రైతులకు చెల్లించాల్సిన బోనస్ ను విస్మరించిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ప్రాణ సంకటంగా మారిందని, ప్రభుత్వం ఇస్తామన్న ఏ హామీని సకాలంలో అందజేయక రైతులను అప్పుల కూపంలోకి నెట్టుతుందని దుయ్యబట్టారు. రైతు కన్నీరు పెట్టిన ఏ రాజ్యం బాగుపడదని రైతు ఉసురు ఊరికే పోదని, రైతు బాగుంటేనే మీ పొట్ట బాగుంటుందనేది గ్రహించాలని అన్నారు. బోనస్ డబ్బులు దసరాలోపు విడుదల చేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు.

## పద్మావతి హెూటల్ ప్రారంభించిన కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి



లోకల్ గైడ్ సెప్టెంబర్ 15 సూర్యాపేట జిల్లా ప్రతినిధి :సూర్యాపేట జిల్లా నేషనల్ హైవే 365 గుంపుల గ్రామ శివారులో కొత్తగా నిర్మించబడిన పద్మావతి హెూటల్ ను కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఘనంగా ప్రారంభించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతమాట్లాడుతూ...ప్రాంతీయులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, ప్రయాణికులకు మంచి సౌకర్యాలు లభించేలా ఈ హెూటల్ దోహదం చేస్తుంది అని తెలిపారు. స్థానిక ప్రజలు, వ్యాపారవేత్తలు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.హెూటల్ యాజమాన్యం, కోదాడ మహిళ కాంగ్రెస్ నాయకురాలు నాగిరెడ్డి మల్లీశ్వరి మాట్లాడుతూ.... ఆధునిక వసతులతో పాటు, రుచికరమైన భోజనాన్ని అందిస్తామని, వినియోగదారుల సంతృప్తి తమ ముఖ్య లక్ష్యమని తెలిపింది. కార్యక్రమంలో హెూటల్ నిర్వాహకులు మహేష్, మోహన్, సూర్యాపేట జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, సూర్యాపేట మార్కెట్ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి,లక్ష్మారెడ్డి, కొండల్ , గుంపుల కాంగ్రెస్ యువ నాయకుడు సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ లో పాస్ పోర్ట్ కార్యాలయానికి కర్త, కర్మ , క్రియ పొన్నం ప్రభాకర్ -కేంద్ర మంత్రి బండి సంజయ్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి హుస్నాబాద్ ,సెప్టెంబర్ 15, ( లోకల్ గైడ్): కరీంనగర్ లో పాస్ పోర్ట్ కార్యాలయం రావడానికి కర్త, కర్మ , క్రియ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అని కేంద్ర మంత్రి బండి సంజయ్ కొనియాడారు. పాస్ పోర్ట్ తెచ్చింది పొన్నం ప్రభాకర్ అనేది వాస్తవమన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఐదు పాస్ పోర్ట్ కేంద్రాలు కేటాయిస్తే పొన్నం ప్రభాకర్ చొరవ వల్ల కరీంనగర్ కి పాస్ పోర్ట్ కేంద్రం వచ్చిందన్నారు.పొన్నం ప్రభాకర్ పాస్ పోర్ట్ కార్యాలయాన్ని తెస్తే దీనిని మేము అప్ గ్రేడ్ చేశామని బండి సంజయ్ తెలిపారు

## వ్యక్తిగత పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



మిడ్జిల్ సెప్టెంబర్ 15(లోకల్ గైడ్): మిడ్జిల్ మండల కేంద్రంలోని ఎంవీఎస్ ఫంక్షన్ హాల్లో చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థినులకు మెన్సులేషన్ మరియు విద్యార్థులకు వ్యక్తిగత పరిశుద్ధతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ మహబూబ్నగర్ ఇందిరా సెక్రటరీ విచ్చేసి విద్యార్థులకు చట్టపరమైన అంశాలపై మరియు ఫోక్సో చట్టంపై విద్యార్థులు ఎలా ఉండాలని వారికి అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆశాజ్యోతి చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి రెడ్డి స్పీకర్ స్వాతి ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు, మండల విద్యాధికారి వెంకటయ్య మాజీ ఎంపీ సభ్యులు మొహమ్మద్ గౌస్, సంపత్ కుమార్ బాల్రెడ్డి జోసఫ్ , డైసన్ కేజీబీవీ ఎస్ఓ కవిత, వనజ టీచర్, ఏం విజయ్ కుమార్, చేయూత ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, కోశాధికారి రాఘవేందర్ రెడ్డి ,ఉపాధ్యక్షులు రాజేష్, అశోక్ కుమార్, బి శ్రీనివాసులు, భీమ్రాజ్, మొహమ్మద్ పాషా, జోసెఫ్ మిడ్జిల్,విజయ్ కుమార్, వెంకట్ రెడ్డి, జోసఫ్ రాణి పెట్, అదేవిధంగా వివిధ వివిధ పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## అత్యాచారా నిందితులకు సింహ స్వప్నంలా న్యాయమూర్తి రోజా రమణి

### సంవత్సర కాలంలో 19 మంది కామాందులకు కఠిన శిక్ష విధింపు

### నల్లగొండ ఫోక్సో కోర్టు మరో సంచలన తీర్పు

### మైనర్ బాలికపై లైంగిక దాడికి పా ల్పడ్డ నిందితునికి 21ఏళ్ళ జైలుశిక్ష

### బాధితురాలికి రూ. 10 లక్షలు న ష్టపరిహారం ఇవ్వాలని తీర్పు




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్).మైనర్ బా లికపై లైంగిక దాడికి పాల్పడ్డ నింది తుడు దోమల రాములుకు సెక్షన్ 3 76 ప్రకారం 21 సంవత్సరాల జైలు శిక్ష, రూ. 30 వేల జరిమానా విధి స్తూ నల్లగొండ ఫోక్సో కోర్టు న్యా య మూర్తి రోజా రమణి సోమవారం సంచలన తీర్పు వెలువరించారు. 2018 వ సంవత్సరంలో నల్లగొండ జిల్లా చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధి లో మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడని రాములు పై కేసు న మోదయింది. కేసును విచారించిన ఫోక్సొకోర్టు న్యాయమూర్తి రోజా ర మణి నిందితునికి జైలు శిక్ష, జరి మానా తో పాటు లీగల్ అథారిటీ ద్వారా బాధితురానికి రూ. పది లక్షల నష్టపరిహారం ఇవ్వాలని ఆదే శాలు జారీ చేసింది.మైనర్ బాలికలపై అత్యాచారాలకు పాల్పడ్డ నిందితులకు గత సంవత్సర శివ స్వప్నంలా మారారు ఫోక్సో కోర్టు న్యాయమూర్తి రోజా రమణి.19 మంది కామాందులకు కఠిన కా రాగార శిక్ష విధించి బాధితులకు ఎ ప్పటికైనా న్యాయం కలుగుతుం ద ని కోర్టులపై విశ్వాసం కలిగేలా చే సింది. నల్లగొండ ఫోక్సోకోర్టు మె జిస్ట్రేట్ ఇచ్చిన తీర్పు పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. నల్లగొండ జి ల్లా పోలీసులు పకడ్బందీ విచారణ జరిపి చార్జి షీటును దాఖలు చేస్తుం డడంతో నిందితులు శిక్షలు అనుభ విస్తున్నారు.ఈ కేసులో సరి అయిన సాక్ష్యదారలు సేకరించి కో ర్టులో ఛార్జ్ షీట్ దాఖలు సమర్పిం చి నిందితునికి శిక్ష పడే విధంగా చే సిన ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ సిఐ పాం దురంగ రెడ్డి, యస్.ఐ సైదాబాబు, ప్రాసెక్యూషన్ కు సహకరించిన నల్ల గొండ డిఎస్పి కె.శివరాం రెడ్డి, శాలి గౌరారం సిఐ నాగరాజు, నార్కట్ పల్లి యస్ఐ రవి కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ వేముల రంజిత్ కుమార్, సి డి ఓ యాదయ్య, లైజ న్ అధికారులు, లీగల్ ఆఫీసర్, బరోసా సెంటర్ కె.కల్పన, పి.నరేం దర్, ఎన్.మల్లికార్జున్ లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ అభినందించారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్ ను సన్మానించిన బిజెపి నాయకులు....



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి సోమవారం శాలువాతో ఘనంగా సన్మానించారు.మంత్రి మంచిర్యాలలో వందేభారత్ రైలును జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.బిజెపి ప్రభుత్వ ఆధ్వర్యంలోని దేశం ఎంతో బలోపేతం అవుతుందని అదేవిధంగా అభివృద్ధి పదంలో ముందంజలో ఉందని బిజెపి నాయకులు పేర్కొన్నారు.

## బాధిత కుటుంబానికి సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన కాంగ్రెస్ నాయకులు



లోకల్ గైడ్ రాజాపూర్ సెప్టెంబర్ 15:ఈద్గాన్ పల్లి గ్రామ నివాసి రామని రమేష్ తండ్రి నర్సయ్య వయసు 42 సంవత్సరాలు గత కొంతకాలంగా అనారోగ్యానికి గురి కావడంతో ఆస్పత్రికి చేయించుకుంటున్నారు. వారి ఆర్థిక పరిస్థితిని గమనించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారంబాధితుడి సహాయార్థం సీఎం సహాయ నిధి నుండి 60 వేల రూపాయల చెక్కును రాజాపూర్ మండల కాంగ్రెస్, గ్రామ కాంగ్రెస్ కమిటీ నాయకుల ఆధ్వర్యంలో బాధితుడు రమేష్ కుటుంబ సభ్యులకు చెక్కును అందివ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో ఉమ్మడి బాలానగర్ ఏఎంసి వైస్ చైర్మన్ శేఖర్ గౌడ్, పంచాక్షరి ఏఎంసి డైరెక్టర్, విస్లావత్ శ్రీనివాస్ నాయక్ జగన్మోహన్ రెడ్డి డి కిష్టయ్య వెంకట్ నాయక్,కావలి శివకుమార్, శేఖర్ యాదవ్ , యాదయ్య మహేందర్ తదితరులు పాల్గొన్నారు

## సీఎం రేవంత్ రెడ్డి పెన్షన్ల ను వెంటనే పెంచాలి...

### ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పడిగళ్ళ సురేష్ మాదిగ




మిడ్జిల్ సెప్టెంబర్ 15(లోకల్ గైడ్):ప్రభుత్వం ఎన్నికల సమయంలో పెన్షన్ దారులకు ఇచ్చిన హామీ ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడుపడిగళ్ళ సురేష్ మాదిగ అన్నారుసోమవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మిడ్జిల్ తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులకు 6000 రూపాయలు పెన్షన్, వృద్ధుల వితంతుల ఒంటరి మహిళలకు 4000 రూపాయల పెన్షన్ అమలు చేయాలని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్వో ఆఫీసు ముట్టడి చేయడం జరిగిందని ఆయన అన్నరు ఎన్నికల సమయంలో వికలాంగులకు 6000 రూపాయలు పెంచుతామని అదేవిధంగా వృద్ధుల వితంతులకు ఒంటరి మహిళలకు గీత కార్మికులకు 4000 రూపాయలు పెంచుతానని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు గడుస్తున్న పెన్షన్ ధర్ల సమస్యలను పరిష్కరించకుండా నియంత పోకడ పోతున్నారని ద్వాజమేతారు.. ఇప్పటికైనా మొండి వైఖరిని విడి పింఛన్లు వెంటనే పెంచాలి అని ఎమ్మార్పీఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు ప్రభుత్వం వెంటనే పింఛన్లు పెంచకపోతే నిరసన కార్యక్రమాలు ఆగవని హెచ్చరించారు. అనంతరం ఎమ్మార్వో పులి రాజు కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో, విహెచ్పిఎస్ నాయకులు బి వెంకటయ్య,గొపాల్,రాణి లాలమ్మా, గోపాల్ రెడ్డి,జంగమ్మ,నాగయ్య మాధవి లక్ష్మమ్మ, ఇస్తారయ్య,ఎల్లయ్య, నాగయ్య, జంగయ్య, చెన్నయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు అభిమన్యు రెడ్డి ఆర్థిక సాయం



లోకల్ గైడ్ రాజాపూర్ సెప్టెంబర్ 15:రాజాపూర్ మండలం చోక్కంపేట్ గ్రామ పంచాయతీకి చెందిన చాకలి లక్ష్మమ్మ (70) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డిఅంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంచాల కృష్ణయ్య, చాకలి ఆంజనేయులు, యాదగిరి, మాజీ వార్డుమెంబెర్స్ అజీమ్, మంచాల రాజు, కుమ్మరి రాజు, జనార్ధన్, రామకృష్ణ, వడ్ల రాజు, బాలరాజు, కృష్ణయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయిబాబా 17వ వర్ధంతి వేడుకలు



మిడ్జిల్ సెప్టెంబర్ 15(లోకల్ గైడ్):మిడ్జిల్ మండలం మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మిడ్జిల్ మాజీ సర్పంచ్ సాయి బాబా 17వ వర్ధంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు మండలంలోని వివిధ పార్టీల నాయకులు సాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ సాయిబాబా మిడ్జిల్ గ్రామానికి సర్పంచ్ గా పనిచేసిన సమయంలో ఆయన చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు ఆయన చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)బెల్లంపల్లి పట్టణంలోని17వ వార్డుకు చెందిన వడ్డెపల్లి సంధ్యారాణి పేరున మంజూరైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సోమవారం ఆమె సోదరుడు సామల రజినీకాంత్ కు అందజేసారు.గడ్డం వినోద్ ఆదేశానుసారం ముచ్చర్ల మల్లయ్య సూచనల మేరకు17వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులుకుడికాల శివశంకర్ ఆధ్వర్యంలో బాదితులకు చెక్కు అందజేసారు.ఈ సందర్భంగా బాదితులు మాట్లాడుతు పేద ప్రజలకు అత్యవసర సమయాల్లో ఎమ్మెల్యే సహాయం సహకారాలు మరువలేనివని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 17వ వార్డు కాంగ్రెస్ నాయకులు గంప లక్ష్మీ నారాయణ,రేగుంట సమత్,జంగపల్లి శ్రీనివాస్,నాతరి కిరణ్,ఎల్లాకుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## అడవుల దివి ,కూచినపూడి గ్రామాల్లో యూరియా పంపిణీ.

:రైతులు అవసరం మేరకే యూరియాను కొనుగోలు చేసుకోవాలని అదనంగా కొనుగోలు చేసి మిగిలిన వారికి ఇబ్బందులు కలుగు చేయవద్దని వ్యవసాయ శాఖ అధికారి చుక్క విజయరాజు అన్నారు. సోమవారం నియోజకవర్గంలోని అడవులు దీవిలో రైతు సేవా కార్యాలయం వద్ద. కూచినపూడిలో కూచినపుడు వ్యవసాయ పరపతి సంఘం వద్ద రైతులకు యూరియాను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతమంది యూరియా అందుబాటులో ఉండదేమోనని తలచి అధిక మొత్తంలో కొనుగోలు చేసి నిల్వ చేసుకుంటున్నారని ఆ పరిస్థితి సరైన విధానం కాదన్నారు అవసరమైన మేరకే యూరిన్ వాడాలని తెలియజేశారు ప్రభుత్వం యూరియాను సకాలంలో అందిస్తుందని దానికోసం రైతులు ఆందోళన పడవలసిన పరిస్థితి లేదని ఇది గమనించి రైతులు అవసరం మేరకే యూరిన్ కొనుగోలు చేయాలని ఆయన సూచించారు ఎటువంటి ఇబ్బందులు కూడా పోలీస్ సిబ్బంది సమక్షంలో యూరియాని పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

## వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్పూర్తితో మన హక్కులకై పోరాడుదాం..

### సిపిఎం ఎల్లారెడ్డి ఏరియా కార్యదర్శి మోతి రామ్ నాయక్ పిలుపు

గాంధారి:గాంధారి మండల కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవ సభ నిర్వహించారు ఈ సందర్భంగా ప్రకాష్ నాయక్ అధ్యక్షత వహించారు ముఖ్య నాయకులు కిషన్ రావు మధు రైతులు పాల్గొన్నారు ఈ సభను ఉద్దేశించి మోతి రామ్ నాయక్ మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన పోరాటంలో నాలుగు వేల మంది రైతులు కూలీలు వీరమరణం పొందారని వారికి ఇదే సభా జోహార్లు అర్పిస్తుందని అన్నారు ఈరోజు బిజెపి ఆర్ఎస్ఎస్ వాళ్లు ఏమి సంబంధం లేని వాళ్ళు విమోచన మనీ రకరకాల పేరుతో చరిత్రను వక్రీకరిస్తే అది సహించలేమని అన్నారు అది హిందూ ముస్లిం లడాయి అని పక్కదారి పట్టిస్తా ఉన్నారు మేము చెప్పేది ఏంటంటే ఆరోజు జరిగిన పోరాటంలో మతం కు సంబంధం లేకుండా విష్ణువు దేశ్ము లాంటివారు అనేక ప్రజల మీద ఆరాచకాలు సృష్టించి వాళ్ళ భూమిని గుంజినారు మహిళలకు కూడా అనేక విధాలుగా అరాచకాల సృష్టించారు వెట్టి చాకిరి చేయించారు వాళ్లు ఇచ్చే గంజు గట్కా తిని కాలాలు గడిపారు ఆనాడు ఈ ఆర్ఎస్ఎస్ బిజెపి వాళ్లు రజాకార్లకు తాబేదారులుగా మునీందారులుగా పనిచేసిన వాళ్లు తప్ప పోరాటాల్లోకి రాలేదు ఇది నిజం ఆరోజు జరిగిన పోరాటంలో ..కుల మత అతీతంగా దొర పీడలకు వ్యతిరేకంగా జరిగాయని అన్నారు ఆనాడు జరిగిన పోరాటంలో చాకలి ఐలమ్మ రెడ్డి కొమరయ్య ముగ్దుం మహినో దిన్ షేక్ బందగి లాంటి వాళ్ళు కూడా పోరాటంలో పాల్గొన్న చరిత్ర ఉందని అన్నారు. చరిత్రను వక్రీకరిస్తే చరిత్ర చూస్తూ ఊరుకోదని అన్నారు ఈ కార్యక్రమంలో బలరాం నాయక్, పోతంగల్ సాయిలు, రాములు, గైని సాయిలు, గైని స్వామి, సాయవ్వ ,భూపాల సంగవ్వ తదితరులు పాల్గొన్నారు

## మండల ఎస్ జీ ఎఫ్ క్రీడల ఎంపీకలు.

గాంధారి :గాంధారి మండలంలోని ఏస్ జీ ఎఫ్ క్రీడాల ఎంపిక పోటీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెట్ సంగం లో మంగళవారం. నిర్వహిస్తున్నట్లు మండల విద్య శాఖ అధికారి శ్రీహరి,వ్యాయామ ఉపాధ్యాయుడిగా లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు, అండర్ 14, అండర్ 17 విభాగంలో కబడ్డి,వాలీబాల్, ఖో ఖో బాల బాలికలకు జోనల్ స్థాయి కోసం ఎంపిక నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు, ప్రతి క్రీడల్లో ముగ్గురు నైపుణ్యం కలిగిన క్రీడాకారులు ఎంపిక పోటీలకు హాజరు కావాలని అయన సూచించారు,బోనఫైడ్, వెంట తెచ్చుకోవాలన్నారు, త్వరలో జిల్లా స్థాయి క్రీడల షెడ్యూల్ రానుండటం తో ఎంపిక నిర్వహిస్తున్నామన్నారు

## ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నూతన కార్య నిర్వహణ కమిటీ

ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 14 తేదీన ఆదివారం గుంటూరు నగరం లోని పోలీసు కళ్యాణ మండపంలో నూతన కార్య నిర్వహణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది, నూతన కార్య నిర్వహణ కమిటీ

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.చక్రి నాయక్, రాష్ట్ర యువజన అధ్యక్షులు జే.రాంబాబు నాయక్, రాష్ట్ర అధ్యక్షులు ఎస్. వెంకటరమణ నాయక్, జాతీయ కమిటీ నాయకులు బి.లక్ష్మ నాయక్ పాల్గొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశము ఘనంగా నిర్వహించారు, ఈ సమావేశంలో రాష్ట్ర యువజన అధ్యక్షులు జే.రాంబాబు నాయక్ మాట్లాడుతూ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం లో రాష్ట్ర యువజన అధ్యక్షులుగా తనని ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు ఇదేవిధంగా తమ సేవా సంఘం ద్వారా తమ జాతికి సంబంధించిన ప్రజలు ఆర్థికంగా ఎటువంటి ఇబ్బందులు పడుతున్నారో మరియు వారి ఉద్యోగాలు రిజర్వేషన్లను గురించి అధికార పార్టీ నాయకులను కలిసి వివరిస్తామని తెలిపారు, రాష్ట్రస్థాయిలో భవిష్యత్తు కార్యక్రమాల గురించి దిశా నిర్దేశం చేశారు, ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499